
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం

: fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-9-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 215 పేజీలు: 8+4 వెల: 6.50

ఇరాన్‌పై దాడులు భద్రతకు పెనుముప్పు 5లో

అయోధ్య రామమందిర్ సిఇఒగా జితేంద్ర మిశ్రా

## 'ఉత్తమ ఆంధ్ర!

యావత్ దేశం చూపు విశాఖ- అనకాపల్లి వైపే

మాట ఇచ్చానంటే కట్టుబడి పనిచేస్తా: సిఎం చంద్రబాబు

గొడ్డలి పార్టీకి ఉత్తరాంధ్ర ప్రజలు గట్టి సమాధానం చెప్పాలని పిలుపు 2లో





బుధవారం పాయకరావుపేట క్రాస్ రెగ్యులేటర్ వద్ద అడిక్ట్ గేట్‌ను స్విచ్‌ఆన్ ద్వారా ఎత్తి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు విడుదల చేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, బిజెపి చీఫ్ మాధవ్ తదితరులు

# ఉత్తరాంధ్రకు గోదావరి జలహారం

- అనకాపల్లికి చేరిన గోదారమ్మకు సిఎం జలహారతి
- జలం జీవం, జీవితం.. నీరుంటేనే సాగు బాగు
- సిఎంగా ఉన్న ప్రతిసారీ ప్రాజెక్టులకు, జలసంరక్షణకే ప్రాధాన్యం
- పాయకరావుపేట క్రాస్ రెగ్యులేటర్ వద్ద ఉత్తరాంధ్రకు నీటి విడుదల
- 4 జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు
- పోలవరం ఎడమ కాలువలో జలాలకు సిఎం ప్రత్యేక పూజలు.. సాష్టాంగ నమస్కారం
- గోదావరి నీళ్లు తీసుకొచ్చిన ముఖ్యమంత్రికి ఉత్తరాంధ్ర రైతుల ధన్యవాదాలు

**నక్కపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రలోకి అడుగుపెట్టాయి. పాయకరావుపేట వద్ద క్రాస్ రెగ్యులేటర్ నుంచి ప్రవహించిన గోదారమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. పవిత్ర జలాలను శిరస్సుపై చల్లుకుని అనంతరం అక్కడే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనకాపల్లికి గోదారమ్మ తరలి వచ్చిన భావోద్వేగ వాతావరణం మధ్య పోలవరం ఎడమ కాలువలో నిల్చుని గోదావరి జలాలకు పుష్పాలు, పసుపు కుంకుమ సమర్పించిన సిఎం చంద్రబాబు జలహారతి ఇచ్చారు. కాలువకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో చేరిన స్థానికులు, రైతులు, మహిళలు పుష్పాలతో జలాలకు స్వాగతం పలికారు. మహిళలు హారతులు ఇచ్చారు. అరుణవర్ణంలో పరవళ్లు తొక్కుతూ వస్తున్న గోదావరి జలాలకు సిఎం సాష్టాంగ నమస్కారం చేశారు. గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి జలాలకు జలహారతి అనంతరం క్రాస్ రెగ్యులేటర్ వద్దకు చేరుకుని స్థానిక రైతులతో కలిసి రెగ్యులేటర్ గేట్లను ఎత్తారు. ప్రస్తుతం ఎడమ కాలువ ద్వారా విడుదల చేసిన నీటితో తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9.23 లక్షల మందికి తాగునీరు ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళిక చేసింది. తాండవ, వరహా, శారదా నదులతో పాటు ఏలేరు కాలువలపై సైఫన్లు, ఆక్విడెక్టులను నిర్మించింది. ఎడమ కాలువ కోసం ఇప్పటి వరకూ రూ.4192 కోట్లను ప్రభుత్వం వ్యయం చేసింది. ఎడమ కాలువ ద్వారా వచ్చిన నీటితో అనకాపల్లి వద్ద ఏలేరు కాలువతో పాటు జిల్లాలోని 110 చెరువులను నింపేలా జల వనరుల శాఖ ప్రణాళిక చేసింది. గోదావరి జలాలతో పుష్కర ఆయకట్టు పరిధిలో 1.48 లక్షల ఎకరాలు, ఏలేరు కింద 80 వేల ఎకరాలు, పంపా కింద 12 వేల ఎకరాలు, తాండవ, వరహా, మామిడి గెడ్డ ఆయకట్టు పరిధిలో ఉన్న 46,620 ఎకరాల స్థిరీకరణ జరుగనుంది. దీంతో పాటు విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని పారిశ్రామిక అవసరాలకు, తాగు, సాగునీటి అవసరాల కోసం 23.44 టిఎంసిల నీటిని తరలించేలా ప్రణాళిక చేసినట్టు సిఎంకు జల వనరుల శాఖ అధికారులు వివరించారు.

**ఉత్తరాంధ్రలో బీళ్లన్నీ ఇక పంటలే**

అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు వచ్చాయి. ఇక ఈ ప్రాంతంలోని బీళ్లన్నీ పంటలు పండుతాయని అన్నారు. అనకాపల్లి జిల్లాలో అడుగుపెట్టి ఉత్తరాంధ్రకు తరలి వచ్చిన గోదారమ్మకు ప్రణమిల్లుతున్నానని తెలిపారు. గోదావరి మూడు పాయలు గౌతమి, వశిష్ఠ, వైనతేయ సముద్రంలో కలుస్తుంటే.. ఇప్పుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి తరలి వచ్చిందన్నారు. తూర్పు కనుమలు, అడవులు, నదులు, వాగులు, వంకలు, హైవేలను దాటుకుని అన్నవరం సత్య దేవుడి ఆశీస్సుల కోసం గోదారమ్మ ఇక్కడకు వచ్చిందని పేర్కొన్నారు. వచ్చే ఏడాదికి సింహాచలం అప్పన్న చెంతకు గోదావరి జలాలను తీసుకువెళతామని ఆపై అరసవల్లి సూర్యనారాయణ స్వామి వద్దకు తరలించి వంశధార వరకూ గోదావరిని జలాలను తరలిస్తామని చెప్పారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, అనకాపల్లి జిల్లాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చేలా ప్రణాళిక రూపొందించామని సిఎం తెలిపారు. తొలి దశలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల >>2

## నేతన్నలకు పెట్టుబడిగా నూలు సరఫరా

- చేనేతలపై ఆర్థిక భారం పడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం
- అర్హులందరికీ 'నేతన్నల సేవలో' సాయమందించండి
- 10 రోజుల్లోగా కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయండి
- 6న పెనుకొండలో ఆప్కో షో రూమ్ ఏర్పాటు
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** చేనేతలకు ఆర్థిక మేలు కలిగించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని, ఇందులో భాగంగా పెట్టుబడిగా నూలు అందజేయనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనివల్ల నేతన్నలపై పెట్టుబడి భారం పడకుండా ఉంటుందన్నారు. నేతన్నల సేవలో పథకం కింద కొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పది రోజుల్లోగా లబ్దిదారులను ఎంపిక చేసి, ఆర్థికసాయం అందజేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆప్కో, లేపాక్షి షోరూమ్‌ల్లో చేనేత ఉత్పత్తులు,హస్త కళారూపాల అమ్మకాలు పెంచాలని, రానున్న >>2



ప్రజలు, అధికారుల సహకారంతోనే సంక్షేమం, అభివృద్ధి పరుగులు

ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

ఉండవల్లి నివాసంలో అధికారులు, కుటుంబ సభ్యులతో ఆత్మీయ విందు

నర్సరావుపేట జెఎన్‌టియుకె కాలేజీలో నూతన హాస్టల్ భవనాలు ప్రారంభం

రూ.70 కోట్ల వ్యయంతో విద్యార్థినీ, విద్యార్థులకు వసతి గృహాలు నిర్మాణం

విద్యార్థినీ విద్యార్థులతో మంత్రి లోకేష్ మాటామంతీ, ఆపై సెల్ఫీ

## మోడల్ నియోజకవర్గంగా మంగళగిరి

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోనే అత్యుత్తమ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దుతామని నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరి నెం.1గా ఉండాలనేది లక్ష్యమన్నారు. ఇందుకు అధికారుల సహకారం కావాలని పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం విజయవంతానికి కృషిచేసిన అధికారులు, ఎంటిఎంసి, రెవెన్యూ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికలో ఆత్మీయ విందు సమావేశం నిర్వహించారు. ఇళ్ల పట్టాలపంపిణీ కార్యక్రమం విజయవంతానికి కృషిచేసిన అధికారులకు మంగళగిరి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'నేను మంగళగిరిలో పుట్టలేదు, మంగళగిరిలో పెరగలేదు. 2019లో మంగళగిరిని నాసొంతం చేసుకున్నా. ఎన్నికలకు 21 రోజుల ముందు వచ్చాను. నేనేంటో ప్రజలకు అర్థంకాలేదు. ప్రజల సమస్యలు నేను తెలుసుకోలేకపోయాను. ఇంటి పట్టా హామీ ఇస్తే గెలుస్తానని చాలామంది నాయకులు చెప్పారు. సమస్యను అర్థం చేసుకోకుండా హామీ ఇవ్వలేనని చెప్పా. హామీ ఇస్తే నిలబెట్టుకోవడం నాకున్న అలవాటు. ఫలితంగా 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లు ప్రజలతో కలిసి ప్రయాణించా. వారి సమస్యలు నేరుగా అర్థం >>2



## మంత్రి సత్యకుమార్‌కు బిజెపి కీలక బాధ్యతలు

'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌చార్జిగా నియామకం

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బిజెపి అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రధాని నరేంద్ర మోడీ 25 యేళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా మంత్రి సత్యకుమార్‌ను నియమించింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు బిజెపి, ఎన్డీయే ప్రభుత్వాల ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రజాసేవ, దేశాభివృద్ధి, 'వికసిత్ భారత్-2047' సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈ అభియాన్‌లో పలు కార్యక్రమాలను రూపొందించారు. >>2

## జిఎస్‌ఎల్‌వి ఎఫ్17 విజయవంతం కావాలి



బుధవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో ఛైర్మన్

**తిరుమల,సెప్టెంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆశీస్సులతో నేడు ప్రయోగించనున్న జిఎస్‌ఎల్‌విఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ ఇస్రో ఛైర్మన్ డివి నారాయణన్ తిరుమల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం శ్రీవారి పాదాల చెంత నమూనా రాకెట్‌ను ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఇస్రో ఛైర్మన్ డివి నారాయణన్,వెల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వీర ముత్తు, డైరెక్టర్ ,మోహన్, యశోదలతో కలసి ఆయన విఐపి దర్శన సమయంలో ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తన బృందంతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.

టిటిడిలో కలకలం

## డిప్యూటీ ఇఒ ఇంట్లో ఎసిబి సోదాలు

- ఏకకాలంలో 4 చోట్ల తనిఖీలు
- భారీగా బంగారు డాలర్లు, ఆభరణాలు, వెండి వస్తువులున్నట్లు గుర్తింపు
- కీలక డాక్యుమెంట్లు, ఆస్తులు సీజ్
- నెల్లూరు కోర్టుకు లోక్‌నాథం తరలింపు
- ఆదాయానికి మించి ఆస్తులున్నాయని ఆరోపణలు

**తిరుమల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలపై తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ మెండు లోకనాథం ఇంట్లో అవినీతి నిరోధకశాఖ (ఎసిబి) అధికారులు సోదాలు చేశారు. ఏడు బృందాలు బుధవారం ఉదయంనుండి రాత్రి వరకు ఈ సోదాలు ఏక కాలంలో నాలుగుచోట్ల చేపట్టడం కలకలంగా మారింది. ఈ సోదాల్లో భారీగా బంగారు డాలర్లు, ఆభరణాలు, వెండి ఆభరణాలున్నట్లు గుర్తించారు. తిరుపతిలోని ఎస్టీవినగర్ శాఖ ఎస్‌బిఐలో లాకర్‌ఉన్నట్లు కనుగొన్నారు. బుధవారం ఉదయం తిరుమల నుండి తిరుపతి పెద్ద కాపు లేఔట్‌లోని ఆయన ఇంటికి చేరుకున్న డిప్యూటీ ఇఒ లోకనాథం ఇంట్లో ఉన్న సమయం లోనే ఎసిబి అధికారులు ఈ >>2

యువత కోసం

## 'జైకొట్టు'



జనసేన పార్టీ యువజన విభాగం ఆవిష్కరణ

'జైకొట్టు' పేరుతో లోగో, గేయం విడుదల

ఇన్నాళ్లు నాయకులు, పార్టీల కోసం జిందాబాద్ కొట్టాం

ఇకపై యువత కోసం జై కొడదాం అంటూ జనసేనాని పిలుపు

జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఆడియో సందేశం వినిపించిన మంత్రి నాదెండ్ల

పిఠాపురం గడ్డపై దద్దలిన 'జై జనసేన'... వేలాది బైకులతో భారీ ర్యాలీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పవన్ కల్యాణ్ నాయకత్వం వర్థిల్లాలి, జై జనసేన, జిందాబాద్ తదితర జైజై ధ్వానాలు, మరోవైపు భారీ మోటార్ సైకిల్ ర్యాలీల వంటి హర్షాతిరేకాలు మధ్య జనసేన పార్టీ యువజన విభాగం 'జై కొట్టు' ఆవిష్కరణ కాకినాడ జిల్లా పిఠాపురంలో ఎంతో అట్టహాసంగా జరిగింది. ప్రతిష్ఠాత్మకంగా పండుగ వాతావరణంగా ఏర్పాటు చేసిన ఈ ఆవిష్కరణోత్సవానికి పిఠాపురం పట్టణం జనసేన నినాదాలతో హోరెత్తింది. పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ >>2

తెలుగురాష్ట్రాల్లో పెరగనున్న

## సిమెంట్ ధరలు

సెప్టెంబరు 5 నుంచి బస్తాకు రూ.30-40 పెంపు

**హైదరాబాద్, సెప్టెంబరు 2:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సిమెంట్ ధరలు మరోసారి పెరిగే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబర్ 5 నుంచి 50 కిలోల సిమెంట్ బస్తాపై హోల్‌సేల్ ధరలను రూ.3040 వరకు పెంచేందుకు సిమెంట్ తయారీ సంస్థలు సిద్ధమవుతున్నట్లు డీలర్ల సమాచారం. పెరిగిన ముడిసరుకు వ్యయాలు, ప్యాకేజింగ్, రవాణా ఖర్చులతో పాటు రానున్న పండుగల సీజన్‌లో డిమాండ్ పుంజుకుంటుందన్న అంచనాలు ఈ ధరల పెంపునకు కారణంగా తెలుస్తోంది. ప్రతిపాదించిన ధరల పెంపు అమల్లోకి వస్తే ఏపీ, తెలంగాణలో హోల్‌సేల్ సిమెంట్ ధరలు సుమారు 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది.ప్రస్తుతం 50 కిలోల బస్తా సుమారు రూ.285గా ఉన్న ఏ కేటగిరీ సిమెంట్ ధర రూ.315కు చేరే అవకాశం ఉంది. అంటే బస్తాకు రూ.30 లేదా దాదాపు 10.5 శాతం పెంపు ఉండొచ్చు.అలగే ప్రస్తుతం రూ.250 వద్ద ఉన్న బీకేటగిరీ సిమెంట్ ధర రూ.275కు పెరిగే అవకాశం ఉంది. ఇది సుమారు 10 శాతం పెరుగుదల.అయితే కంపెనీలు బస్తాకు రూ.3040 వరకు పెంచాలని భావిస్తున్నప్పటికీ, వాస్తవ పెంపు బ్రాండ్, కేటగిరీని బట్టి మారే అవకాశం ఉందని డీలర్లు చెబుతున్నారు.దక్షిణ భారతంలో ఇప్పటివరకు ఇదే భారీ పెంపుఏపీ, తెలంగాణలో ప్రతిపాదించిన ధరల పెంపు దక్షిణ భారతంలోని ఇతర రాష్ట్రాల్లో ఇటీ >>2






# ఉత్తరాంధ్రకు గోదావరి జలహారం

>> మందికి తాగునీరు అందేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పోలవరం ఎడమ కాలువ నిర్మాణానికి ఇప్పటివరకు రూ.4,192 కోట్లు ఖర్చు చేశామని చంద్రబాబు తెలిపారు. మరో రూ.800 కోట్లు ఖర్చు చేసి మొత్తం పనులు పూర్తి చేస్తామన్నారు. ఏలేరు కాలువపై సైఫన్, పంపా, తాండవ, వరాహ నదులపై ఆక్విడెక్టులు నిర్మించి కాలువ పనులు పూర్తి చేశామని చెప్పారు. తాళ్లపాలెంలో భూ వివాదాన్ని పరిష్కరించి నిర్వాసితులకు పునరావాసం కల్పించామన్నారు. లెఫ్ట్ కెనాల్‌లో ప్రవహిస్తున్న ప్రతి నీటి చుక్క వెనుక ఇంజినీర్ల ప్రతిభ, కార్మికుల కష్టం, రైతుల నిరీక్షణ, నిర్వాసితుల త్యాగం, ప్రభుత్వ సమర్థత ఉన్నాయని సిఎం పేర్కొన్నారు.

**కూటమి వచ్చాక పోలవరానికి శాప విముక్తి**

2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టు సాకారం కావడానికి ఏడు ముంపు మండలాలను రాష్ట్రంలో విలీనం చేసేలా కృషి చేశానని సిఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి సోమవారాన్ని పోల వారంగా మార్చుకుని 2019 వరకు 72 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన గొడ్డలి పార్టీ పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. డయాఫ్రాం వాల్ కొట్టుకు పోయిందని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడం ద్వారా ప్రజలే పోలవరానికి శాప విముక్తి కల్పించారని అన్నారు. రాష్ట్రంలో ఏ మంచి జరిగినా తామే చేశామంటూ గొడ్డలి పార్టీ ఫేక్ ప్రచారానికి పాల్పడుతోందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, వెలిగొండ ప్రాజెక్టులు తామే కట్టామని చెప్పుకుంటోందని అన్నారు. ప్రజలు ఛీ కొట్టినా ఆ పార్టీకి సిగ్గు రావటం లేదన్నారు. అనకాపల్లికి నీరు కూడా తామే చేశామని చెప్పుకుంటారని పోలవరం పూర్తి అయితే మా గొప్ప అంటారన్నవారు. నేర చరిత్ర ఉన్న గొడ్డలి పార్టీది విధ్వంసమే అసలు నైజమని ముఖ్యమంత్రి అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకురావడం అంత సులభంగా జరగలేదని, గంటలు, రోజుల వారీగా లక్ష్యాలు పెట్టుకుని పనులు పరుగులు పెట్టించామని తెలిపారు. ఎడమ ప్రధాన కాలువను మరింత విస్తరించి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు చెప్పారు. రూ.3,200 కోట్లతో ఉత్తరాంధ్రలోని 12 ప్రధాన ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. గత రెండేళ్లలో సాగునీటి రంగంలో రూ.25 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. గోదావరి కృష్ణా సహా రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి తెలుగు తల్లికి జల హారతి ఇస్తానని సిఎం చంద్రబాబు ప్రకటించారు. చంద్రబాబు అనే నేను 2015 సెప్టెంబరు 16న పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేసి గోదావరి జలాలను కృష్ణాడెల్టాకు తీసుకెళ్ళానని, 2017 ఆగస్టు 15న పురుషోత్తపట్నం ఎత్తిపోతలను ప్రారంభించామని గుర్తుచేశారు. ఇప్పుడు చంద్రబాబు అనే నేను 2026 సెప్టెంబరు 2న గోదావరి జలాలను అనకాపల్లికి తీసుకువచ్చానని ముఖ్యమంత్రి అన్నారు. తాను సిఎంగా ఉన్న ప్రతిసారీ సాగునీటి ప్రాజెక్టులు, నీటి సంరక్షణ కోసమే పనిచేశానని వివరించారు.

**ఇక ఉత్తరాంధ్రకే వలసలు**

నీరు పుష్కలంగా ఉంటే పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధికి భద్రత ఉంటుందని సిఎం చంద్రబాబు చెప్పారు. విశాఖ, అనకాపల్లి ప్రాంతాల్లో భారీ పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. ఆరు నెలల క్రితం అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. పెద్ద డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలు వస్తున్నాయని, ఆసియా మొత్తాన్ని అనుసంధానించే సబ్‌సీ కేబుల్ కనెక్టివిటీ కూడా రానుందని తెలిపారు. హార్బర్లు, మూలపేట పోర్టుల ద్వారా తూర్పు తీరాన్ని మధ్య భారత్‌తో అనుసంధానిస్తామన్నారు. హైదరాబాద్ సమీపంలోని రంగారెడ్డి తరహాలో అనకాపల్లి అభివృద్ధికి చిరునామాగా మారుతుందని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లడం కాదు.. ఉత్తరాంధ్రకే వలసలు వచ్చే పరిస్థితి వస్తుందని. ఉత్తరాంధ్ర ఉన్నతాంధ్రగా మారుతుందని ముఖ్యమంత్రి వివరించారు. విశాఖ ఇక ఏఐ పట్నంగా మారుతుందని సిఎం తెలిపారు. గూగుల్ హబ్‌గా, నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి చిరునామాగా నిలుస్తుందని చెప్పారు. డేటా సెంటర్లకు నీరు, విద్యుత్ కొరత వస్తుందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

డేటా సెంటర్లకు అవసరమైన నీటితో పోలిస్తే పోలవరం ఎడమ కాలువ ద్వారా వచ్చే నీటి సామర్థ్యం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. అన్ని డేటా సెంటర్లకూ కేవలం 5 టిఎంసిల నీరు సరిపోతుందని, ఎడమ కాలువ ద్వారా రోజుకు 2 టిఎంసిల నీరు తీసుకెళ్లే సామర్థ్యం ఉందని అన్నారు.

అనంతరం డి.సిఎం పవన్ కల్యాణ్‌కు సభా వేదిక నుంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి, ఎడమ కాలువను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేసిన జలవనరులశాఖ ఇంజనీర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు సహా మంత్రులు నిమ్మల రామా నాయుడు, వంగలపూడి అనిత, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, కె.పార్థసారథి, ఎంపిలు విజయ్, సిఎం రమేశ్ సహా ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# 'ఉత్తమ ఆంధ్ర!

**నక్కపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** భారతదేశ మొత్తం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ–అనకాపల్లి వైపు చూసే విధంగా అభివృద్ధి కనిపిస్తుందని మాట ఇచ్చారంటే ఆ మాటను అనుకున్న సమయానికి నెరవేర్చడమే ప్రధాన ఆశయమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పోలవరం ఎడమ కాలువ జల హారతి కార్యక్రమంలో భాగంగా పిఎల్ పురం మార్కెట్ వద్ద జరిగిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా తర్వాత తలసరి ఆదాయం విశాఖపట్నం దేనిని అసూయపడి విధంగా ఉంటుందని అన్నారు. అనకాపల్లి అభివృద్ధి ఒక విజన్ అని ఉపయోగించుకోవాలని ఉపయోగించుకోకపోతే నష్టపోతారని, ఉత్తరాంధ్రకు వలసలు అధికంగా ఉండదని ఆ వలసలు రానున్నకాలంలో ఉండవని ఇది రాసిపెట్టుకోవాలని ప్రజలు పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర 'ఉత్తమ ఆంధ్ర అవుతుందని జోష్యం చెప్పారు. గొడ్డలి పార్టీ నాయకుడు రూ.500 కోట్లు ఖర్చుపెట్టి రుచుకుంటలో ప్యాలెస్ పట్టుకున్నారని, ఆ రూ.500 కోట్లు అభివృద్ధికి ఉపయోగిస్తే ఎంతో ఉపయోగపడేదని అన్నారు. పేటిఎం బ్యాచ్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వాళ్లకు అభివృద్ధి కనిపించదని అన్నారు.

**జల విజయం.. ప్రజల విజయం**

'హామీ ఇచ్చాను చేసి చూపానని, నీటి విలువ తెలుసు సాగు నీరు ఉంటే ఎన్ని అభివృద్ధి మన కళ్ల ముందు చూడవచ్చు. ఒక్కసారి ఆలోచించాలని ఆ ఆలోచనతోనే గోదావరి నుంచి పోలవరానికి నీరు తీసుకురావడం జరుగుతుందని ఇదొక చరిత్రలో నిలిచిపోయిన రోజు అని సిఎం చంద్రబాబు అన్నారు. నిర్వాసితులకు ఒక్క పైసా కూడా ఇవ్వలేని గొడ్డలి పార్టీ పేటిఎం బ్యాచ్ ద్వారా అంతా మేమే చేశామనే ప్రగల్భాలు పలకడానికి సిద్ధంగా ఉంటారని వారికి సిగ్గులేదని అన్నారు. రైతులు అందరి త్యాగంతో పాటు అధికారులు కృషి నిర్వాసితులు త్యాగం ఉన్నదని అన్నారు. ఈ గోదావరి జలాలు పోలవరం ద్వారా ఉత్తరాంధ్ర నదులు అన్నిటికీ అనుసంధానం చేస్తామని 12 ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. 3200 కోట్లు ఖర్చు చేయనున్నామని 2028 నాటికి ఈ 12 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తానని చంద్రబాబు నాయుడు సభలో చెప్పారు. ఒకసారి రాష్ట్ర ప్రజలకు మాటిచ్చాను అంటే ఆరు నూరైనా ఆ మాట నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని పునరుద్ఘాటించారు.

**సభలో హోరెత్తిన ఎత్తున నినాదాలు:**

పోలవరం ఎడమ కాలువకి జలహారతి కార్యక్రమంలో భాగంగా జల హారతి ఇచ్చేందుకు పాయకరావుపేట ప్రాంతానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిఎల్‌పురం వద్ద జరిగిన సభలో భారత్ మాతాకీ జై తెలుగు తల్లికి జై అంటూ ఇచ్చిన నినాదాలు సభ మొత్తం మారుమ్రోగింది.

# యువత కోసం 'జైకొట్టు

>> కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం వేదికగా యువజన విభాగం కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ముఖ్యఅతిథి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా 'జై కొట్టు యువజన విభాగాన్ని ఆవిష్కరించారు. యువజన విభాగం ఆవిష్కరణ పురస్కరించుకుని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ఆడియో సందేశం అందించారు. యువత రాజకీయ, సామాజిక మార్పులో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కేవలం నాయకులు, రాజకీయ పార్టీల కోసం నినాదాలు చేయడం కాకుండా సమాజం, యువత భవిష్యత్తు, మార్పు కోసం పనిచేసే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

'దేహీ అని దేనికైనా చేతులు చాపవద్దు.. దేశం కోసం పనిచేసే చేతులు కావాల్లి' అంటూ యువతలో సేవాభావం, స్వావలంబన పెరగాలని ఆకాంక్షించారు. 'నేను ఎక్కడ ఉన్నాను అని ప్రశ్నార్థకం వద్దు... ఇక్కడే ఉన్నాను అని అస్తిత్వం పిడికిలి కావాల్లి' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇన్నాళ్లూ నాయకులు, రాజకీయ పార్టీల కోసం నినాదాలు చేశామని, ఇకపై యువత కోసం, వారి భవిత కోసం, మార్పు కోసం, ప్రజల తీర్పు కోసం 'జైకొట్టు' అని నినదించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. పట్టువదలని ప్రజల కోసం పోరాడే సేనకు జై కొట్టాలని, సమాజంలో మార్పు కోసం యువత ముందుండాలని ఆకాంక్షించారు. యువతలో రాజకీయ చైతన్యంతోపాటు బాధ్యత, సేవా దృక్పథం పెంపొందించాలని తన సందేశం ద్వారా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా జనసైనికులు, యువత తరలివచ్చారు. వేలాది బైకులతో నిర్వహించిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జెండాలు చేతబూనిన యువకులు 'జై జనసేన్ణ', 'జై పవన్‌కల్యాణ్ణ్' నినాదాలతో పిఠాపురం పురవీధులను హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తలాటం సత్య, జనసేన నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిప్యూటీ ఇఒ ఇంట్లో ఎసిబి సోదాలు

>> సోదాలకు దిగారు. ఎసిబి కేంద్ర కార్యాలయానికి అందిన ఫిర్యాదులపై నెల్లూరు ఎసిబి న్యాయస్థానం వారెంట్‌పై తిరుపతి ఎసిబి డిఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ డిప్యూటీ ఇఒపై ఎసిబి అధికారులు ఈ సోదాలు చేపట్టారు. దీంతో టిటిడిలో మిగిలిన అవినీతి తిమింగళాలైన పరిపాలన భవనంలోని కొందరు ఎఇఒలు, సూపరింటెండెంట్లు, తిరుమలలో ఆలయంలో ఓ ఉద్యోగి, అదనపు ఇఒ కార్యాలయంలో ఒక సూపరింటెండెంట్, గతంలో తిరుమలలో జెఇఒ కార్యాలయంలో పనిచేసిన ఇద్దరు సూపరింటెండెంట్‌లు కూడా ఇదివరకే ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలు రావడంతో వీరందరికీ ఇప్పుడు ఎసిబి దడ పుట్టించేలా మారింది. టిటిడిపై ఎసిబి కొరఢా ఝుళిపించడానికి సాధారణంగానే సాహసం చేయదు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాలు ప్రోటోకాల్ ప్రధానంగా నడుస్తుంది. టిటిడి వ్యవహారాల్లో బోర్డు కీలకం. ఆ తరువాత ఐఎఎస్ స్థాయి అధికారి ఇఒగా వ్యవహరిస్తుంటారు. వీరి అనుమతితోనే టిటిడిలో అవినీతి తిమింగళాలపై ఎసిబి నిఘా ఉంచడం జరుగుతుంది. అలాంటిది అటెండర్ స్థాయి ఉద్యోగి కూడా టిటిడిలో లక్షలాదికారుల జాబితాలో ఉన్నారంటే అతిశయోక్తి లేదు.

**15 యేళ్ల తరువాత ఎసిబి దాడులు:**

రాష్ట్రప్రభుత్వ పరిపాలన తరహాలో ధార్మిక సంస్థ టిటిడిలో మినీ సచివాలయం నడుస్తోంది. ఇక్కడ దేవుని దర్శనాలే అత్యంత ప్రధానం. అలాంటిది ఎసిబి అధికారులు 15 యేళ్ల తరువాత మళ్లీ టిటిడిలో డిప్యూటీ ఇఒ హోదా అధికారిపై ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే సోదాలు చేయడం విశేషం. 2011వ సంవత్సరంలో తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయ డిప్యూటీ ఇఒగా పనిచేసిన భూపతిరెడ్డిపై ఇదే ఆరోపణలపై ఎసిబి దాడులు చేసిన విషయం విదితమే. తాజాగా తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఇంటిపై ఎసిబి సోదాలకు దిగింది. బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు కొనసాగిన ఈ దాడుల్లో లోకనాథం ఇంటితోబాటు ఆయన బావమరుదుల ఇళ్లపై, తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం చెల్లూరులోని ఆయన సోదరుడు ఇంటిపై ఈ దాడులు జరిగాయి. రాత్రి వరకు ఇంట్లో భారీగా వెండి ఆభరణాలు, బంగారు డాలర్లు, ఆభరణాలు, ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఆస్తులు విలువ ఏ మేరకు ఉంటుందనేది ఎసిబి నిర్ధారించలేదు. తిరుమల ఆలయ డిప్యూటీ ఇఒపై ఎసిబి సోదాలు మాత్రం పెద్ద దుమారం రేపింది.

**సుదీర్ఘకాలంగా పలు కీలక హోదాల్లోనే:**

టిటిడిలో ఎఇఒ స్థాయి అధికారి నుండి డిప్యూటీ ఇఒ స్థాయివరకు ఎదిగిన లోకనాథం విధి నిర్వహణలో కొంతవరకు నిక్కచ్చిగా వ్యవహరించేవాడని ఉద్యోగవర్గాల్లో చర్చ. అంతేగాక టిటిడిపై పట్టు కూడా కలిగి ఉన్నాడని, ఎక్కడా తన విధి నిర్వహణలో ఆరోపణలు కూడా లేవనేది ఉద్యోగుల వాదన. డిప్యూటీ ఇఒ హోదాలో మెండు లోకనాథం గత వైసిపి ప్రభుత్వ హయాం నుండి గత ఏడాది అక్టోబర్ వరకు తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒగా పనిచేశారు. ఆయనకు ఆలయంపై పట్టు కూడా ఉంది. పై అధికారులతో సఖ్యతగా మెలిగేవాడని చెబుతున్నారు. ఆ సమయంలో ఆయన్ను తిరుమల ఆలయం నుండి తిరుపతి గోవిందరాజస్వామి ఆలయానికి డిప్యూటీ ఇఒగా బదిలీ చేశారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్‌ను తిరుమల శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒగా అప్పటి ఇఒ సింఘాల్ నియమించారు. అయితే ఆ తర్వాత మళ్లీ బదిలీలు చేపట్టగా లోకనాథం తిరుచానూరు ఆలయం నుండి తిరుమల శ్రీవారి ఆలయానికి డిప్యూటీ ఇఒగానే కొనసాగుతున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు ఎసిబి అధికారులు వెల్లడించినా ఏమేరకు ఉన్నాయనేది మీడియాకు వివరాలు ఇవ్వలేదు. కాగా రాత్రి డిప్యూటీ ఇఒ లోకనాథంను నెల్లూరు ఎసిబి కోర్టుకు తరలించారు.

# కీలక బాధ్యతలు

>> దక్షిణాది రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాల సమన్వయం, అమలు, పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి సత్యకుమార్ నిర్వహించనున్నారు. ఈ అభియాన్‌లో భాగంగా 'ఆశీర్వాద్ కా దియ్యా', 'నమో సేవా గాథ్ణ', 'ఆంగన్ కా ఉత్సవ్ణ', 'కహానీ బద్లావ్ కి సేవా జ్యోతి యాత్ర' వంటి పలు సేవా, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రజలను భాగస్వామ్యంచేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా అభియాన్ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరగనున్న రాష్ట్రవ్యాప్త కార్యశాలలో మంత్రి సత్యకుమార్ పాల్గొననున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన కార్యక్రమాలపై ఈ కార్యశాలలో చర్చించి అభియాన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

03-09-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, కృష్ణపక్షం, పుబ్బ కార్తె,
తి.సప్తమి రా.2.24
న.కృత్తిక రా.12.28
వ.మ.1.05 - మ.2.36
దు.1. ఉ.10.02-ఉ.10.52
దు.2. మ.2.54-మ.3.43
రాహు. మ.1.30-మ.3.00
శుభ ఉ.8.00-ఉ.9.00

## వార్తాఫలం

**మేషం** : ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం లభిస్తుంది. ఆకస్మిక ధనలాభం పొందుతారు.

**వృషభం** : పనులలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం** : దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు. దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కర్కాటకం** :కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తువులు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

**సింహం** :బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనల్లో తొందరపాటు వద్దు. ధనలాభం.

**కన్య** : విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి.

**తుల** : పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం** : నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఉద్యోగాలలో అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు.

**ధనుస్సు** :ఉద్యోగ, వివాహ యత్నాలు సానుకూలం. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం** :దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కుంభం** : ఋణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. వస్తు సేకరణ.

**మీనం** : కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక ప్రగతి సాధిస్తారు.ఆస్తిలాభం పొందుతారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పెరగనున్న సిమెంట్ ధరలు

>> వల జరిగిన పెంపుతో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా ఉంది. ఆగస్టులో తమిళనాడు, కేరళ, కర్ణాటకలో సిమెంట్ తయారీ సంస్థలు బస్తాకు సుమారు రూ.10 వరకు ధరలు పెంచాయి.ప్రస్తుతం తమిళనాడులో సిమెంట్ బస్తా ధర రూ.310-315, కేరళలో రూ.320, కర్ణాటకలో రూ.320-330 వరకు ఉంది.ఈ నేపథ్యంలో ఏపీ, తెలంగాణలో రూ.3040 పెంపు అమలైతే, దక్షిణ భారతంలోని ఇతర మార్కెట్లలో ఇటీవలి ధరల పెరుగుదల కంటే ఇది చాలా ఎక్కువగా ఉంటుంది.ప్యాకేజింగ్, రవాణా ఖర్చుల భారంప్యాకేజింగ్, రవాణా ఖర్చులు పెరగడంతో సిమెంట్ కంపెనీలపై ఇన్‌పుట్ వ్యయాల భారం పెరిగింది. ఈ నేపథ్యంలో ధరలను పెంచేందుకు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి.

ఇప్పటికే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో సిమెంట్ ధరలు సగటున 50 కిలోల బస్తాకు సుమారు రూ.15 మేర పెరిగాయి. ప్రాంతాల వారీగా చూస్తే తూర్పు భారత్‌లో బస్తాకు సుమారు రూ.27 వరకు పెంపు నమోదైంది. పశ్చిమ, ఉత్తర, దక్షిణ భారతావనిలో రూ.13-15 వరకు, మధ్య భారత్‌లో రూ.79 వరకు ధరలు పెరిగాయి. పెరిగిన ఇన్‌పుట్ వ్యయాల ప్రభావాన్ని భర్తీ చేసేందుకు సిమెంట్ కంపెనీలు 50 కిలోల బస్తాకు మరో రూ.35-40 వరకు ధర పెంచాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.పెరిగిన వ్యయాల ప్రభావం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి, రెండో త్రైమాసికాల్లోనూ కొనసాగవచ్చని, అందువల్ల కంపెనీల మార్జిన్లను కాపాడుకోవడంలో ధరల పెంపు కీలక అంశంగా మారుతుందని వారు పేర్కొంటున్నారు.

AYE ( आय )
ఆయ్ ఫైనాన్స్ లిమిటెడ్
CIN: U65921DL1993PLC283660
ఈమెయిల్: corporate@ayefin.com, www.ayefin.com
బహిరంగ ప్రకటన
సాధారణ ప్రజానీకానికి మరియు ఆయ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఖాతాదారులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, ఆయ్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 4-450, 2వ అంతస్తు, బాలాజీపేట జంక్షన్, దుర్గాదేవి గుడి ఎదుట, బొమ్మూరు, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ 533124 కంపెనీ యొక్క శాఖా కార్యాలయం 01.09.2026న, ఆయ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.5, బ్లాక్ నం.5, R.S. నం.56/1, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, [illegible] ఎదుట, బాలాజీపేట, బొమ్మూరు, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్-533124 వద్దకు మార్చబడినదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
ఏ విధమైన సహాయం కొరకైనా దయచేసి మా కస్టమర్ సర్వీస్ నెంబరును సంప్రదించండి
+91 8448586881

# సజావుగా జిఎస్ఎల్‌వి ఎఫ్-17 కౌంట్ డౌన్

## - రేపే ప్రయోగం

**సూళ్లూరుపేట, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట నుంచి శుక్రవారం వేకువ జామున 2 గంటల 55 నిమిషాలకు జిఎస్ఎల్వి ఎఫ్ 17 రాకెట్ ప్రయోగం జరుగునున్నది. ఇందుకు సంబంధించి కౌంట్ డౌన్ బుధవారం రాత్రి 11 గంటల 25 నిమిషాలకు ప్రారంభమైంది. ఈ ప్రయోగం ద్వారా అత్యంత ఆధునిక నితతయారైన భారతదేశ ప్రప్రథమ భూ పరిశీలన ఇఒఎస్05 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. శ్రీహరికోటలోని రెండవ లాంచ్ పాడ్ నుంచి ఈ ప్రయోగం జరగనున్నది. మూడు దశల్లో ఈ ప్రయోగం ఉంటుంది. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

కెనరా బ్యాంక్ Canara Bank
ఎఆర్ఎమ్ (బ్రాంచ్ (13591)
మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా,
సూర్యాభాగ్, విశాఖపట్నం. ఫోన్: 83329 56773

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీమతి అడపా శేషవేణి, భర్త: సత్యనారాయణ (ఇకపై "ఋణగ్రహీత" గా పేర్కొనబడతారు)** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ. 22,41,488.86 (అక్షరాల ఇరవై రెండు లక్షల నలభై ఒక వేయి నాలుగు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తంను సదరు నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా **తేదీ.15.06.2026 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **తేది.31.08.2026 న స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి **(తేదీ.31.08.2026 నాటికి)** చెల్లించవలసిన బకాయి **రూ.22,56,562.36/-** వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోనటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు:**

**సెర్సాయ్ ఐడి: 400051122826** : తూర్పు గోదావరి జిల్లా, రావులపాలెం సబ్-రిజిస్ట్రీ, రావులపాలెం మండలం, ఏతకోట గ్రామం, సమీప ఇంటి నెంబర్ 1-15/1, ఆర్.యస్.నెం. 11/3 లో ప్రస్తుత సర్వే నంబర్ ఆర్.యస్.నెం. 11/5C2 నందు 1064.79 చ॥గ॥లలో 1004.26 చ॥గ॥ల నందు 678.664 చ॥గ॥ అంటే 567.430 చ॥మీ॥లు దక్షిణ మధ్య స్థలం. **హద్దులు: తూర్పు**: 144' 00" గొలుగూరి విజయ భాస్కర సత్యనారాయణ రెడ్డి యొక్క స్థలం, **దక్షిణం:** 43'04" దొమ్మేటి ఏడుకొండలు & ఇతలరుల యొక్క స్థలం, **పడమర:** 144' 00" ఎన్.హెచ్. రోడ్డు, **ఉత్తరం:** 41' 06" గొలుగూరి సోమిరెడ్డి యొక్క స్థలం.

పైన తెలిపిన 678.664 చ॥గ॥లు అంటే 567.430 చ॥మీ॥ల స్థలంలో, అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 1/29వ వంతు అంటే 23.402 చ॥గ॥లు.

పైన తెలిపిన ఐటమ్-I లో "జమీందార్ షాపింగ్ కాంప్లెక్స్" పేరుతో నిర్మించిన G+2 బిల్డింగ్, రెండవ అంతస్తులో 1120 చ॥అ॥ల విస్తీర్ణం కలిగిన **ఫ్లాట్ నెం.104** కలదు. **హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, **దక్షిణం:** శూన్యాకాశం, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** ఉమ్మడి గోడ మరియు ఫ్లాట్ నెం. 103.

**టైటిల్ హోల్డర్ పేరు : శ్రీమతి అడపా శేషవేణి, భర్త: సత్యనారాయణ.**

తేది : 31.08.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# మోడల్ నియోజకవర్గంగా మంగళగిరి

>> చేసుకున్నా. అందులో ప్రధాన సమస్య శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత భూహక్కు కల్పించాలని ఇక్కడి ప్రజలు కోరారు. శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తామని 2024 ఎన్నికల్లో హామీ ఇచ్చా. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. సుమారు 6వేల కుటుంబాలకు అందరం కలిసికట్టుగా న్యాయం చేశాం. నేను బలంగా నమ్మేది టీమ్ వర్క్ ని. కలిసికట్టుగా పనిచేస్తే చేస్తే ఏదైనా సాధించగలుగుతాం' అని పేర్కొన్నారు.

**మంగళగిరి ప్రజల తరపున అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా**

దేశం మొత్తం మంగళగిరి వైపు చూసే విధంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చా. ప్రభుత్వం నుంచి పైసా తీసుకోకుండా నిడమర్రు పాఠశాలను అభివృద్ధి చేశాం.అంగన్వాడీ సెంటర్ల ఆధునీకరణ, పిఎం సూర్యఘర్ కింద కార్యక్రమాలు చేస్తున్నాం. సమిష్టిగా పనిచేస్తే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో ఇదో ఉదాహరణ. భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించాం. తాగునీటి పైప్‌లైన్ కార్యక్రమం చేపడుతున్నాం' అని మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి కమిషనర్ షేక్ అలీం బాషా, అడిషనల్ కమిషనర్ కె.వెంకటేశ్వరావు, కలెక్టరేట్ ఈసెక్షన్ సూపరింటెండెంట్ రవి కుమార్, మంగళగిరి తహశీల్దార్ కే.దినేష్ రాఘవేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

**నర్సరావుపేట జెఎన్‌టియుకె కాలేజీలో నూతన హాస్టల్ భవనాలు ప్రారంభం**

పల్నాడు జిల్లాలో బుధవారం మంత్రి నారా లోకేష్ పర్యటించారు. నర్సరావుపేట మండలం కాకాని గ్రామంలోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ(జెఎన్‌టియుకె) యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థినీ, విద్యార్థులకు గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో నూతనంగా నిర్మించిన మూడు హాస్టల్ భవనాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థినీ, విద్యార్థులకు అత్యాధునిక వసతులతో నిర్మించిన నూతన వసతి గృహాలను మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ వి.సంజనా సిమ్హా, జెఎన్‌టియుకె వైస్ ఛాన్సలర్ సిఎస్ఆర్కే ప్రసాద్, రాజ్యసభ ఎంపి భాష్యం రామకృష్ణ, మంత్రి గొట్టిపాటి రవికుమార్, నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు పెట్టుబడిగా నూలు సరఫరా

>> పండగల నేపథ్యంలో డిస్కౌంట్ సేల్స్ ప్రారంభించాలని ఆయా శాఖల అధికారులకు స్పష్టం చేశారు. ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుపై గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం చేనేత, జౌళి శాఖ, గ్రామీణ ఖాదీ బోర్డు అధికారులతో మంత్రి సవిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు వివరించారు.ఇందులో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సిఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం అమలులో భాగంగా తొలి విడతగా 71,536 మంది నేతన్నలకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. అర్హులైన మరింత మందికి ఈ పథకాన్ని వర్తింపజేయాలన్న ఉద్దేశంతో దరఖాస్తులు స్వీకరించగా, 36,632 మంది అప్లయ్ చేసుకున్నారన్నారు. రాబోయే పది రోజుల్లో వారిలో అర్హులను గుర్తించి, వీలైనంత తొందరగా రెండో విడత నేతన్నల సేవలో పథకం ద్వారా వారికి ఆర్థిక సాయం అందించాలని చేనేత, జౌళి శాఖాధికారులను ఆదేశించారు.నేతన్నలు తయారు చేసిన చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేసిన తరవాత ఆప్కో అధికారులు సరఫరా చేసిన నూలు మొత్తాన్ని మినహాయించుకుని మిగిలిన చెల్లింపులు చేయాలన్నారు. ముందుగా నూలు అందజేయడం వల్ల నేతన్నలపై పెట్టుబడి భారం తగ్గుందని మంత్రి సవిత తెలిపారు.

**6న పెనుకొండలో ఆప్కో షో రూమ్ ప్రారంభం:**

ఆప్కో, లేపాక్షి షో రూమల్లో చేనేత ఉత్పత్తులు, హస్త కళారూపాల విక్రయాలు పెంచాలని మంత్రి సవిత ఆదేశించారు. చేనేతలు, హస్త కళాకారులకు 365 రోజులూ ఉపాధి కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంతో పాటు జాతీయ స్థాయిలో అవసరమైన చోట ఆప్కో, లేపాక్షి షో రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల ఆరో తేదీన పెనుకొండలో ఆప్కో షో రూమ్ ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో కూడా ఆప్కో, లేపాక్షి షో రూమ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఉపాధి యూనిట్లపై అవగాహన సదస్సులు:**

ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయిదేళ్లలో రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టోలో తెలిపిందన్నారు. ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు ద్వారా అందజేసే స్వయం ఉపాధి యూనిట్ల గురించి పెద్ద ఎత్తునప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, ఖాదీ గ్రామీణా పారిశ్రామిభివృద్ధి బోర్డు సిఇఒ సింహాచలం, లేపాక్షి ఎండీ విశ్వ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇక ఉత్తరాంధ్రకు సాగునీటి కష్టాలు దూరం: మంత్రి లోకేశ్

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తమ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తున్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ ప్రభుత్వం రెక్కలు తొడుగుతోందని, ఇందులో భాగంగానే పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఇప్పుడు గోదావరి జలాలను అందిస్తున్నామని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల ఉత్తరాంధ్ర రైతుల అభివృద్ధికి ఆరంభమని లోకేశ్ అభివర్ణించారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను మళ్లించి ఈ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు అందిస్తున్నామని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్తరాంధ్రతో పాటు తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల రైతులకు కూడా ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. మొత్తం 2.87 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరగనుందని పేర్కొన్నారు. పోలవరం కుడి కాలువ ద్వారా ఇప్పటికే రైతులు సుమారు 500 టీఎంసీల నీటిని వినియోగించుకున్నారని, అదే తరహాలో ఎడమ కాలువ ద్వారా కూడా ఉత్తరాంధ్ర రైతుల సాగునీటి కష్టాలు తీరతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి పోలవరం ఎడమ కాలువను అనుసంధానించే ప్రక్రియకు కూడా కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందని లోకేశ్ వెల్లడించారు.

**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com
Block No.4, Near APCRDA Project Office, Rayapudi Post,
Tulluru (Mandal), Amaravati, Guntur (Dist.), Andhra Pradesh-522237.

No.02/CE/LPS Infra/ADCL/2026-27 Dt. 01.09.2026

**E-PROCUREMENT-SHORT TENDER NOTICE**

**Name of Work:** Shifting and erection of 11 kV and 33kV Overhead Power lines in LPS Roads Zone-7 area in Amaravati Capital City, Andhra Pradesh including dismantling of existing lines and poles obstructing road development works - **Estimate Cost- Rs.99.00 Lakhs.** The bid can be downloaded on AP e-procurement portal from **03.09.2026 to 10.09.2026 up to 14.00 Hrs.** Due date for submission of Bids **10.09.2026 up to 15.00 Hrs.**, Technical bid opening **10.09.2026 @ 16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and contact **Sri. G. Lakshmi Narayana, Executive Engineer, ADCL, Amaravati, Phone No.: 8977750158.**

Sd/- Chairperson & Managing Director, ADCL, Amaravati

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

# AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

**2002 యొక్క, సెక్యూరిటైజేషన్ చట్టం యొక్క, సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్**

రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, "ఫిన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" 01 ఏప్రిల్ 2024 నుండి "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" లో విలీనం చేయబడింది. AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారిగా, రుణ ఖాతా నిరర్థక ఆస్తి (NPA)గా మారినందున, అధీకృత అధికారి "ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002" లోని సెక్షన్ 13(2) కింద, పట్టికలో ఇవ్వబడిన విధంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తాకట్టుదారులు/హామీదారులకు (వీరందరినీ కలిపి "రుణగ్రహీతలు"గా సూచిస్తారు) 60 రోజుల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు ప్రకారం, రుణగ్రహీతలు 60 రోజులలోపు పూర్తి మొత్తాన్ని జమ చేయకపోతే, క్రింద ఇవ్వబడిన విధంగా తాకట్టు ఆస్తులు/హామీ ఆస్తుల వేలం ద్వారా ఆ మొత్తం వసూలు చేయబడుతుంది. అందువల్ల, రుణగ్రహీతలైన మీరు డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు భవిష్యత్ వడ్డీ మరియు ఖర్చులతో పాటు మొత్తం రుణ మొత్తాన్ని జమ చేయాలని తెలియజేయడమైనది, లేని పక్షంలో, సదరు చట్టంలోని 13(4) మరియు 14 నిబంధనల ప్రకారం, అధీకృత అధికారి క్రింద ఇవ్వబడిన విధంగా తనఖా ఆస్తులు/హామీ ఆస్తులను అమ్మకం కోసం స్వాధీనం చేసుకోవడానికి స్వేచ్ఛగా ఉంటారు.

రుణగ్రహీతలు గమనించవలసినది ఏమనగా, ఈ నోటీసును స్వీకరించిన తర్వాత, 2002 చట్టంలోని సెక్షన్ 13(13) నిబంధనల ప్రకారం, హామీదారు రుణదాత యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా ఉంచిన ఆస్తులలో దేనినీ అమ్మకం, లీజు లేదా మరే ఇతర మార్గంలోనైనా బదిలీ చేయడం మీకు నిషేధించబడింది మరియు నిరోధించబడింది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 చట్టంలోని సెక్షన్ 13(8) మరియు రూల్ 3(5) ప్రకారం, వేలం నోటీసు ప్రచురణకు ముందు క్రింద పేర్కొన్న విధంగా పూర్తి బకాయిలను చెల్లించిన మీదట రుణగ్రహీతలు తమ హామీగా ఉంచిన ఆస్తిని విడిపించుకోవడానికి అర్హులు అని, ఆ తర్వాత వేలం ఉనికిలో ఉండదని రుణగ్రహీతల దృష్టికి తీసుకురాడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24630000041850, అజ్మీరా లక్ష్మణ రావు (రుణగ్రహీత), అజ్మీరా దుర్గా భవాని (సహ-రుణగ్రహీత) | 06-జూలై-26 రూ. 7,62,545/- ఏడు లక్షల అరవై రెండు వేల ఐదు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే 04-జూలై-26 నాటికి |

తనఖా ఆస్తి యొక్క వివరణ
స్థిరాస్తి: NTR జిల్లా, మైలవరం మండలం, మైలవరం సబ్-రిజిస్ట్రీ పరిధిలోని కనిమెర్ల గ్రామం కనిమెర్ల తండా పంచాయతీ, D.No 4-117 వద్ద ఉన్న R.S.No. 48/1B లో 387.2 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24660000771635, దొక్కా లక్ష్మి (రుణగ్రహీత), దొక్కా జోగేశ్వరరావు (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 7,46,840/- ఏడు లక్షల నలభై ఆరు వేల ఎనిమిది వందల నలభై రూపాయలు మాత్రమే 08-జూలై-26 నాటికి |

తనఖా ఆస్తి యొక్క వివరణ
72 చదరపు గజాలు లేదా 60.19 చదరపు మీటర్ల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు దానిపై ఉన్న RCC పైకప్పు కలిగిన నివాస భవనం అన్ని రకాల అనుభోగ హక్కులతో సహా. ఇది కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్-రిజిస్ట్రార్ పరిధిలోని పామిడిముక్కల మండలం, మంటాడ గ్రామ పంచాయతీ ప్రాంతం, మంటాడ గ్రామం, R.S. నం. 102, డోర్ నం. 2-90, అసెస్‌మెంట్ నం. 516 వద్ద ఉంది. దీని సరిహద్దులు...

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 21660000509686 & 23660000748522, దాసి పుష్పలీల (రుణగ్రహీత), దాసి జయ ప్రకాష్ కెన్నెడీ (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,00,135/- రూపాయలు ఎనిమిది లక్షల నూట ముప్పై ఐదు మాత్రమే 15-జూలై-26 నాటికి |

తనఖా ఆస్తి యొక్క వివరణ
విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కోదండ రామాలయం వీధి, హిల్ పోరంబోకు ప్రాంతంలో ఉన్న స్థిరాస్తి; దీని విస్తీర్ణం 47.75 చదరపు గజాలు లేదా 39.25 చదరపు మీటర్లు నివాస స్థలం మరియు అందులోని నిర్మాణాలు. దీని వివరాలు: N.T.S నం. 387/23P భాగం, డోర్ నం. 1-3/4-104 ప్రస్తుత డోర్ నం. 1-3/4-103, అసెస్‌మెంట్ నం. 1073002528, రెవెన్యూ వార్డ్ నం. 33. దీని సరిహద్దులు:-

[illegible]

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 22660000624677, తన్నీరు మహేష్ బాబు (రుణగ్రహీత), తన్నీరు కళ్యాణి (సహ-రుణగ్రహీత) | 15-జూలై-26 రూ. 8,27,259/- రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల యాభై తొమ్మిది మాత్రమే 15-జూలై-26 నాటికి |

తనఖా ఆస్తి యొక్క వివరణ
ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-డివిజన్, కొండపి రెవెన్యూ మండలం, కొండపి గ్రామ పంచాయతీ పరిధిలోని కట్టవారిపాలెం ప్రాంతం, కొండపి గ్రామం, సర్వే నం. 756/1 ఉప-విభజన సర్వే నం. 756/1A. మొత్తం విస్తీర్ణం ఎక.0-13 సెంట్లు; డోర్ నం. 8-101A, అసెస్‌మెంట్ నం. 2243. దీని సరిహద్దుల మధ్య 104.86 చదరపు గజాలు లేదా 88.082 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్థలం మరియు అందులో ఉన్న 336 చదరపు అడుగుల RCC భవనం అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ వినియోగ హక్కులతో సహా.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 25660000850645, బైముతక వెంకటేష్ (రుణగ్రహీత), బైముతక తిరుపతమ్మ (సహ-రుణగ్రహీత) | 21-జూలై-26 రూ. 9,15,223/- రూపాయలు తొమ్మిది లక్షల పదిహేను వేల రెండు వందల ఇరవై మూడు మాత్రమే 21-జూలై-26 నాటికి |

తనఖా ఆస్తి యొక్క వివరణ
61.5 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు దానిపై ఉన్న నిర్మాణాలు D.No. 37-80-1, అసెస్‌మెంట్ నం. 1187014340; ఇంటి పన్ను రసీదు ప్రకారం D.No. 1-37-80-1, అసెస్‌మెంట్ నం. 1187014340). ఇది NTR జిల్లా, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండపల్లి గ్రామం, R.S.No. 448/1 లో ఉంది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/హామీదారు యొక్క పేరు/రుణ ఖాతా నం. | 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీస్ యొక్క తేదీ మరియు సొమ్ము |
|---|---|
| (రుణ ఖాతా నెం.) 24630000044284, ఎ. చిన్న మాధవ స్వామి (రుణగ్రహీత), మారెడ్డి కవిత (సహ-రుణగ్రహీత) | 09-జూలై-26 రూ. 8,87,250/- రూపాయలు ఎనిమిది లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల యాభై మాత్రమే 08-జూలై-26 నాటికి |

తనఖా ఆస్తి యొక్క వివరణ
స్థిరాస్తి - ఇంటి నం. 2-26 (అసెస్‌మెంట్ నం. 353), విస్తీర్ణం 175.00 చదరపు గజాలు, సర్వే నం. 438 పైకి (Sy.No. 438 Paiki), తడకనపల్లె గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా SRO కల్లూరు మరియు RO కర్నూలు పరిధి. కొలతలు: తూర్పు-పడమర 45 అడుగులు మరియు ఉత్తరం-దక్షిణం 35 అడుగులు. మొత్తం వైశాల్యం 1575 చదరపు అడుగులు, దీనిపై ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో చేపట్టే నిర్మాణాలతో సహా.

తేది : 02.09.2026
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

అధీకృత అధికారి
AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్.

వార్త

అతిగా జాగ్రత్తపడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.

- సెసిల్

# భారత్ ఓ వికసిత మంత్రం!

ఎనిమిది దశాబ్దాల క్రితం మౌలిక వనరులున్నా అభివృద్ధికి నోచని భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో వడివడిగా అడుగులు వేసుకుంటూ తాజాగా ప్రపంచ దేశాలకు అభివృద్ధి మంత్రాన్ని అందిస్తోంది. భారత్ అభివృద్ధి నమూనా ప్రపంచానికే ఆదర్శంగా నిలిచి గెలిచిందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా నిర్వచించడం విశేషం. భారత్ సాధించిన అనుభవాలను క్రోడీకరించుకుని ప్రపంచంలోని ఇతర దేశాలు కూడా అభివృద్ధిలో ముందడుగు వేయగలిగే స్థాయికి చేరుకుంటాయని ఆయన విశ్లేషిస్తున్నారు. భారత్ 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు కదలడాన్ని ఆయన ప్రశంసించారు. ఇటీవలనే అమెరికా అధ్యక్ష భవనం 'వైట్‌హౌస్' కూడా భారత్ ఆర్థిక వ్యవస్థ గణనీయమైన జిడిపి వృద్ధి 7.8 శాతంతో దూసుకువెళ్తున్న విషయంపై స్పందించింది. భారత్‌లో అత్యధిక పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా కంపెనీలు ఉవ్విళ్లూరడానికి కారణం ఇదేనన్న విషయం చెప్పకనే చెప్తోంది. భారత్ ఆర్థిక వ్యవస్థ అత్యంత క్రియాశీలకంగా దృఢంగా స్థితిస్థాపకతతో ఉందని వైట్‌హౌస్ సీనియర్ డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ కుష్‌దేశాయ్ వ్యాఖ్యానించారు. చైనాలో కన్నా అమెరికా పెట్టుబడులు భారత్‌నే ఆకర్షించాయని గణాంకాలు చెబుతున్నాయి. నార్త్ కరోలినాలో జరిగిన జి20 ఆర్థికమంత్రుల సమావేశం సందర్భంగా పలు వార్తా సంస్థలతో ఆయన ఈ విషయాలను స్పష్టం చేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ మరింతగా వెలుగొందగలదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారత్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నట్లు వివరిస్తున్నారు. అమెరికాలో భారత్ పెట్టుబడులకు ఆహ్వానించడం, అదే సమయంలో భారత్‌లో అమెరికా పెట్టుబడులను పెట్టడం అన్న రెండు సందర్భాలుభారత్‌కు ప్రోత్సాహకరమే. అందుకే ప్రపంచంలో ప్రధానంగా పశ్చిమాసియా యుద్ధ సంక్షోభంలోనూ భారత్ ఆర్థిక ప్రయాణానికి ఎటువంటి ఆటంకం ఏర్పడలేదు. అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే కాదు, సాంకేతికతను ప్రజల్లోకి బలంగా నాటుకునేటట్లు చేయడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించుకోవాలని, ఉద్యోగ ఉపాధులకు బాటలు వేయడంలోనే భారత్ ఇతర దేశాలకు పెద్దగా నమ్మకం కలిగించింది. సామాన్యుడి జీవన ప్రమాణం పెంచడంలో కూడా భారత్ సమాంతర వృద్ధి సాధించింది. ఇవన్నీ ఇతర దేశాలు పరిగణనలోకి తీసుకున్న అంశాలు. ఈ విషయాలన్నిటిపై ప్రపంచ బ్యాంకు బాగా విశ్లేషించుకుని వ్యాఖ్యానించడం భారత్‌కు ఓ విధంగా చెప్పాలంటే ప్రశంసలే. ఎవరిమీద ఎవరికి ఎలాంటి అభిప్రాయాలున్నా కళ్లెదుట కాంక్షించే అభివృద్ధిని కాదనలేరు. భారత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రపంచ బ్యాంకు తరపున బాగా ప్రశంసలు అందుకుంది. ఆధార్ నుంచి బ్యాంకు ఖాతాల వరకు రూపొందించిన డిజిటల్ వ్యవస్థ రూపురేఖలను ఇతర దేశాలు కూడా అందిపుచ్చుకుంటున్నాయి. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంలో భారత్ ముందడుగు వేసిందన్న విషయాన్ని ఇటీవల తాను ఉత్తరప్రదేశ్‌లోనూ పర్యటిస్తున్న సమయంలో చిన్నసన్నకారు రైతులకు వ్యవసాయఇన్‌పుట్స్ అందించేందుకు సహకార సంఘాలు, గూగుల్, ప్రపంచ బ్యాంకు రూపొందించుకున్న విధానం ఎంతో బేషుగ్గా ఉందని అభినందించారు. ప్రపంచ బ్యాంకు తాజా గణాంకాల మేరకు 2025లో భారత్ జిడిపి అభివృద్ధి 7.6 శాతంగా నమోదైంది. అదే సమయంలో జిడిపి వృద్ధి 3.96 ట్రిలియన డాలర్లకు చేరింది. వికసిత్ భారత్ లక్ష్యసాధనలో తమ భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ప్రపంచ బ్యాంకు భరోసానిచ్చింది. వచ్చే ఐదేళ్లపాటు సాలీనా 8-10 బిలియన్ డాలర్లమేర ఆర్థిక సహాయం అందించేప్రణాళికకు లోబడి ఉంది. ప్రపంచ బ్యాంకు ఆర్థికవ్యూహంలో ప్రైవేట్ రంగంలో కూడా ఉద్యోగావకాశాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రయత్నం. అందుకు అనుకూలమైన కార్యక్రమాల రూపకల్పనలో భారత్ చోదకశక్తిగా పనిచేస్తోంది. ప్రతి భారతీయుడి జీవన ప్రమాణాల్లోనూ జీవన వృద్ధిలో కనిపించదగిన మార్పు, ఆశించిన ఆకాంక్షల తీరులో గ్రామీణ రైతాంగ ఆదాయ పెంపులో, మహిళా పారిశ్రామికవేత్తల రాణింపు వంటి అంశాల్లో భారతీయ సామర్థ్యానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభిస్తోంది. వికసిత్ భారత వృద్ధికి, ప్రపంచబ్యాంకు భాగస్వామ్య ప్రణాళికకు తగిన సారూప్యత కనపడుతోంది. వ్యవసాయంలో సాంకేతికతను చొప్పించడం ద్వారా సహకార రంగంలో ఉద్యోగ సృష్టికి మార్గం చూపవచ్చునని బంగా అంచనా.'జెన్‌జీ'కి ఉద్యోగాల కల్పనకు దారి చూపకపోతే యువత అసంతృప్తి చెలరేగుతుంది. కనుక ప్రపంచబ్యాంకు ప్రణాళికల్లో కూడా ఉద్యోగసృష్టి జరిగేఅంశాలపైనే దృష్టి సారిస్తున్నారు. భారత్ నమూనాను ప్రపంచ దేశాలకు మార్గదర్శకత్వం అయ్యే తరుణంలో ఇతర దేశాలు సులభంగా గ్రహించగల విధానాలను కలిగిఉండాలి. నిరంతర సంస్కరణలే భారత్ నమూనా నాకు పునాది. ప్రస్తుతం ఆఫ్రికా,లాటిన్ అమెరికా దేశాలకు భారత్ నమూనా ప్రధాన ఆకర్షణగాఉంది. భారత్ అభివృద్ధిలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కీలకపాత్ర పోషించిందని ప్రపంచబ్యాంకు నమ్ముతోంది. అందువల్లనే మిగతా దేశాలు కూడా అటువైపుగా దారితీయగల అవకాశాలను అంచనా వేస్తోంది. ఆధార్ వ్యవస్థ ద్వారా కోట్లాది మంది పౌరులను బ్యాంకింగ్ వ్యవస్థకు అనుసంధించడం ఆర్థిక సమ్మిళితానికి మంచి ఉదాహరణ. ప్రపంచ ఆర్థిక ఒడిదొడు కుల్లోనూ భారత్ 7 నుండి 8శాతం వృద్ధి రేటును సాధించడం విశేషమని ప్రపంచబ్యాంకు ప్రకటించింది. ప్రాథమిక ఆరోగ్యసేవలు, విలువ ఆధారిత తయారీ రంగాల్లో ఉన్న ఉద్యోగ సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా మరింత ఆర్థిక వృద్ధి జతకూడగలదు.సాంకేతిక వినియోగంతో వ్యవసాయం లో అద్భుత ఫలాలు సాధించవచ్చునని ఆ దిశగా ఇతర దేశాలు భారత్ మార్గదర్శకత్వ స్ఫూర్తిని తీసుకోవాల్సి ఉంటుంది.

మనకున్న దురభిప్రాయాన్ని పట్టుకొని వ్రేళ్లాడేకంటే దాన్ని మార్చుకోవడమే మంచిది.



సోక్రటీస్

సద్వచనాలు విని ప్రయోజనం లేదు. వాటిని నిత్య జీవితంలో ఎంతవరకు ఆచరణలోకి తెస్తున్నామన్నదే ముఖ్యం.




స్వామి వివేకానంద

# ఆస్పత్రుల్లో భద్రతకు భరోసా ఏది?

**ఆస్పత్రి అనుమతులు, పునరుద్ధరణలు, పరికరాల తనిఖీలు వంటి అంశాలను ఒక సమగ్ర డిజిటల్ వ్యవస్థతో అనుసంధానం చేస్తే జవాబుదారీతనం పెరుగుతుంది. ఆస్పత్రులు కూడా తమ భద్రతా ప్రమాణాలను ప్రజలకు పారదర్శకంగా తెలియజేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా, ఆరోగ్య సేవలను కేవలం వ్యాపార సేవగా చూడకూడదు. రోగిఆస్పత్రికి డబ్బు చెల్లించి చికిత్స కొనుగోలు చేస్తున్న వినియోగదారుడు మాత్రమే కాదు, అతని ప్రాణాన్ని ఆస్పత్రి తన బాధ్యతగా స్వీకరిస్తుంది. ఈ బాధ్యతకు భద్రతే పునాది. వైద్యం అందించే ప్రదేశంలోనే రోగి ప్రాణానికి ముప్పు ఏర్పడితే అది వైద్యవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పడం మాత్రమే సరిపోదు. ఆరోగ్య సేవలను అందించే సంస్థలు కూడా భద్రతే మొదటి ప్రాధాన్యం అనే సిద్ధాంతాన్ని ఆచరణలో చూపాలి.**

నండూరి రవిశంకర్

ఫ్లోరెన్స్ నైటింగేల్ చెప్పినట్లు, రోగికి హాని చేయకుండా ఉండటమే ఒక ఆస్పత్రికి ఉండాల్సిన ప్రాథమిక లక్ష్యం. వైద్యం కోసం ఆస్పత్రి గడప తొక్కిన వ్యక్తి అక్కడి నుంచి ఆరోగ్యంగా బయటకు వస్తాడనే నమ్మకంతోవస్తాడు. అయితే ఇటీవలి ఘటనలు ఆ నమ్మకాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అనారోగ్యంతో పోరాడుతున్న రోగులు, ముఖ్యంగా తమంతట తాము కదలలేని స్థితిలో ఉన్న శిశువులు, వృద్ధులు, అత్యవసర చికిత్స పొందుతున్న వారు ఆస్పత్రుల్లో అగ్ని ప్రమాదాలు, విద్యుత్ లోపాలు, పరికరాల పేలుళ్ల వంటి ఘటనలకు బలవుతున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మహారాష్ట్రలోని అమరావతి జిల్లా ఆస్పత్రిలో సోమవారం వేకువజామున నవజాత శిశు సంరక్షణ యూనిట్‌లో వెంటిలేటర్ పేలి ముగ్గురు నవజాత శిశువులు మృత్యువాతపడటం, మరో శిశువు ప్రాణాపాయస్థితిలో ఉండటం అత్యంత విషాదకరం. మూడు విభాగాల్లో ఉన్న ఆ యూనిట్‌లో 39 మంది శిశువులు చికిత్స పొందుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మిగిలిన శిశువులను సురక్షితంగా బయటకు తీసుకురావడం ఉపశమనకరమైన అంశమే అయినా, ముగ్గురు పసికందుల ప్రాణాలు తిరిగి రావు.వారి తల్లిదండ్రులకు మిగిలింది జీవితాంతం మానని గాయం మాత్రమే. ఇలాంటి ఘటనలను కేవలం ప్రమాదాలుగా పేర్కొని చేతులు దులుపుకోవడం సమంజసం కాదు. ప్రమాదం అనేది ఊహించని, నివారించలేని ఘటన అయితేనే ఆ పదానికి అర్థం ఉంటుంది. కానీ ముందస్తు జాగ్రత్తలతో, క్రమబద్ధమైన తనిఖీలతో, సక్రమమైన నిర్వహణతో నివారించగల ప్రమాదం జరిగితే దానిని కేవలం ప్రమాదంగా పరిగణించలేం. ముఖ్యంగా ఆస్పత్రుల విషయంలో ఈ ప్రశ్న మరింత తీవ్రంగా నిలుస్తుంది. నవజాత శిశు సంరక్షణ కేంద్రాల్లో చికిత్స పొందేవారు సాధారణ రోగులు కాదు. నెలలు నిండక ముందే పుట్టిన శిశువులు, తక్కువ బరువుతో జన్మించిన పిల్లలు, శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారు, అత్యంత క్లిష్టమైన ఆరోగ్యపరిస్థితుల్లో ఉన్నవారే అక్కడ ఉంటారు. వారికి ప్రతి క్షణం వైద్య పరికరాల సహాయం అవసరం. అలాంటి ప్రాంతంలో విద్యుత్ వ్యవస్థ, వెంటిలేటర్లు, ఆక్సిజన్ సరఫరా, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు అన్నీ నిరంతరం పనిచేసే స్థితిలో ఉండాలి. ఏచిన్న లోపమైనా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుంది. అందుకే ఆస్పత్రుల్లో భద్రత అనేది అదనపు సౌకర్యం కాదు, అది చికిత్సలో అంతర్భాగం. వైద్యుడు ఎంత నైపుణ్యం కలిగి ఉన్నా, నర్సింగ్ సిబ్బంది ఎంత అప్రమత్తంగా ఉన్నా, ఆస్పత్రి భవనం, విద్యుత్ వ్యవస్థ, అగ్నిమాపక ఏర్పాట్లు, వైద్య పరికరాల నిర్వహణలో నిర్లక్ష్యం ఉంటే మొత్తం వైద్యవ్యవస్థే ప్రమాదంలో పడుతుంది. మన దేశంలో ఆస్పత్రుల నిర్వహణ, అగ్నిప్రమాదాల నివారణ, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణకు సంబంధించి పలు నిబంధనలు ఉన్నాయి. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌కు సంబంధించిన చట్టాలు, నేషనల్ బిల్డింగ్ కోడ్, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు, విద్యుత్ భద్రతా నియమాలు వంటి వ్యవస్థలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి.స్థానిక అగ్నిమాపక విభాగాల తనిఖీలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, ఫైర్ అలారాలు,ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాల్సిందే. అయితే సమస్యనిబం



ధనలు లేకపోవడంలో మాత్రమే లేదు. నిబంధనలు అమలవుతున్నాయా? అన్నదే అసలు ప్రశ్న. చాలా సందర్భాల్లో భద్రతా ధృవపత్రాలు తీసుకోవడం ఒకసారి జరిగే అధికారిక ప్రక్రియగా మారిపోతోంది. ఆస్పత్రి ప్రారంభానికి ముందు తనిఖీజరిగినా, ఆతర్వాత పరికరాల నిర్వహణ ఎలాఉంది? విద్యుత్ వైర్ల పరిస్థితి ఏమిటి? ఫైర్ అలారంపనిచేస్తుందా? ఆక్సిజన్ లైన్లలో లీకేజీ ఉందా? వెంటిలేటర్లు, మానిటర్లు వంటి పరికరాలకు నిర్ణీత వ్యవధిలో సర్వీసింగ్ జరుగుతోందా? అత్యవసర పరిస్థితిలో రోగులను తరలించేందుకు సిబ్బందికి శిక్షణ ఉందా? వంటి ప్రశ్నలకు సమాధానాలు నిరంతరం పరిశీలించాలి. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పాత భవనాలు, అధిక రోగుల సంఖ్య, పరిమిత వనరులు, సిబ్బంది కొరత వంటి సమస్యలు ఉంటాయి. ప్రైవేటు ఆస్పత్రుల్లో మరో రకమైన సమస్యలు కనిపిస్తాయి. అధిక రద్దీ, వాణిజ్య ఒత్తిళ్లు, భవన సామర్థ్యానికి మించి సదుపాయాల ఏర్పాటు, నిర్వహణపై ఖర్చు తగ్గించే ప్రయత్నాలు వంటి అంశాలు భద్రతను ప్రభావితం చేసే అవకాశంఉంది. అందువల్ల ప్రభుత్వ, ప్రైవేటు అనే తేడా లేకుండా ప్రతి ఆస్పత్రికి ఒకే స్థాయి భద్రతా ప్రమాణాలు వర్తించాలి. ఆస్పత్రుల్లో జరిగే అగ్నిప్రమాదాలు ఈ సమస్య తీవ్రతను పదేపదే గుర్తు చేస్తున్నాయి. ఒక భవనంలో అగ్ని చెలరేగినప్పుడు సాధారణ కార్యాలయంలో ఉన్న వ్యక్తి పరుగెత్తి బయటకు రావచ్చు. కానీ ఐసీయూలోని రోగి, వెంటిలేటర్‌పై ఉన్న వ్యక్తి, ఆపరేషన్ థియేటర్‌లో ఉన్న రోగి లేదా ఇంక్యుబేటర్‌లో ఉన్న నవజాత శిశువు అలా చేయలేరు. వారి ప్రాణాలు పూర్తిగా ఆస్పత్రి వ్యవస్థపై ఆధారపడి ఉంటాయి. అందుకే ఆస్పత్రుల్లో భద్రతా ప్రమాణాలు ఇతర భవనాల కంటే మరింత కఠినంగా ఉండాలి. ఇంకో ముఖ్యమైన అంశం ఫైర్ ఆడిట్. ఫైర్ సేఫ్టీ పరికరాలు గోడలకు అమర్చినంత మాత్రాన భద్రత ఏర్పడదు. అవి పనిచేస్తున్నాయా లేదా అన్నది నిరంతరం పరీక్షించాలి. ఫైర్ డ్రిల్స్ నిర్వహించాలి. అత్యవసర నిష్క్రమణ మార్గాలు ఎలాంటి వస్తువులతోనూ మూసుకుపోకుండా చూడాలి. ఆస్పత్రి సిబ్బందికి అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఎవరు ఏ బాధ్యత తీసుకోవాలో ముందుగానే స్పష్టత ఉండాలి. ముఖ్యంగా ఎస్ఎన్‌సియు, ఎన్ఐసియు, ఐసియు ఆపరేషన్ థియేటర్, డయాలసిస్ కేంద్రాలు వంటి అత్యంత సున్నితమైన విభాగాలకు ప్రత్యేక భద్రతా ప్రోటోకాల్ ఉండాలి. వైద్య పరికరాల నిర్వహణ కూడా అంతే కీలకం. వెంటిలేటర్ వంటి ప్రాణాధార పరికరాల్లో చిన్న సాంకేతిక లోపం కూడా తీవ్రమైన పరిణామాలకు దారితీయవచ్చు. పరికరాల కొనుగోలు సమయంలో నాణ్యతను పరిశీలించడంతో పాటు, వాటి కాలానుగుణ నిర్వహణ, సర్వీసింగ్, ఎలక్ట్రికల్ సేఫ్టీ టెస్టులు, తయారీదారుల మార్గదర్శకాల అమలు వంటి అంశాలను కచ్చితంగా పర్యవేక్షించాలి. పరికరం పనిచేస్తోంది కాబట్టిసురక్షితంగానే ఉందని భావించడం ప్రమాదకరం. అయితే ప్రతి విషాదం తర్వాత విచారణ కమిటీ వేయడం, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించడం మాత్రమే పరిష్కారం కాదు. విషాదం జరగకముందే వ్యవస్థ మేల్కొనాలి. ఒక ఆస్పత్రిలో ప్రమాదం జరిగిన తర్వాత మాత్రమే తనిఖీలు చేయడం కంటే, దేశవ్యాప్తంగా ఆస్పత్రుల భద్రతపై నిరంతర ఆడిట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం అవసరం. తనిఖీలను ముందస్తు సమాచారం లేకుండా నిర్వహించాలి. లోపాలు గుర్తిస్తే వాటిని సరిదిద్దేందుకు నిర్దిష్ట గడువు ఇవ్వాలి. తీవ్రమైన భద్రతా లోపాలున్న ఆస్పత్రులపై కఠినచర్యలు తీసుకోవాలి. అదే సమయంలో ఆస్పత్రులభద్రతను కేవలంయాజమాన్యాల బాధ్యతగా చూడటం కూడా సరైందికాదు. రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, అగ్నిమాపక శాఖలు, విద్యుత్ శాఖలు, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలి. ఆస్పత్రి అనుమతులు, పునరుద్ధరణలు, పరికరాల తనిఖీలు వంటి అంశాలను ఒక సమగ్ర డిజిటల్ వ్యవస్థతో అనుసంధానం చేస్తే జవాబుదారీతనం పెరుగుతుంది. ఆస్పత్రులు కూడా తమ భద్రతా ప్రమాణాలను ప్రజలకు పారదర్శకంగా తెలియజేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా, ఆరోగ్య సేవలను కేవలం వ్యాపార సేవగా చూడకూడదు. రోగిఆస్పత్రికి డబ్బు చెల్లించి చికిత్స కొనుగోలు చేస్తున్న వినియోగదారుడు మాత్రమే కాదు, అతని ప్రాణాన్ని ఆస్పత్రి తన బాధ్యతగా స్వీకరిస్తుంది. ఈబాధ్యతకు భద్రతే పునాది. వైద్యంఅందించే ప్రదేశంలోనే రోగి ప్రాణానికి ముప్పు ఏర్పడితే అది వైద్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ఆరోగ్యమే మహాభాగ్యం అని చెప్పడం మాత్రమే సరిపోదు. ఆరోగ్య సేవలను అందించే సంస్థలు కూడా భద్రతే మొదటి ప్రాధాన్యం అనే సిద్ధాంతాన్ని ఆచరణలో చూపాలి. ●

# గ్రామాలలో అదుపులేని మద్యం విక్రయాలు

కామిడి సతీష్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో, పట్టణాలలో పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు మద్యాన్ని విక్రయిస్తున్నాయి. మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగుతూవున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. పల్లెలు, పట్టణాలనే తేడాలేకుండా ఏరులై పారుతున్న అన్నీతెలిసినా అటువైపు కన్నెత్తిచూడకుండా ఎక్సైజ్ అధికారులు వ్యవహరించడం జరుగుతుందని ఆరోపణలున్నాయి. అన్ని జిల్లాలలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. కిరాణాదుకాణం నుంచి మొదలుకొని నివాస గృహాలు, పాన్ షాపులు, కల్లు కాంపౌండ్‌ల సమీపంలో మద్యం ఏరులై పారుతోంది. భవననిర్మాణ కార్మికులు, కూలీలు, హోటల్‌లు, ఇసుక రవాణా కార్మికులకు తెల్లవారు జామునే మద్యం అందిస్తూ బెల్టు దందాను మూడు క్వార్టర్లు, ఆరు ఆఫ్‌లుగా సాగిస్తున్నారు. గతంలో వైన్ షాపుల పరిసరాలలో కొనసాగిన ఈ దందా ప్రస్తుతం గల్లీకొకటి ఏర్పాటు కావడంతో మద్యం ప్రియులు ఉదయంటీ, కాఫీలకు బదులుగా మద్యాన్ని తాగుతూ ఎక్కడపడితే అక్కడ పడిపోతూ గాయాలపాలవుతున్నారు. కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకంగా ఉదయం పూట వాహనాలలో తీసుకువచ్చి, ఆ ప్రాంతంలోనే ఓ కల్లు కాంపౌండ్ పరిసరాలలో పలువురు పాన్‌షాపులు ఏర్పాటుచేసి అందులో బెల్టుదుకాణం నడిపిస్తున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినా అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు ఉన్నాయి. గుడుంబా విక్రయాలు మానేసిన వారికి ప్రభుత్వం ఓవైపు స్వయం ఉపాధి మార్గాలతో జీవనోపాధి కల్పిస్తుంటే, మరోవైపు బెల్టు దుకాణాలు పల్లెలు, పట్టణ ప్రజలను మత్తులో ముంచుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో బెల్టు దుకాణాలు కొనసాగుతున్నా చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. లిక్కర్ డాన్లు వివిధ జిల్లాల్లో కమీషన్లకు బెల్టు షాపుల వారికి మద్యం సరఫరా చేస్తున్నారు. రోజుకు ఎంతఅమ్మితే అంత కమీషన్లు అందిస్తుండడంతో బెల్టుషాపుల నిర్వాహకులు ఒకరిని చూసి మరొకరు ఈ దందాను జీవనోపాధిగా చేసుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ దందాను బహిరంగంగా కొనసాగిస్తూ ప్రజలను మత్తులో ముంచుతున్నారు. ఆ మద్యం తాగిన వ్యక్తులు వాటికి బానిసలై తమ ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు. ఒకప్పుడు నగరాలు, పట్టణప్రాంతాలకే పరిమితమైన ఈదందా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ విచ్చలవిడిగా కొనసాగుతోంది. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బెల్టుదుకాణాలపై ఉక్కుపాదం మోపుతున్నామనిఅధికారులు ప్రకటిస్తుంటే మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా బెల్టుదుకాణాలు కొనసాగుతున్నాయి. కొత్త మద్యం విధానం అమల్లోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే గ్రామాల్లో బెల్టుదుకాణాలు జోరందుకున్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఒక్కో గ్రామంలో పదులసంఖ్యలోనే మద్యం షాపులుకొనసాగుతున్నాయి. వివిధ మండలంలలోని కొన్ని గ్రామంలలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని గ్రామస్థులు ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు లక్షల బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని తెలుస్తుంది. అందులో బాటిళ్లను ఎంఆర్‌పీకంటే రూ.50నుంచిరూ.100 వరకు ఎక్కువకు విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారిస్తేనే ఈబెల్టు దందాకు అడ్డుకట్టపడడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలకు రక్షణ కల్పించిన వారవుతారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనయినా ప్రభుత్వం,సంబంధిత అధికారులు దృష్టి సారించాలి.బెల్ట్ షాప్ నిర్వాహకుల మీద ఉక్కు పాదం మోపాలి. ●

# విద్యార్థుల శ్రమకు చట్టబద్ధ రక్షణ కవచం!



ఆచార్య దారపురెడ్డి సూర్యచంద్రరావు

దేశంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది యువత ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్య ప్రవేశాలు, వివిధ పోటీ పరీక్షల కోసం అపారమైన శ్రమతో సిద్ధమవుతుంటారు. వారి ఆశలు, ఆశయాలు, భవిష్యత్తు అంతా ఈ పరీక్షల ఫలితాలపైనే ఆధారపడి ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో ప్రశ్నపత్రాల లీకేజీలు, సంఘటిత పరీక్షా అక్రమాలు, డిజిటల్ మోసాలు తరచూ వెలుగుచూడడం వల్ల ప్రతిభకు బదులుగా అక్రమాలకు అవకాశం లభిస్తోందనే ఆందోళన దేశవ్యాప్తంగా వ్యక్తమైంది. ముఖ్యంగా నీట్ యూజీ వంటి జాతీయస్థాయి పరీక్షల చుట్టూ ఏర్పడిన వివాదాలు విద్యార్థులలోనే కాక సమాజంలో కూడా పరీక్షా వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఈనేపథ్యంలో విద్యార్థుల శ్రమను రక్షిస్తూ, పరీక్షల విశ్వసనీయతను పునరుద్ధరించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పబ్లిక్ పరీక్షల (అక్రమాల నిరోధక) సవరణ చట్టం2026 ఒక కీలకమైన సంస్కరణగా చెప్పవచ్చు. వాస్తవానికి, 2024లో కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెర్ మీన్స్) యాక్టు అమల్లోకి తీసుకొచ్చింది. యూపీఎస్సీ ఎస్ఎస్సీ, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డులు, ఐబీపీఎస్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వంటి కేంద్ర సంస్థలు నిర్వహించే పరీక్షల్లో అక్రమాలను అరికట్టడమే ఆ చట్టం లక్ష్యం. అయితే సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు, ప్రశ్నపత్రాల డిజిటల్ లీకేజీలు, అంతర్రాష్ట్ర స్థాయిలో పనిచేసే ముఠాల కార్యకలాపాలు పెరగడంతో 2024 చట్టంలోని నిబంధనలు సరిపోవని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలోనే మరింత కఠినమైన నిబంధనలతో 2026సవరణ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించింది. ఈ సవరణ చట్టం పరిధి కూడా విస్తృతంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షలతో పాటు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నీట్, జేఈఈ వంటి ప్రవేశ పరీక్షలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు వాటి అనుబంధ సంస్థలు నిర్వహించే అన్ని రకాల పబ్లిక్ పరీక్షలకు ఇది వర్తిస్తుంది. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ చట్టాన్ని నమూనాగా స్వీకరించి తమ రాష్ట్రాల్లో అమలు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ముఖ్యంగా నిజాయితీగా పరీక్షలు రాసే సాధారణ విద్యార్థులను ఈ చట్టం నేరస్థులుగా పరిగణించదు. పరీక్షావ్యవస్థను దెబ్బతీసే లీకేజీ ముఠాలు,అక్రమాలకు పాల్పడే సంస్థలు,కోచింగ్ సిండికేట్లు, ఇతర వ్యవస్థీకృత నేరగాళ్లపైనే దీని దృష్టి కేంద్రీకృతమైంది. ఈ చట్టంలో అత్యంత ముఖ్యమైన అంశం శిక్షలను గణనీయంగా కఠినతరం చేయడం. గతచట్టంలో వ్యక్తిగత అక్రమాలకు 3నుండి 5సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా ఉండగా,ఇప్పుడు 5 నుండి



10 సంవత్సరాల వరకు జైలు శిక్షతోపాటు రూ.50 లక్షల వరకు జరిమానా విధించేలా నిబంధనలు మార్చారు.సంఘటిత నేరాలకు పాల్పడే ముఠాలపై కనీసం 7 నుండి 10 సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.10 కోట్ల వరకు భారీ జరిమానా విధించే అవకాశం కల్పించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన థర్డ్ పార్టీ సర్వీస్ ప్రొవైడర్లు లేదా డిజిటల్ ఏజెన్సీలు అక్రమాలకు పాల్పడితే రూ.5కోట్లవరకు జరిమానా విధించడంతోపాటు ఎనిమిదేళ్లపాటు పరీక్షలనిర్వహణ నుంచి నిషేధించవచ్చు. పరీక్ష నిర్వహణకు అయిన మొత్తం వ్యయాన్ని కూడా వారి నుంచే వసూలు చేసే నిబంధనను చేర్చడం ఈచట్టం ప్రత్యేకత. శిక్షలను పెంచడమేకాకుండా, విచారణ ప్రక్రియను వేగవంతం చేయడంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టింది. ప్రతి రాష్ట్రం,కేంద్రపాలిత ప్రాంతంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసే అవకాశం కల్పించారు. నేరం నమోదైన రెండు నెలల్లోపు దర్యాప్తు పూర్తిచేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలి. అనంతరం మూడు నెలల్లో కోర్టు తీర్పు ఇవ్వాలని సమయపరిమితి నిర్ణయించారు. అంటే మొత్తం ఐదు నెలల్లోనే కేసు విచారణ పూర్తయ్యేలా చట్టం లక్ష్యంగా పెట్టుకుంది. అంతర్రాష్ట్ర స్థాయిలో పనిచేసే పేపర్ లీకేజీ ముఠాలను అణచివేయడానికి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసే అధికారం కూడా కేంద్ర ప్రభుత్వానికి కల్పించారు. అక్రమాలకు పాల్పడిన సంస్థలు లేదా వ్యక్తుల ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని కూడా ఈచట్టం కల్పించడం గమనార్హం. ఈ నూతన చట్టం వల్లఎక్కువగా లాభపడేది నిజాయితీగా కష్టపడి చదివేవిద్యార్థులే. కఠినమైన శిక్షలు, భారీ జరిమానాలు అక్రమాలకు పాల్పడే ముఠాలకు గట్టి హెచ్చరికగా నిలుస్తాయి. వేగవంతమైన విచారణవల్ల పరీక్షల ఫలితాలు సంవత్సరాల తరబడి అనిశ్చితిలో ఉండే పరిస్థితి తగ్గుతుంది.పారదర్శకత పెరగడంద్వారా విద్యా,ఉద్యోగ నియామక వ్యవస్థలపై యువతలో తిరిగి విశ్వాసం పెరుగుతుంది. పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన డిజిటల్ సంస్థలు,సాంకేతిక సేవల సంస్థలు కూడా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే చట్టం తీసుకురావడం ఒక్కటే సమస్యకు సంపూర్ణ పరిష్కారంకాదు. దీని సమర్థవంతమైన అమలే విజయాన్ని నిర్ణయిస్తుంది. బ్లూటూత్ పరికరాలు, హ్యాకింగ్, ఎన్క్రిప్టెడ్ కమ్యూనికేషన్ వంటి అత్యాధునిక సైబర్ నేరాలను తక్కువ సమయంలో దర్యాప్తు చేయడం సవాలుతో కూడుకున్న అంశం. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు సమర్థంగా పనిచేయాలంటే తగిన సంఖ్యలో న్యాయమూర్తులు, సిబ్బంది,మౌలిక వసతులు అందుబాటులో ఉండాలి. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల పోలీసువ్యవస్థల మధ్య సమన్వయం బలపడాల్సిన అవసరం కూడాఉంది.ముందుచూపుతో వ్యవహరించాలంటే కేవలం శిక్షలను కఠినతరం చేయడం సరిపోదు. ప్రశ్నపత్రాల రూపకల్పన నుంచి మూల్యాంకనంవరకు అత్యున్నత స్థాయి సైబర్ భద్రతా ప్రమాణాలను అమలు చేయాలి. పరీక్షా కేంద్రాల్లో బయోమెట్రిక్ ధృవీకరణ, కృత్రిమమేధ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థలను విస్తృతంగా వినియోగించాలి.పరీక్షా అక్రమాలపై ముందస్తు సమాచారం అందించే విజిల్ బ్లోయర్లకు చట్టబద్ధ రక్షణ కల్పించడం కూడా అంతే అవసరం.మొత్తంగా చూస్తే, పబ్లిక్ పరీక్షల (అక్రమాల నిరోధక) సవరణ చట్టం 2026 కేవలం ఒకశిక్షా చట్టం మాత్రమే కాదు,దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల శ్రమకు,ప్రతిభకు, భవిష్యత్తుకు ప్రభుత్వం ఇచ్చిన చట్టబద్ధమైన భరోసా. పరీక్షలలో పారదర్శకతను పెంపొందించడం, అక్రమాలను అరికట్టడం,ప్రతిభకు సముచిత గౌరవం కల్పించడం వంటి లక్ష్యాల సాధనకు ఇది బలమైన అడుగు. ●

# ప్రజావాక్కు

### దొంగబాబాల ఆటకట్టించాలి

రౌతు మెత్తనైతే గుర్రం మూడు కాళ్లతో నడుస్తుందట.పిల్లి గుడ్డిదయితే ఎలుక ఏదో చూపిందట.అలాగ ఉంది దేశంలో రాష్ట్రంలో పాలకుల పరిస్థితి.నెహ్రూ కాలంలో బాబా అనేవాడు ఎక్కడ కనిపించేవాడు కాదు. కనిపిస్తే తంతారని భయం.ఇందిరాగాంధీ కాలంలో సగం నుండి బాబాలు బయలు దేరారు. మోడీ కాలంలో నేరుగా పార్లమెంటు భవనాన్ని ప్రారంభం చేసే స్థాయికి ఎదిగారు. మోడీనే నేరుగా కోయంబత్తూరు దగ్గర జగ్గీ వాసుదేవ్ బాబా ఆశ్రమాన్ని ప్రారంభించాడు. హత్యలు అత్యాచారాలు చేసిన డేరా బాబాకు 20 ఏళ్ల శిక్షపడితే 17 సార్లు పెరోల్ బెయిల్ వచ్చింది. ఇలాంటి వారిని జైల్లలో పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ప్రజలు ఇంకా మోసపోకముందే ప్రభుత్వం కళ్లుతెరవాలి.ఇప్పటికైన ప్రజలు ఇంకా మోసపోకుండాప్రభుత్వం ఇలాంటి దొంగల పని పట్టాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశంజిల్లా

### ఎల్‌నినో కారణంగా పోయిన పంటలెన్నో?

పసిఫిక్ మహాసముద్రం తూర్పు, మధ్య భూ మధ్య రేఖ ప్రాంతంలో సముద్రఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడాన్ని ఎల్‌నినో అంటారు. దీనివల్ల గాలి వీచే దిశలు మారిపోయి ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో తీవ్రఅవాంతరాలు ఏర్పడతాయి.కొన్నిప్రాంతాలలో కరవు తాండవిస్తే, మరికొన్నిచోట్ల భారీ వర్షాలు కురుస్తాయి. ఎల్‌నినో ప్రభావం భారతదేశంలో వర్షపాతానికి కీలకమైన నైరుతి రుతుపవనాలపై ఎక్కువగాఆధారపడి ఉండటం వలన ఆప్రభావంతో నైరుతి రుతుపవనాలు బలహీన పడటం కారణంగా కరవు పరిస్థితులు ఏర్పడి పంటలకు భారీ నష్టం వాటిల్లింది.

- డా.దన్నాన అప్పలనాయుడు,విజయనగరం

### ఆడవారిని గౌరవిద్దాం

ఆడపిల్లలను మన సోదరీమణులుగా భావించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఎక్కడైనా మహిళలను గౌరవంగా చూడాలి,వారికి అవసరమైనప్పుడు అండగా నిలిచి రక్షణగాఉండాలి. చిన్నప్పటినుంచే పిల్లలకు ఆడపిల్లలను, మహిళలను గౌరవించడం, వారితో మర్యాదగా, బాధ్యతగా మెలగడం తల్లిదండ్రులు నేర్పించాలి. ప్రతి తల్లిలో అమ్మను,ప్రతి సోదరిలో ఆత్మీయతను చూడగలిగే మంచి సంస్కారాన్ని పిల్లల్లో పెంపొందించాలి. స్త్రీకి ఇచ్చే గౌరవమే మన వ్యక్తిత్వానికి నిజమైన గుర్తింపు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### విద్యార్థులే నిర్వాసితులు

విశాఖపట్నం, మారికవలసలో ఆంధ్రప్రదేశ్ గిరిజన బాలుర గురుకుల పాఠశాల 2004సంవత్సరం నుండి విజయవంతంగా నడుస్తోంది. ఏటేటా పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు నమోదు చేస్తోంది. అక్కడ చదువుకున్న విద్యార్థులు మంచి సంఖ్యలోనే ఉన్నత విద్యా సంస్థల్లో అవకాశాలు పొందారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో చక్కగా నడపబడుతూ ఉత్తరాంధ్రలోని గిరిజన బాలురకునాణ్యమైన విద్యనందిస్తూ పేరొందిన విద్యాలయం ఇది. ఈ విద్యాలయాన్ని ఉన్న ఫలంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చేయాలన్నది ప్రభుత్వ నిర్ణయం. అంటే ఇక్కడి విద్యార్థుల్ని ఖాళీ చేసి 600 మంది ఇంటర్మీడియట్ గిరిజన బాలబాలికలకు నీట్,ఐఐటీపరీక్షలకు ప్రైవేటు కోచింగ్ కూడా ఇప్పించి సిద్ధంచేస్తారట.కోచింగ్ ఉద్దేశ్యం మంచిదే.కానీ అందుకోసం విద్యాసంవత్సరం మొదలై మూడు మాసాల తర్వాత,కుదురుకొని చదువులో ఉన్నవారిని ఉన్నఫలంగాఖాళీ చేయించికొత్త కోచింగ్ సెంటర్ మొదలు పెట్టడమే బాగాలేదు.

- డా.డి.వి.జి.శంకర రావు, విజయనగరం

### విపత్తులను ముందుగానే అంచనా వేయాలి

ఒకే దేశంలో, ఒకే సమయంలో ఒక ప్రాంతం చుక్క నీటి కోసం ఎదురుచూస్తుంటే మరో ప్రాంతం వరద నీటిలో మునిగిపోవడం భారత భౌగోళిక వైవిధ్యానికి విషాదకరమైన ప్రతిబింబం. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇదే విరుద్ధ దృశ్యం ఒక్కోసారి ఒకేరాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో కనిపిస్తుంది. ప్రకృతి వైవిధ్యం సహజమే అయినా, ప్రజల కష్టాలు మాత్రం ప్రతి ఏటా పునరావృతం కావడం సహజం కాదు. వర్షం తక్కువైతే కరువు, ఎక్కువైతే వరద అన్నట్టుగా పరిస్థితి మారింది. నగరాల్లోఅయితే సాధారణ వర్షానికే రహదారులు కాలువలుగా మారుతున్నాయి. ప్రతి ఏడాది ఉపశమన చర్యల కోసం ఎదురుచూసే దేశం నుంచి, విపత్తులను ముందుగానే అంచనా వేసి వాటి ప్రభావాన్ని తగ్గించే దేశంగా భారత్ మారాల్సిన సమయం వచ్చింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పురాతన సాంప్రదాయాలు పాటించాలి

గ్రామాలలో జరిగే బోనాల పండుగలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికిపూజలు నైవేద్యాలు సమర్పించాలి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ సామరస్యబద్ధంగా వేడుకలు జరుపుకోవాలి. చిన్న పెద్దఅనే తేడా లేకుండా అందరిని గౌరవిస్తూ వేడుకలను జరుపుకోవాలి.సంప్రదాయాలను భవిష్యత్‌తరాలకు తెలపాలి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# ఇరాన్‌పై దాడులు భద్రతకు పెనుముప్పు



## - ఎన్‌సిఒ కీలక ప్రకటన - షాంఘై సహకార సదస్సులో

## 'బిష్కెక్ డిక్లరేషన్'కు ఆమోదం - రాజకీయ దౌత్యమే పరిష్కార మార్గం :భారత్

**బిష్కెక్, సెప్టెంబరు 2:** పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్‌పై జరిగిన సైనిక దాడులను ఖండిస్తూ 'బిష్కెక్ డిక్లరేషన్‌'ను సభ్య దేశాలు ఆమోదించాయి. ఈ చర్యలు అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు విరుద్ధంగా ఉన్నాయని, అంతర్జాతీయ శాంతి, భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తున్నాయని ప్రకటన పేర్కొంది. అయితే భారత్ ఈ సంయుక్త ప్రకటనకు మద్దతు తెలిపింది. అయితే భారత్ తన ద్వైపాక్షిక ప్రకటనల్లో అమెరికా, ఇజ్రాయెల్ పేర్లను నేరుగా ప్రస్తావించకుండా ఇరాన్ సార్వభౌమత్వానికి మద్దతు, సమస్యలకు రాజకీయదౌత్య పరిష్కారమే మార్గమని తన వైఖరిని కొనసాగించింది. కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) శిఖరాగ్ర సమావేశంలో భారత్‌కు అనూహ్య ప్రశంసలు లభించాయి. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో భారత్‌ను ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాల సరసన నిలిపారు. చైనా, రష్యాతో పాటు భారత్‌ను మూడు కీలక శక్తులుగా అభివర్ణించారు. ఎస్‌సిఒ వేదికపై లుకాషెంకో మాట్లాడుతూ సభ్య దేశాలన్నీ సమానమే అయినప్పటికీ, చైనా, భారత్, రష్యా మూడు అత్యంత శక్తివంతమైన దేశాలని గుర్తించాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మూడు దేశాలు ఆర్థికంగా బలమైనవి, వనరులు కలిగినవి, అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న దేశాలని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల్లో అమెరికాను ఆ మూడు దేశాల జాబితాలో ప్రస్తావించకపోవడం అంతర్జాతీయంగా ఆసక్తిని రేకెత్తించింది. ఎస్‌సిఒ సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భద్రత, కనెక్టివిటీ, అవకాశాలపై భారత్ ప్రాధాన్యతలను వివరించారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, వేర్పాటు వాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావు ఉండకూడదని భారత్ మరోసారి స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తదితర నేతల సమక్షంలో మోడీ, ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే శక్తులను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. యుద్ధాలకు ముగింపు పలికి చర్చలు, దౌత్యం ద్వారా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరాన్ని మోడీ పునరుద్ఘాటించారు. మొత్తంగా బిష్కెక్ ఎస్‌సిఒ సదస్సు.. భారత్‌ను కీలక ప్రపంచ శక్తిగా లుకాషెంకో అభివర్ణించడం, ఇరాన్ అంశంపై సంయుక్త ప్రకటన, ఉగ్రవాదంపై మోడీ స్పష్టమైన వైఖరి, రష్యాచైనాలతో భారత్ దౌత్య చర్చలు వంటి పరిణామాలతో అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# భారత్‌ను హిందూదేశంగా ప్రకటించాలి

## పద్మభూషణ్ గ్రహీత సాధ్వి రితంబర

**పూరీ, సెప్టెంబరు 2:** భారత్ సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలు, జీవన విధానం పరంగా ఇప్పటికే హిందూ దేశంగా ఉందని పద్మభూషణ్ అవార్డు గ్రహీత సాధ్వి రితంభర అన్నారు. రాజకీయంగానూ భారత్‌ను హిందూ దేశంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పూరీలో బుధవారం శ్రీ జగన్నాథుడిని దర్శించుకున్న అనంతరం ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పూరీలోని బాలియాపండాలోని సెవెన్ హిల్స్‌లో ఏడు రోజుల పాటు భాగవత కథ నిర్వహించేందుకు సాధ్వి రితంభర వచ్చారు. ఈ సందర్భంగా హిందూ రాష్ట్రం డిమాండ్‌పై జరుగుతున్న రాజకీయ చర్చపై ఆమె స్పందించారు. భారతదేశ మెజారిటీ ప్రజల ఆలోచనల్లో 'వసుధైవ కుటుంబకం' భావన ఉందన్నారు. ప్రపంచమంతా ఒకే కుటుంబమనే ఈ సిద్ధాంతాన్ని రాజకీయ పార్టీలు ప్రపంచానికి పరిచయం చేయాలని చెప్పారు. సనాతన ధర్మంలోని ప్రాథమిక సిద్ధాంతాలను ప్రోత్సహించడం ద్వారా 'వసుధైవ కుటుంబకం సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించవచ్చని సాధ్వి రితంభర అన్నారు. భారతీయ సంప్రదాయాలు, ఆచారాలు, సామూహిక చైతన్యంలో హిందూ దేశ భావన ఇప్పటికే ఉందని చెప్పారు. భారత రాజ్యాంగంలో శ్రీరామచంద్రుడి ప్రస్తావన నుంచి 'సత్యమేవ జయతే వరకు దేశ సాంస్కృతిక భావజాలం కనిపిస్తోందని ఆమె అన్నారు. హిందువుల సంక్షేమమే భారత సంక్షేమమని వ్యాఖ్యానించారు. భావాలు, ప్రవర్తన, జీవన విధానం పరంగా భారత్ హిందూ దేశంగానే ఉందని.. రాజకీయంగా కూడా హిందూ దేశంగా ప్రకటించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆవుల సంరక్షణపైనా ఆమె మాట్లాడారు. గోవధ, మహిళలపై హింస, గర్భంలోని ఆడ శిశువుల హత్య జరిగే చోట శాంతి, సంతోషం ఉండవని అన్నారు. ప్రభుత్వాలు ఇతర మార్గాల్లో ఆదాయం పొందవచ్చని.. గోమాంసం విక్రయాల ద్వారా ఆదాయం పొందడం తీవ్రమైన పాపమని వ్యాఖ్యానించారు. జగన్నాథుడి దర్శనం తనకు ఎంతో భావోద్వేగ అనుభూతిని ఇచ్చిందని సాధ్వి రితంభర తెలిపారు. పూరీ సమన్వయానికి ప్రతీకగా నిలిచే పవిత్ర క్షేత్రమని ఆమె పేర్కొన్నారు.

# బర్త్‌రైట్ సిటిజెన్‌షిప్‌కు ట్రంప్ చెక్

# నిబంధనలు మరింత కఠినం




**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే ఆటోమేటిక్ పౌరసత్వం విషయంలో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యంత్రాంగం మరో సంచలన నిర్ణయానికి తెరదీస్తోంది. అమెరికాలో జన్మించిన చిన్నారులకు పాస్‌పోర్ట్ కావాలంటే ఇకపై కేవలం వారి బర్త్ సర్టిఫికేట్ మాత్రమే సరిపోదు. దరఖాస్తు చేసుకునే సమయంలో తల్లిదండ్రులు కూడా తమ పౌరసత్వాన్ని లేదా అధికారిక ఇమ్మిగ్రేషన్ హోదాను కచ్చితంగా నిరూపించుకోవాల్సి ఉంటుందనే ప్రతిపాదన వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన ముసాయిదా మార్గదర్శకాలను యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ సిద్ధం చేస్తోంది. కేవలం పిల్లలకు అమెరికా పౌరసత్వం సంపాదించడం కోసమే చాలామంది విదేశీయులు గర్భవతిగా ఉన్న సమయంలో పర్యాటక వీసాలపై యూఎస్ వస్తుంటారు. దీనిని అరికట్టడానికే ట్రంప్ ప్రభుత్వం గతనెల6న ఒక ప్రత్యేక కార్య నిర్వాహక ఉత్తర్వును జారీ చేసింది. ఈ నిబంధనలను పక్కాగా అమలు చేయడంలో భాగంగానే స్టేట్ డిపార్ట్‌మెంట్ కొత్త రూల్స్ రూపకల్పన చేస్తోంది. అమెరికన్ పౌరసత్వానికి ఉన్న విలువను కాపాడటానికే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టామీ పిగోట్ తేల్చి చెప్పారు. పిల్లలకు పాస్‌పోర్ట్ అప్లై చేసేటప్పుడు తల్లిదండ్రులు తాము అమెరికన్ పౌరులమని నిరూపించుకోవడానికి చెల్లుబాటు అయ్యే యూఎస్ పాస్‌పోర్ట్ లేదా బర్త్ సర్టిఫికేట్ సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ తల్లిదండ్రులు విదేశీయులైతే తమ ఇమ్మిగ్రేషన్ హోదాను స్పష్టం చేసే ఐ94 ఫారం లేదా గ్రీన్ కార్డ్ వంటి కీలక పత్రాలను చూపించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న విధానంలో పిల్లల బర్త్ సర్టిఫికేట్, తల్లిదండ్రుల ఫోటో ఐడీ మాత్రమే అడుగుతున్నారు తప్ప, తల్లిదండ్రుల పౌరసత్వానికి సంబంధించిన ప్రత్యేక ఆధారాలు అడగడం లేదు. పుట్టుకతో వచ్చే పౌరసత్వాన్ని రద్దు చేసేందుకు ట్రంప్ గతంలో తెచ్చిన ఆదేశాలను అమెరికా సుప్రీంకోర్టు రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసింది. దీంతో ఈసారి విదేశీ దౌత్యవేత్తలు, మోసపూరిత మార్గాల్లో పౌరసత్వం పొందేందుకు వచ్చినవారు, లేదా బర్త్ టూరిజం ద్వారా వచ్చిన వారి పిల్లలకు మాత్రమే పౌరసత్వాన్ని పరిమితం చేస్తూ కొత్త ఉత్తర్వులను తీసుకొచ్చారు. అయితే ఈ కొత్త ఉత్తర్వులపైనా ఇప్పటికే అమెరికా కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. మేరీల్యాండ్‌లోని ఫెడరల్ జడ్జి ముందు ఈ కేసుకు సంబంధించి విచారణ జరుగుతుండగా, ప్రభుత్వం ఇంకా అధికారికంగా నోటిఫికేషన్ ఇవ్వలేదు కాబట్టి ఇప్పటికిప్పుడు స్టే ఇవ్వలేమని న్యాయశాఖ లాయర్లు వాదిస్తున్నారు.



## రామ్ మందిర్ సిఇఒగా మాజీ ఐఎఎఫ్ అధికారి జితేంద్ర మిశ్రా

**అయోధ్య, సెప్టెంబరు 2:** అయోధ్యలోని రామ్ మందిర్‌కు తొలి పూర్తికాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా మాజీ భారత వైమానిక దళ (ఐఏఎఫ్) అధికారి జితేంద్ర మిశ్రా నియమితులయ్యారు. మొత్తం 5,585 దరఖాస్తుల నుంచి ఎంపిక చేసిన ముగ్గురు అభ్యర్థుల షార్ట్‌లిస్ట్‌లో మిశ్రాను సీఈఓగా ఎంపిక చేశారు.ఆలయ విరాళాల నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో ఎనిమిది మంది అరెస్టు కావడం, రామ్ మందిర్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ రాజీనామా చేయడం వంటి పరిణామాల అనంతరం అయోధ్యలో ట్రస్ట్ సమావేశమైంది. ఈ సమావేశంలోనే సీఈఓ నియామకంపై నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఖాళీగా ఉన్న మూడు ట్రస్టీ పదవులను భర్తీ చేసే అంశంపైనా చర్చించారు.ట్రస్ట్ అధ్యక్షుడు మహంత్ నృత్య గోపాల్ దాస్, స్వామి కమలనయన్ దాస్, తాత్కాలిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ మోహన్, ట్రస్టీ మహంత్ దినేంద్ర దాస్, కోశాధికారి స్వామి గోవింద్ దేవ్ గిరి తదితరులు సమావేశానికి హాజరయ్యారు.ట్రస్ట్ మత వ్యవహారాల కమిటీలో సభ్యుడైన స్వామి కమలనయన్ దాస్ సమావేశానికి ముందు మాట్లాడుతూ ఆలయ కార్యకలాపాలు సజావుగా కొనసాగడమే తన ప్రధాన ప్రాధాన్యత అని తెలిపారు. ట్రస్ట్ డీడ్‌లో సవరణలు చేయడం, మీడియా ప్రతినిధిని నియమించడం, ఇతర పరిపాలనా అంశాలపై కూడా సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. ట్రస్ట్ అధ్యక్షుడి నివాసంలో ఈ సమావేశం జరిగింది.

## భారత్ అభివృద్ధి ఇతర దేశాలకు పాఠం!

### ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్‌బంగా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** భారత్ అభివృద్ధి ప్రయాణం ఇప్పుడు మరో దేశానికి పాఠంగా మారే స్థాయికి చేరుకుందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా అన్నారు. భారత్ సాధించిన అనుభవాలను ఇతర దేశాలతో పంచుకునే అవకాశాలు పెరిగాయని చెప్పారు. జీ20 ఆర్థిక మంత్రుల సమావేశం సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ 2047 నాటికి వికసిత్ భారత్‌గా ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ ప్రయాణంలో దేశ ఆర్థిక వృద్ధి మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక, రాజకీయ వ్యవహారాల్లో భారత్ పొందే స్థానం కూడా కీలకమని బంగా చెప్పారు. పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో ప్రభావాన్ని పెంచుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భారత్ డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ను బంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆధార్ నుంచి బ్యాంకు ఖాతాల వరకు ఏర్పడిన డిజిటల్ వ్యవస్థను ఇతర దేశాలు అధ్యయనం చేయవచ్చని చెప్పారు. వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగం కూడా ప్రపంచానికి ఉపయోగపడే మరో నమూనా అని అన్నారు. తాను ఇటీవల ఉత్తరప్రదేశ్లో పర్యటించినప్పుడు చిన్న రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్పుట్స్ అందించేందుకు సహకార సంఘాలు, గూగుల్, ప్రపంచ బ్యాంకు కలిసి పనిచేస్తున్న విధానాన్ని చూశానని బంగా తెలిపారు. టెక్నాలజీ సాయంతో ఈ సేవలను పెద్ద సంఖ్యలో రైతులకు చేరువ చేయడం మంచి ప్రయత్నమని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డిజిటల్ వ్యవస్థలతో ప్రాంతీయ ఆసుపత్రులు, వైద్యులతో అనుసంధానించవచ్చని ఆయన వివరించారు. మౌలిక వసతులు, విద్య, నైపుణ్యాలు, ఆరోగ్యం, నియంత్రణ సంస్కరణలు, ప్రైవేటు పెట్టుబడుల సమీకరణ వంటి రంగాల్లో భారత్తో ప్రపంచ బ్యాంకు కలిసి పనిచేస్తోందన్నారు.

## అమెరికాలో శాశ్వత నివాసానికి 179 యేళ్ల నిరీక్షణ




**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** అమెరికాలో ఉద్యోగం చేస్తూ శాశ్వత నివాసం పొందాలనుకునే భారతీయ నిపుణులకు ఎదురుచూపులు మరింత పెరిగాయి. గ్రీన్‌కార్డ్ కోసం దరఖాస్తు చేసే కొందరు భారతీయులు 179 ఏళ్ల వరకు వేచి చూడాల్సి రావచ్చని 'నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ తాజా అంచనా వెల్లడించింది. అమెరికా ఇమ్మిగ్రేషన్ వ్యవస్థలో ఇతర దేశాల వారితో పోలిస్తే భారతీయులకే అత్యంత సుదీర్ఘ నిరీక్షణ ఉంటోందని తెలిపింది. డిసెంబరు 2025 నాటికి ఉద్యోగ ఆధారిత ఇమ్మిగ్రేషన్ పెండింగ్ దరఖాస్తులు 12 లక్షలు దాటాయి. వీటిలో దాదాపు 10 లక్షల మంది భారతీయులే ఉన్నారు. అంటే మొత్తం పెండింగ్ దరఖాస్తుల్లో భారతీయుల వాటా 79 శాతంగా ఉంది. జనవరి 2026 లేదా ఆ తర్వాత లేబర్ సర్టిఫికేషన్ దరఖాస్తు లేదా ఉద్యోగ ఆధారిత ఇమ్మిగ్రెంట్ పిటిషన్ దాఖలు చేసిన భారతీయులకు ఈబీ2 కేటగిరీలో గ్రీన్‌కార్డ్ రావడానికి 179 ఏళ్లు, ఈబీ3లో 38 ఏళ్లు, ఈబీ1లో 5 ఏళ్లు పట్టే అవకాశం ఉందని ఎన్ఎఫ్ఏపీ పేర్కొంది. అమెరికా చట్టాల ప్రకారం ప్రతి ఏడాది ఉద్యోగ ఆధారిత గ్రీన్‌కార్డులకు సుమారు 1.40 లక్షల పరిమితి ఉంది. ఇందులో ఉద్యోగితో పాటు అతడి కుటుంబ సభ్యులకూ గ్రీన్ కార్డులు ఉంటాయి. మరోవైపు దేశాల వారీగా కూడా కోటా పరిమితులు ఉన్నాయి. జనాభా భారీగా ఉన్న భారత్ వంటి దేశాలకు చిన్న దేశాలతో సమానంగా పరిమిత సంఖ్యలో గ్రీన్‌కార్డులు లభిస్తుండటంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. చైనాకు చెందిన ఈబీ2 దరఖాస్తుదారులకు సుమారు 25 ఏళ్ల నిరీక్షణ ఉండొచ్చని ఎన్ఎఫ్ఏపీ అంచనా వేసింది. చైనా ఈబీ3 దరఖాస్తుదారులకు దాదాపు 7 ఏళ్ల సమయం పడొచ్చని తెలిపింది. భారతీయుల ఈబీ2 క్యూ ఎలా పెరిగిందో గత గణాంకాలు కూడా చెబుతున్నాయి.

2016లో 47,601 మంది భారతీయుల ఈబీ 2 పిటిషన్లను యూఎస్‌సీఐఎస్ క్లియర్ చేసింది. కుటుంబ సభ్యులతో కలిపి ఇది దాదాపు 98,594 మందికి సమానం. అయితే ఆ ఏడాది కేవలం 4,407 మంది భారతీయులకే ఈబీ2 శాశ్వత నివాసం లభించింది.



## నేపాల్‌లో వరద బాధితులకు సోనూసూద్ సాయం

### వరద ఉపద్రవాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన బాలీవుడ్ నటుడు


**ముంబయి, సెప్టెంబరు 2:** బాలీవుడ్ నటుడు సోనూ సూద్ నేపాల్ వరద బాధితలకు సహాయక సామగ్రి అందిస్తున్నారు. నేపాల్‌లో ఆయన సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. నేపాల్ వెళ్లిన నటుడు సోనూ సూద్ బుధవారం ఉదయం త్రిశూలీ బజార్‌ను సందర్శించారు. సోనూసూద్ ఛారిటీ క్లబ్ తరపున ఆయన సాయం చేస్తున్నారు. ఆగస్టు 26వ తేదీన సంభవించిన వరదల్లో త్రిశూలీ నది పరివాహక ప్రాంతంలో ఉన్న త్రిశూలీ గ్రామం, బజార్ పూర్తిగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. కళ్లముందు చాలా విధ్వంసం జరిగిందని, దాని తీవ్రత మరీ అధికంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. త్రిశూలీ నదిలో బురద, బండరాళ్లతో కూడిన వరద పోటెత్తుతున్నా ఓ ఇళ్లు మాత్రం చెక్కుచెదరకుండా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆ లైట్ గ్రీన్ హౌజ్‌ను ఇప్పుడు మిరాకిల్ హౌజ్‌గా పిలుస్తున్నారు. ఆ ఇంటి సమీపానికి నటుడు సోనూ సూద్ చేరుకున్నారు. వరదల సమయంలో ఆ మిరాకిల్ ఇళ్లు ఎలా సజీవంగా నిలిచిందో చూడవచ్చు అని అయన అన్నారు. ఆ ఇంట్లో ఆరుగురు పైకప్పుపై నిలుచుని ప్రాణాలు కాపాడుకున్నారు. సుమారు 9 గంటలు శ్రమించిన తర్వాత తాము త్రిశూలీ ప్రాంతానికి చేరుకున్నట్లు సోనూ సూద్ చెప్పాడు. ఇక్కడ చాలా మంది ఇండ్లు , కుటుంబాలు కోల్పోయారని, వారిని చూస్తుంటే బాధేస్తుందన్నారు. చాలా కఠినమైన ప్రదేశాలకు చేరుకుని, వీలైనంత సహాయం చేయనున్నట్లు సోనూ సూద్ చెప్పాడు.

## రష్యాపై అతిపెద్ద డ్రోన్లదాడి చేసి తీరుతాం: జెలెన్‌స్కీ

**కీవ్, సెప్టెంబరు 2:** రష్యాఉక్రెయిన్ యుద్ధం మరోసారి అత్యంత ఉద్రిక్త రూపం దాల్చింది. రష్యాపై మునుపెన్నడూ లేని రీతిలో అతిపెద్ద డ్రోన్ దాడులు చేయడానికి సిద్ధమైనట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. ఏ క్షణంలోనైనా ఈ దాడులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున రష్యా గగనతలం పౌర విమానయానానికి ఎంతమాత్రం సురక్షితం కాదని, మాస్కోలోని విమానాశ్రయాలు కూడా తమ లక్ష్యాలలో భాగమేనని ఆయన స్పష్టం చేశారు. పౌర విమానాలు తమ టార్గెట్ కాదనే ఉద్దేశంతోనే ముందస్తుగా ఈ బహిరంగ హెచ్చరిక జారీ చేశామని, అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విదేశీ ప్రభుత్వాలు ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించి ఆ ప్రాంతంలో ప్రయాణాలను తక్షణమే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. రష్యా స్వయంగా ప్రారంభించిన యుద్ధం వల్లే నేడు ఆ దేశానికి ఈ దుస్థితి ఎదురైందని ఆయన వ్యాఖ్యానించారు. జెలెన్‌స్కీ చేసిన ఈ బహిరంగ హెచ్చరికలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉక్రెయిన్ వైఖరి ఉగ్రవాదుల తీరును తలపిస్తోందని ఆరో పించారు. అంతర్జాతీయంగా తమపై ఎంత ఒత్తిడి వచ్చినా, ఉగ్రవాద తరహా చర్యలకు పాల్పడుతున్నవారితో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని పుతిన్ తెగేసి చెప్పారు. ఈ పరిణామాల మధ్యనే రష్యా జరిపిన విధ్వంసకర దాడుల్లో 12 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు.

# పిఎఫ్ ట్రస్టులకు మరోసారి కార్మికశాఖ వెసులుబాటు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ పరిధిలోని ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టులకు కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ భారీ ఊరట కల్పించింది. ఆదాయపు పన్ను చట్టం కింద గుర్తింపు పొంది, ఈపీఎఫ్ చట్టం ప్రకారం అధికారిక మినహాయింపు ఉత్తర్వులు లేని పీఎఫ్ ట్రస్టుల కోసం వన్ టైమ్ పరిష్కార పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద అర్హులైన ట్రస్టులు తమ మినహాయింపు హోదాను క్రమబద్ధీకరించుకునేందుకు డిసెంబర్ 28వ తేదీ వరకు గడువు విధించింది. ఈ మేరకు 2026 జూన్ 29న కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆదాయపు పన్ను చట్టం1961 కింద గుర్తింపు ఉండి, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్స్ అండ్ మిసిలేనియస్ ప్రొవిజన్స్ (ఈపీఎఫ్ ఎంపీ) యాక్ట్ 1952లోని సెక్షన్ 17 లేదా కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ (సీఓఎస్ఎస్), 2020లోని సెక్షన్ 143 కింద అధికారిక మినహాయింపు లేని పీఎఫ్ ట్రస్టులకు ఈ అమ్నెస్టీ పథకం వర్తిస్తుంది. ఇది ఒక పరివర్తన చర్యగా, ఆరు నెలల పాటు అందుబాటులో ఉంటుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. పథకం అమలుకు సంబంధించిన పూర్తి కార్యాచరణ మార్గదర్శకాలతో ఈపీఎఫ్ఓ 2026 జులై 11న ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఈ పథకం ద్వారా ట్రస్టులు తమ హోదాను గడిచిన కాలానికి కూడా వర్తించేలా క్రమబద్ధీకరించుకోవచ్చు. దీంతో పాటు కోడ్ ఆన్ సోషల్ సెక్యూరిటీ, 2020లో నిర్దేశించిన పలు నిబంధనల నుంచి కూడా మినహాయింపు లభిస్తుంది. ముఖ్యంగా కనీస ఉద్యోగుల సంఖ్య, కనీస కార్పస్ పరిమాణం, మూడేళ్ల పాటు నిబంధనలు పాటించాలనే షరతుల నుంచి ఉపశమనం కలుగుతుంది. క్రమబద్ధీకరణ తర్వాత సంబంధిత సంస్థలు మినహాయింపు పొందిన సంస్థగా లేదా మినహాయింపు లేని సంస్థగా కొనసాగేందుకు అవకాశం ఉంటుంది. ఈ అమ్నెస్టీ పథకంపై అర్హులైన పీఎఫ్ ట్రస్టులకు అవగాహన కల్పించేందుకు ఈపీఎఫ్ఓ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) వంటి వృత్తిపరమైన సంస్థల సహకారాన్ని తీసుకుంటోంది. సంస్థల చట్టబద్ధమైన, ఆదాయపు పన్ను ఆడిట్‌లు నిర్వహించే చార్టర్డ్ అకౌంటెంట్లు అర్హులైన ట్రస్టులను సులభంగా గుర్తించగలరని ఈపీఎఫ్ఓ భావిస్తోంది.పథకం వివరాలను తెలియజేసి, అర్హులైన ట్రస్టులు ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు.



## మేధస్సుతోనే ఐదునిమిషాల్లో 120 దేశాల టైమ్ లెక్కింపు!

### ప్రపంచ రికార్డుసాధించిన అహ్మదాబాద్ యువకుడు

**అహ్మదాబాద్, సెప్టెంబరు 2:** నగరానికి చెందిన 21 ఏళ్ల విద్యార్థి యశ్ హేమంగ్ బక్సీ అసాధారణ మేధోసంపత్తితో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరం, చార్ట్ లేదా ఇతర సహాయం లేకుండా కేవలం తన మెదడుతోనే 120 దేశాల స్థానిక సమయాన్ని కేవలం 5 నిమిషాల 14 సెకన్లలో లెక్కించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అరగంట, 45 నిమిషాల తేడాలున్న సంక్లిష్టమైన టైమ్ జోన్‌లను సైతం పరిగణనలోకి తీసుకుని ఈ ఘనత సాధించడం విశేషం. ఆహ్వానితులు, రికార్డు అధికారుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరల్డ్ రికార్డ్ యూనియన్ ప్రతినిధి షరీఫా హనీఫా ఈ రికార్డును అధికారికంగా ప్రకటించారు. ఇంతకుముందు కూడా యశ్ తన పేరు మీద రికార్డులు నెలకొల్పాడు. భారత కాలమానం ఆధారంగా 101 దేశాల స్థానిక సమయాన్ని 14 నిమిషాల 42 సెకన్లలో లెక్కించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. ఇప్పుడు ఆ రికార్డును తానే అధిగమించి 120 దేశాల సమయాన్ని కేవలం 5.14 నిమిషాల్లో లెక్కించి సరికొత్త బెంచ్‌మార్క్‌ను సృష్టించాడు. యశ్ ఈ ఘనత సాధించడం వెనుక అతని గురువు కమలేష్ సుర్తి మార్గదర్శకత్వం ఎంతగానో ఉంది. విద్యార్థులలోని సహజ ప్రతిభను గుర్తించి, బట్టీ పద్ధతులపై కాకుండా దానికే పదునుపెట్టడంపై ఆయన దృష్టి సారిస్తారు. ఆయన శిక్షణలో ఎందరో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఈ సామర్థ్యాన్ని ప్రసాదించిన భగవంతునికి కృతజ్ఞతలు.

# సంక్షిప్త వార్తలు

## సిక్కింలో 40 ప్రమాదకర సరస్సులు గుర్తించిన సర్కారు



**లేహ్, సెప్టెంబరు 2:** పొరుగు దేశం నేపాల్‌లో హిమ సరస్సుల ఆకస్మిక ఉప్పెన సృష్టించిన పెను విషాదం నేపథ్యంలో సిక్కిం రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలో ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్న 40 హిమ సరస్సులను జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం గుర్తించింది. వీటిలో ఏడు సరస్సులను అత్యంత ప్రమాదకర జాబితాలో చేర్చారు. దీంతో అప్రమత్తమైన అధికార యంత్రాంగం హైఅలర్ట్ ప్రకటించి, ముందస్తు నివారణ చర్యలపై దృష్టి సారించింది. ఈ ప్రమాదకర సరస్సులలో కొన్ని సముద్ర మట్టానికి సుమారు 17వేల అడుగుల ఎత్తులో ఉన్నాయి.

## రైతులపై కేసులన్నీ ఎత్తివేసిన విజయ్ ప్రభుత్వం

**చెన్నై, సెప్టెంబరు 2:** తమిళనాడులో అధికారంలోకి వచ్చిన టీవీకే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత డీఎంకే ప్రభుత్వ హయాంలో రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసులను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా నిరసనకారులకు భారీ ఊరట లభించినట్లయింది. 2021 మే నుంచి 2026 మధ్య కాలంలో అప్పటి ఎం.కె. స్టాలిన్ ప్రభుత్వం సిప్‌కాట్ పారిశ్రామిక వాడ, పరందూర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసనలు తెలిపిన వారిపై అమానుషంగా వ్యవహరించిందని విజయ్ విమర్శించారు.

## పరస్పరం ఢీకొన్న వాణిజ్యనౌకలు




**ఇస్తాంబుల్, సెప్టెంబరు 2:** టర్కీలోని ఇస్తాంబుల్ తీరం మార్మరా సముద్రంలో ఘోర నౌకా ప్రమాదం చోటుచేసుకుంది. తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో టర్కీ పతాకంతో ప్రయాణిస్తున్న రెండు వాణిజ్య నౌకలు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక నౌకకు చెందిన 10 మంది సిబ్బందితో సంబంధాలు తెగిపోవడంతో వారి ఆచూకీ కోసం కోస్ట్ గార్డ్ బలగాలు విస్తృతంగా గాలిస్తున్నాయి.

## థాయ్‌లాండ్ వీసా నిబంధనల్లో మార్పులు

**బ్యాంకాక్, సెప్టెంబరు 2:** థాయ్‌లాండ్ వీసా రహిత ప్రవేశ నిబంధనలను సవరించింది. 2026 సెప్టెంబర్ 15 నుంచి భారతీయ పర్యాటకులకు వీసా లేకుండా థాయ్‌లాండ్‌లో ఉండే గరిష్ఠ వ్యవధిని 60 రోజుల నుంచి 30 రోజులకు తగ్గిస్తోంది. కానీ భారత పాస్‌పోర్ట్‌దారులకు వీసా రహిత ప్రవేశ సౌకర్యాన్ని పూర్తిగా రద్దు చేయలేదు. గతంలో ప్రతిపాదించినట్లుగా భారత్‌ను చెల్లింపు వీసా ఆన్ అరైవల్ విధానంలోకి మార్చకుండా, 30 రోజుల వీసా మినహాయింపును కొనసాగించింది.ఈ సవరించిన నిబంధనలను థాయ్‌లాండ్ రాయల్ గెజిట్ గతనెల 31న ప్రచురించింది. 15 రోజుల తర్వాత, అంటే ఈనెల 15 నుంచి ఇవి అమల్లోకి వస్తాయి.

## సుశాంత్‌సింగ్ మేనేజర్ మృతిపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశం



**ముంబయి, సెప్టెంబరు 2:** అనుమానాస్పద రీతిలో మృతిచెందిన బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌కు సెలబ్రిటీ మేనేజర్‌గా పని చేసిన దిశా సాలియన్ మృతి కేసులో సీబీఐ దర్యాప్తు చేపట్టాలని ఇవాళ బాంబే హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 2020లో ఆమె ప్రాణాలు కోల్పోయారు. అయితే దిశా మృతి పట్ల ఆమె తండ్రి అనుమానాలు వ్యక్తం చేశారు. సారంగ్ కోత్వాల్, రంజిత్‌సిన్హా రాజా భోంస్లేతో కూడిన ధర్మాసనం స్పందిస్తూ ఆ కేసులో ఎఫ్ఐఆర్‌ను సీబీఐ నమోదు చేస్తుందని, దిశా తండ్రి సతీశ్ సాలియన్ వాంగ్మూలం కూడా తీసుకుంటారని పేర్కొన్నది.

# బిసి హాస్టళ్ల రూపురేఖలు మారుస్తాం

- తాగునీరు, నిరంతర విద్యుత్ సౌకర్యాలు కల్పన
- రూ.6 కోట్లతో అన్ని హాస్టళ్లకూ శానిటరీ కిట్ల పంపిణీ
- హాస్టళ్లలో పారిశుద్ధ్యం మెరుగుకు 1,200 మందిని నియమించాం
- రాబోయే టెన్త్, ఇంటర్‌కు ఇప్పటి నుంచే ప్రణాళికలు అమలు
- విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ: మంత్రి సవిత



**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర సమగ్రాభివృద్ధికి నిర్దేశించుకున్న 'విజన్-2047 లక్ష్యాలను చేరుకునే క్రమంలో భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. బిసి విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మెరుగైన ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణం, మౌలిక వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. బిసి హాస్టళ్లలో పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తున్నామని, ఇందుకోసం రూ.6 కోట్ల విలువైన శానిటరీ కిట్లు అందజేస్తున్నామని తెలిపారు. బుధవారం విజయవాడ గుణదలలోని ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతి గృహంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సవిత శానిటేషన్ మెటీరియల్‌తో కూడిన శానిటరీ కిట్లను వర్కర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న బిసి హాస్టళ్ల రూపురేఖలు మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. గతంలో బిసి సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను అధిగమించేందుకు అధికారంలోకి వచ్చిన వెంటనే మరమ్మతులు చేపట్టి అవసరమైన మౌలిక వసతులను కల్పించామన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్లు, విద్యుత్ అంతరాయం లేకుండా ఇన్వర్టర్లు, కిటికీలకు నెట్లు, విద్యార్థుల సౌకర్యార్థం హ్యాంగింగ్ హుక్స్ వంటి వసతులను ఏర్పాటు చేశామన్నారు. హాస్టళ్లలో పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యం కల్పించామన్నారు. వసతి గృహాల్లో పారిశుధ్య సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు సుమారు 1,100 కొత్త టాయిలెట్లను నిర్మించామని మంత్రి తెలిపారు. వాటి నిర్వహణ, పరిశుభ్రత కోసం విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,200 మంది శానిటేషన్ వర్కర్లను నియమించినట్లు చెప్పారు. హాస్టళ్లలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నిరంతరం కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. టాయిలెట్లు, వాష్‌రూమ్‌లు, ఇతర ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సుమారు రూ.6 కోట్ల వ్యయంతో 11 రకాల వస్తువులతో కూడిన శానిటరీ కిట్లను ప్రభుత్వం అందిస్తోందని మంత్రి సవిత తెలిపారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వంటి ప్రత్యేక సేవలను కూడా అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా హాస్టళ్లను 1స్టార్ నుంచి 5స్టార్ వరకు విభజించి, నెల, మూడు నెలలకు ఒకసారి, ఆరు నెలలకు ఒకసారి, వార్షికంగా అవసరమైన శానిటేషన్ సామగ్రిని అందించే విధానాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**విద్యార్థులకు ప్రత్యేక తరగతులు:**
హాస్టల్ విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనకు ఇప్పటినుంచే ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో ప్రత్యేక కోచింగ్ తరగతులు కూడా నిర్వహిస్తున్నామన్నారు. వసతి గృహాలకు అవసరమైన కొత్త వంట సామగ్రిని సమకూర్చడంతో పాటు, అవసరానికి అనుగుణంగా కుక్‌కమ్‌అటెండర్లు, కుక్స్, హెల్పర్లను కూడా నియమిస్తున్నామని తెలిపారు. బిసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఎస్. సవిత స్పష్టం చేశారు. బిసి సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్. మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని బిసి హాస్టళ్లలో తొలిసారిగా దాదాపు 1,290 మంది పారిశుద్ధ్య కార్మికులను విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కార్మికులను కేటాయించామని చెప్పారు. హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా 1 నుంచి 5 స్టార్ శానిటేషన్ కిట్లను రూపొందించి, వార్షికంగా రూ.15 వేల నుంచి లక్ష రూపాయలకు పైబడిన విలువైన సామగ్రిని అందిస్తున్నట్లు వెల్లడించారు. టాయిలెట్లు, కారిడార్లు, తాగునీటి ట్యాంకుల పరిశుభ్రతకు ఎస్వోపీలు అమలు చేస్తున్నామని, కిట్ల నిర్వహణపై వార్డెన్లకు నిబంధనలు రూపొందించినట్లు తెలిపారు. హాస్టళ్లలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించి విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండా వారి ఆరోగ్యాన్ని కాపాడటమే ఈ చర్యల ప్రధాన లక్ష్యమని మల్లికార్జున పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి మంత్రి సవిత మధ్యాహ్న భోజనం చేశారు. హాస్టల్‌లో అందుతున్న సౌకర్యాల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు హాస్టల్‌లో ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకును పరిశీలించి, నీరు తాగి సంతృప్తి వ్యక్తంచేశారు. విద్యార్థినులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజన ఆహార పదార్థాలను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆర్.శ్రీధర్ రెడ్డి, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఈ. జగ్గయ్య, వార్డన్ ఎమ్.రజని పాల్గొన్నారు.

## నాన్నే నా స్ఫూర్తి: వైఎస్ జగన్

**తల్లి విజయమ్మ, సతిమణి భారతీతో కలిసి దివంగత నేతకు నివాళి**



**వేంపల్లె, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించి 17యేళ్లైనా ప్రజల గుండెల్లోనే వైఎస్ఆర్ నిలిచిపోయారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సువర్ణపాలన అందించిన దివంగత నేత డా.వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా తనయుడు, వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 'నాన్నే నా స్ఫూర్తి' అంటూ భావోద్వేగమై తండ్రిని తలుచుకున్నారు. ఆ మహానేత 17వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, సతిమణి భారతీతో కలిసి ఆయన సమాధికి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులు, వైఎస్ఆర్ అభిమానులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తల మధ్య ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఎన్నో విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టి, ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా ఆయన పాలన కొనసాగిందని గుర్తు చేసుకున్నారు. సంక్షేమ, అభివృద్ధి ద్వారా పేదల గుండెల్లో చిరస్థాయి నేతగా డా.వైఎస్ఆర్ నిలిచారంటూ భావోద్వేగం అయ్యారు. అనంతరం ఘాట్ ప్రాంగణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమ్మకూరులో నందమూరి హరికృష్ణ జయంతి వేడుకలు

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా నిమ్మకూరులో హరికృష్ణ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి రామకృష్ణ అక్కడ ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ వేడుకల పురస్కరించుకుని ఎన్టీఆర్ ట్రస్ట్, కొల్లిపర లక్ష్మి ఛారిటబుల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, స్థానిక ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. హరికృష్ణ 70వ జయంతి సందర్భంగా సిఎం చంద్రబాబు ఆయనకు నివాళులర్పించారు. హరికృష్ణ సినీ జీవితంలో, రాజకీయ రంగంలో తనదైన శైలితో ప్రత్యేక ముద్ర వేశారని, ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ తాను నివాళి అర్పిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. హరికృష్ణ మావయ్య జయంతి సందర్భంగా లోకేశ్ ఆయనకు నివాళి అర్పించారు. చెదరని చిరునవ్వు, ఆత్మీయత హరికృష్ణ మావయ్య సొంతమని, ఆయన నటుడిగా, ప్రజానేతగా అందరి ప్రేమాభిమానాలు పొందారని లోకేశ్ పేర్కొన్నారు.



## వీర బలిజ సభ తీర్మానాలతో
# కూటమిలో కలకలం

- సభకు హాజరైన టిడిపి, జనసేన నేతలపై ఆరా

**తిరుపతి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయాలకు నిలయమైన తిరుపతిలో ఇటీవల జరిగిన వీర బలిజ శంఖారావ సభలో 2029 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి తరపున జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని బలిజలు చేసిన తీర్మానం ఇప్పుడు కూటమి రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. తిరుపతిలో ఈ డిమాండ్ తెరపైకి రావడం జనసేనలో కొంత అసహనానికి కారణమైనట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కూటమిలో టిడిపి ప్రధాన భాగస్వామిగా ఉన్న నేపథ్యంలో సిఎం అభ్యర్థిత్వంపై ఇప్పుడే సామాజిక వర్గాల పేరుతో తీర్మానాలు చేయడం భవిష్యత్‌లో కూటమి మధ్య విభేదాలకు దారితీసే అవకాశం ఉందనే అభిప్రాయం జనసేన వర్గాల్లో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. జనసేనాని, డిసిఎం పవన్ కల్యాణ్ స్వయంగా పలుమార్లు తనకు ముఖ్యమంత్రి పదవిపై ఆసక్తి లేదని, కూటమి మరో 15 సంవత్సరాలు కొనసాగాలని, ప్రజలకు రాష్ట్రానికి మంచి జరగడమే ప్రధానమని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్న నేపథ్యంలో ఈ తీర్మానం ప్రాధాన్యం సంతరించుకుంది.

**సిఎం అభ్యర్థిత్వంపై రెండు పార్టీలకు డిమాండ్:**
తిరపతిలో అట్టహాసంగా జరిగిన వీర బలిజ సభలో బలిజ సామాజిక వర్గ ప్రతినిధులు పలు రాజకీయ తీర్మానాలు చేయడం హాట్‌టాఫిక్‌గా మారింది.. 2029 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరపున పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాలని తీర్మానించడంతో బాటు వైసిపి కూడా బలిజ సామాజిక వర్గానికి చెందిన నాయకుడినే సిఎం అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో బలిజ సామాజిక వర్గానికి కనీసం 15 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని కోరారు. సమీకరణాలకు సంకేతంగా మారుతున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**టిడిపి, జనసేన నేతల హాజరుపై అధిష్ఠానం ఆరా?:**
తిరుపతిలో ఆదివారం జరిగిన వీర బలిజ సభకు టిడిపి జనసేనకు చెందిన పలువురు నేతలు హాజరుకావడం ఇప్పుడు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. సిఎం అభ్యర్థిత్వంపై తీర్మానం జరిగిన సభలో అధికార కూటమి నేతలు పాల్గొనడంపై పార్టీ పెద్దలు ఆరా తీస్తున్నట్టు సమాచారం. నియోజకవర్గ ఇన్‌చార్జిగా కూడా అదే సామాజిక వర్గానికి చెందిన కిరణ్ రాయల్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా జె.బి. శ్రీనివాస్‌ను నియమించారు. ఈ నేపథ్యంలో బలిజ సభలో జనసేన, టిడిపి నేతలు కలిసి పాల్గొనడం, రాజకీయ తీర్మానాలు చేయడం కూటమి రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. ఇదిలా ఉండగా వీర బలిజ సాంస్కృతిక పునర్జీవన శంఖారావం సభలో పాల్గొన్న టిడిపి నేతల వివరాలను పార్టీ అధిష్ఠానం సేకరిస్తున్నట్టు సమాచారం. కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం దెబ్బతినకుండా చూడాలని టిడిపి పెద్దలు భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే తిరుపతిలో బలిజ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి ఉన్న నేపథ్యంలో మరిన్ని రాజకీయ డిమాండ్లు తెరపైకి రావడం కూటమి నాయకత్వానికి ఇబ్బందికరంగా మారుతుందా? అన్న చర్చ మొదలైంది. 2029 ఎన్నికలకు ఇంకా మూడేళ్ళు సమయం ఉన్నప్పటికీ సిఎం అభ్యర్థిత్వం, సామాజిక వర్గాల ప్రాతినిధ్యం, మేయర్ పదవుల పంపకం వంటి అంశాలు ఇప్పటి నుండే కూటమి రాజకీయాల్లో వేడి పెంచుతున్నాయన్నది మాత్రం వాస్తవం.

## ప్రజల గుండెల్లో ఎన్నటికీ చెరగని స్థానం వైఎస్ఆర్‌ది

- పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి
- ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళి



**వేంపల్లె, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** కోట్లాదిమంది తెలుగు ప్రజల గుండెల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ది ఎన్నటికీ చెరగని స్థానమని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. బుధవారం దివంగత నేత డా.వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి నమస్కరించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డా.వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంక్షేమ పథకాలు నేటికీ చెరపని ముద్ర అని, దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే అధ్యాయమని పేర్కొన్నారు. పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించిన మహోత్తర పథకం ఆరోగ్యశ్రీ, కోట్లాదిమంది పేద బిడ్డలకు ఉచిత విద్యను అందించి చదువులకు భరోసా కల్పించిన పథకం ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్ ద్వారా రైతు సంక్షేమానికి, జలయజ్ఞంతో సాగునీటి రంగానికి సరికొత్త నడక నేర్పిన అపర భగీరథుడు వైఎస్ఆర్ అని అన్నారు. 108, 104 అంబులెన్స్ సేవలు, రైతులకు వ్యవసాయ రుణాలు మాఫీ వంటి ఎన్నో పథకాలు నేటికీ చిరస్మరణీయం అని వెల్లడించారు. వైఎస్ఆర్ లేరని మరణవార్త విని ఆయనతో పాటు 700 మంది మృతి చెందారని, మహానేత వర్ధంతి సందర్భంగా వారికి సైతం వైఎస్ఆర్ బిడ్డ నివాళి అర్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

### రేపు తిరుమలలో గోకులాష్టమి ఆస్థానం



**తిరుమల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడుగా ఆనాడు తన జన్మదినాన్ని గోపికలు, ద్వారకవాసుల మధ్య వేడుకగా జరుపుకున్నట్లు, కలియుగవైకుంఠం తిరుమలలో వేంకటేశ్వరస్వామి చెంత గోకులాష్టమి ఆస్థానం అత్యంత కన్నులపండువగా జరగనుంది. రేపు శుక్రవారం శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. గోగర్భమ్ డ్యామ్ సమీపంలోని ఉద్యానవనంలో కాళీయమర్ధనుడికి విశేష అభిషేకాలు జరిపిస్తారు. అదేరోజు రాత్రి వెంకన్న ఆలయంలోని బంగారువాకిలిలో ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆరోజు బంగారుసర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పిస్తారు. ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేస్తారు. **5న ఉట్లోత్సవం:** గోకులాష్టమి మరుసటిరోజు ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిపిస్తారు. ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఉట్లను ఏర్పాటుచేస్తారు. స్థానికులతోబాటు ఆలయ అర్చకులు, శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి, శ్రీకృష్ణస్వామి వేర్వేరు తిరుచ్చిలపై తిరుమాఢవీధుల్లో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో సెప్టెంబర్ 5వ తేదీ శనివారం సాయంత్రం ఉట్లను కొడుతూ స్వామికి ఆనందం కలిగిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే ఆర్జితసేవలు ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

### తిరుమలలో విచిత్ర యాచకవృత్తి



**తిరుమల, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన తిరుమలక్షేత్రంలో యాచక వృత్తి నిషేధం. అయితే ఇందుకు భిన్నంగా ఆలయం ముందు ఆస్థాన మండపం, బేడి ఆంజనేయస్వామి గుడి మెట్లవద్ద కొందరు యాచకులు భక్తుల నుండి దబ్బులు యాచించడం జరుగుతుంది. ఇదీ టిటిడి నిబంధనల ఉల్లంఘన అయినా విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనేది ప్రధాన ఆరోపణలు. ఇక్కడ ఎవరూ యాచకులు ఉండటానికి లేదు. పైగా ఆలయం నుండి వెలుపలకు వచ్చిన భక్తులు ప్రశాంత మనసుతో వెళ్ళాలని భావిస్తుంటారు. యాచకులు కొందరు దివ్యాంగులు ఉండటం, కొందరు వృద్ధులు ఉన్నారు. వీరిని ఆయా ప్రాంతాల నుండి తరిమేయాల్సిన సెక్యూరిటీ సిబ్బంది ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. బుధవారం ఉదయం తిరుమలలో వరాహస్వామి అతిథి భవనం హయగ్రీవ మందిరం మెట్ల పైన ఓ యువతి వెరైటీగా నేలపై పడుకుని భిక్షాటన చేయడం మరీ భక్తులను కలచివేసింది. నిత్యం అక్కడ భక్తులు, వహనాలు రాకపోకలు సాగిస్తుంటారు. విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది యాచకులను తరిమివేయాలని కోరుతున్నారు.

## పారిశ్రామిక వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు


- వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎండి శివశంకర్ లోతేటి



**తిరుపతి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలోని పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. పారిశ్రామిక విద్యుత్ సమస్యల పరిష్కారానికై బుధవారం వినియోగదారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సంస్థ పరిధిలోని 9 జిల్లాల నుంచి 6 మంది పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను వివరించారు. విద్యుత్ ఏబి స్విచ్‌ల మార్పు, విద్యుత్ అంతరాయాలు, బిల్లుల చెల్లింపు కోసం వాయిదాలు తదితర అంశాలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ పారిశ్రామిక వినియోగదారుల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. పరిశ్రమలకు అంతరాయం లేని విద్యుత్తును సరఫరా చేయాలని ఆదేశించారు. పారిశ్రామిక వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలతో నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నామని, బిల్లింగ్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (టెక్నికల్) కె.గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎం.మురళి కుమార్, కె.సంపత్ కుమార్, జనరల్ మేనేజర్లు జగదీష్, సురేష్, పిఆర్ఒ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.

# టిటిడిలో టార్గెట్ రాజకీయాలు

- ఎసిబి సోదాలపై వైసిపి నేత భూమన సంచలన ఆరోపణలు



**తిరుపతి,సెప్టెంబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో అధికారుల మధ్య ఆధిపత్య పోరు మరోసారి చర్చనీయాంశంగా మారింది. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ మెండు లోకనాథం యాదవ్ నివాసాలు, కార్యాలయాలపై ఎసిబి అధికారులు నిర్వహించిన సోదాలు ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంటున్నాయి. లోకనాథం యాదవ్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణలతో ఎసిబి సోదాలు నిర్వహించడం ఒకవైపు ఉంటే.. ఈ చర్య వెనుక టిటిడిలోని అంతర్గత ఆధిపత్య పోరు ఉందంటూ మాజీ టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలు మరోవైపు కలకలం రేపుతున్నాయి. ఆలయ డిపూనయటీ ఇఒ లోకనాథం యాదవ్‌ను ప్రత్యేకంగా టార్గెట్ చేయడం వెనుక కారణమేంటని భూమన కరుణాకర్‌రెడ్డి ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిటిడి వ్యవహారాలపై విస్తృతంగా విచారణలు నిర్వహించినప్పటికీ ఏమీ తేలలేదని ఆయన పేర్కొన్నారు. కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా ఉంది" అంటూ ఎసిబి సోదాలపై భూమన వ్యాఖ్యానించారు. టిటిడిలో కొందరు కీలక అధికారుల మధ్య ప్రాబల్యం కోసం పోటీ నెలకొందని, ఆ పరిణామాల్లో భాగంగానే లోకనాథం యాదవ్‌ను టార్గెట్ చేశారన్నది భూమన ఆరోపణ. అదనపు ఇఒ వెంకయ్య చౌదరి ప్రాబల్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాల్లో భాగంగా లోకనాథం వ్యవహారం తెరపైకి వచ్చిందనే అనుమానాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు. ఓ అధికారిపై ఇద్దరు కీలక వ్యక్తులు చర్యలకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు కూడా భూమన చేశారు. అయితే ఇవన్నీ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన రాజకీయ ఆరోపణలే తప్ప, అధికారికంగా నిర్ధారితమైన అంశాలు కావు. లోకనాథం యాదవ్ కుటుంబానికి గతం నుంచే ఆస్తులు ఉన్నాయని, ఆయన కుటుంబ ఆర్థిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సోదాల్లో కనిపించిన ప్రతిదానినీ అక్రమాస్తులుగా చిత్రీకరించడం సరికాదని ఆయన వాదిస్తున్నారు. లోకనాథం యాదవ్‌పై జరిగిన సోదాలను తీవ్రంగా ఖండించిన ఆయన, టిటిడి ఉద్యోగులు ఆయనకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సోదాల్లో లభించిన ఆస్తులు నిజంగా ఆదాయానికి మించినవా? వాటికి చట్టబద్ధమైన ఆదాయ వనరులు ఉన్నాయా? ఈ ప్రశ్నలకు ఎసిబి అధికారిక లెక్కలు, దర్యాప్తు నివేదిక మాత్రమే సమాధానం చెప్పగలదు. అయితే మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలతో మరో ప్రశ్న రాజకీయ వర్గాల్లో చర్చకు వచ్చింది ఆలయ డిప్యూటీ ఇఒపై జరిగిన ఎసిబి సోదాలు మాత్రం టిటడిలో అధికారుల మధ్య కొనసాగుతున్న అంతర్గత రాజకీయాలపై మరోసారి చర్చకు తెరలేపాయి.

## సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ నేతలతో త్వరలో భేటీ

**రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రి అనగాని**



**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో ఉద్యోగ సంఘ నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తానని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్ భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ కలిసి తమ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రవీంద్రరాజు రెవిన్యూ మంత్రికి ఉద్యోగుల సమస్యలను వివరించారు. ఈ రాష్ట్రంలో పనిచేస్తున్న రెవిన్యూ ఉద్యోగుల సమస్యలపై వెంటనే చర్చించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. విఆర్‌ఏ, విఆర్‌ఓ, సర్వేర్లు, రెవెన్యూ శాఖలో వివిధ కేడర్లలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే అనేకసార్లు మీ దృష్టికి తీసుకువచ్చామన్నారు. గతంలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్యలకు ఎటువంటి పరిష్కారం లభించలేదన్నారు. దీనిపై మంత్రి అనగాని స్పందిస్తూ రెవిన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, అలాగే ఉద్యోగులుకు ఇవ్వవలసిన పెండింగ్ డిఎలు, ఐఆర్, పిఆర్సి కమిషన్‌కు సంబంధించిన ఆర్థికపరమైన విషయాలపై ముఖ్యమంత్రితో చర్చిస్తానని హామీనిచ్చారు. ఉద్యోగులతో సానుకూల చర్చలు జరిపి న్యాయం చేస్తాం అని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. సానుకూలంగా స్పందించిన రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు ఆంధ్రప్రదేశ్ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్ భూపతిరాజు రవీంద్ర రాజు తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

## అన్నదానానికి ముంబై వాసుల విరాళం



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి దేశ నలుమూలల భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. ఈ నేపథ్యంలో బుధవారం స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన ముంబైకు చెందిన అర్జున్‌శర్మకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, బోర్డు సభ్యురాలు కోలా విశాల ఘనస్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి ఆలయ మర్యాదలతో వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న పలు పథకాలకు సంబంధించి కోలా ఆనంద్ వారికి వివరించారు. ఈ నేపథ్యంలోఅర్జున్‌శర్మ నిత్యాన్నదాన పథకానికి రూ.1,11,111లు విరాళంగా అందించారు. వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు.

## ఉంగుటూరులో భారీ చోరీల నిందితుడి అరెస్టు

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా ఉంగుటూరు మండల పరిధిలో వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిని శ్యామ్‌బాబుగా గుర్తించారు. అతని వద్ద నుంచి భారీగా సొత్తును రికవరీ చేశారు. సుమారు రూ.95 లక్షల విలువైన బంగారు నగలు, రూ.60 వేల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్కియాలజీ డిగ్రీ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

- నేటి 3నుంచి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** బ్యాచిలర్ ఆఫ్ ఆర్కియాలజీ (బీఆర్క్) కోర్సు ప్రవేశాలకు ఉన్నత విద్యాశాఖ షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 3 నుంచి 8 తేదీలలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు ఉంటుంది. సెప్టెంబర్ 4 9 మధ్య ఆన్‌లైన్ సర్టిఫికెట్ల పరిశీలన, 15న తాత్కాలిక మెరిట్ జాబితా విడుదల చేయనున్నారు. సెప్టెంబర్ 19-21 మధ్య వెబ్ ఆప్షన్ల నమోదు, 24న సీట్ల కేటాయింపు జరగనుంది. 25 నుంచి 28 మధ్య ప్రవేశాల ప్రక్రియ చేపడతారు. 25 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని ఉన్నతవిద్యాశాఖ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా ఓ ప్రకటనలో తెలిపారు.

## తక్షణం వైద్య పరీక్షలు నిర్వహించండి

- డి.సిఎం పవన్ కల్యాణ్.. బాలిక మృతిపై విచారం

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్పలోని గ్రామస్తులందరికీ తక్షణం వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. గ్రామస్తులకు పంపిణీ చేసిన మలేరియా మందుల (క్లోరోక్విన్)ను ల్యాబ్‌కు పంపాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేసి బాలిక (7) మృతి ఘటనపై ఆరా తీశారు. అలాగే ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండో తరగతి చదువుతున్న బాలిక మృతిపై బాలిక కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో ప్రత్యేక వైద్య బృందంతో పర్యవేక్షణ కొనసాగుతోందని డిప్యూటీ సిఎంకు జిల్లా కలెక్టర్ వివరించారు.

## విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్ కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పాత ఎయిర్‌పోర్టులో వాణిజ్య విమానాల నిలిపివేతపై దాఖలైన పిల్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ సమస్య ఉత్పన్నమైంది విశాఖపట్నంలోనే అని, స్థానిక హైకోర్టులోనే సవాల్ చేయాలని న్యాయస్థానం సూచించింది. ఫోరమ్ కన్వీనియన్స్ ప్రాతిపదికన ఈ పిటిషన్ కొట్టివేసింది. ప్రధాన కార్యాచరణ అంతా ఎపిలోనే ఉందని చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కారియా ధర్మాసనం స్పష్టం చేసింది. భోగాపురం ఎయిర్‌పోర్టుతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పిటిషనర్ వాదనలు వినిపించారు. కొత్త ఎయిర్‌పోర్ట్ విశాఖ నగరానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉందని, కనెక్టివిటీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హైకోర్టు దృష్టికి పిటిషనర్ తీసుకువచ్చారు. వేల కోట్ల ప్రజాధనం వృథా అవుతోందని న్యాయస్థానానికి పిటిషనర్ వివరించారు. అయితే బాధితులంతా విశాఖపట్నంలోనే ఉన్నందున సంబంధిత హైకోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్‌కు ఢిల్లీ హైకోర్టు అనుమతినిచ్చింది,

## సాయికృష్ణ లాకప్ డెత్ కేసు నలుగురు నిందితులకు దక్కని బెయిల్

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో అరెస్టయిన నలుగురు పోలీసు అధికారుల బెయిల్ పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఏ1 సస్పెండయిన సిఐ నాగరాజు, ఏ3 హెడ్ కానిస్టేబుల్ జంగం నాని, ఏ5 హెడ్ కానిస్టేబుల్ బాబురావు, ఏ6 సాంబయ్య దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కోర్టు డిస్మిస్ చేసింది. సాయికృష్ణ లాకప్ డెత్‌కు సంబంధించిన కేసులో పోలీసులు నలుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం సస్పెండయిన సిఐ నాగరాజు రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. జంగం నాని ఏలూరు సబ్ జైలులో, బాబురావు అవనిగడ్డ సబ్ జైలులో, సాంబయ్య గన్నవరం సబ్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. తమకు బెయిల్ మంజూరు చేయాలని నలుగురు నిందితులు కోర్టును ఆశ్రయించగా విచారణ అనంతరం వారి పిటిషన్లను కోర్టు తిరస్కరించింది. దీంతో నలుగురూ ప్రస్తుతం జైల్లోనే కొనసాగనున్నారు. సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో తదుపరి విచారణపై జరగవలసి ఉంది. ఇక నాగరాజుది లాకప్‌డెత్ కేసుగా సిట్ నిందితుల రిమాండ్ రిపోర్టులో స్పష్టం చేసినా ఇప్పటి వరకు నాగరాజు మరణించాడనే అంశానికి సంబంధించి సిట్ ఇంకా పూర్తి ఆధారాలు సాధించలేదు.

## భర్త ఇంటి ముందు రెండో భార్య ధర్నా



భర్త ఇంటిముందు ధర్నా చేస్తున్న రెండోభార్య జీవిత, కుటుంబీకులు

**కుప్పం, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :** కుప్పంలో ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తూ తనను రెండో పెళ్లి చేసుకుని ఓ యువకుడు మోసం చేశాడని అతని రెండో భార్య తన తల్లి, బంధువులతో కలసి భర్త ఇంటి ముందర ధర్నాకు దిగింది. ఈ సమయంలో మాటమాట పెరగడంతో భర్త ఇంట్లో వస్తే చంపేస్తానంటూ మచ్చుకత్తితో బెదిరించాడని తనకు న్యాయం చేయాల ంటూ రెండో భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు, రెండో భార్య జీవిత తెలిపిన మేరకు వివరాలిలా.. చిత్తూరు జిల్లా రామకుప్పం మండల ఒకు చెందిన హరీష్, మంజుల దంపతులు కొన్నేళ్ల క్రితం కుప్పంలోని డికెపల్లికి వచ్చి స్థిరపడ్డారు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె జీవిత సంతాన ం. కాగా కుప్పం మండలం నడిమూరుకు చెందిన దామోదర్ అనే యువకుడు కుప్పంలో ఫోటోగ్రాఫర్‌గా పనిచేసేవాడన్నారు. జీవిత తల్లి మంజుల, ఆమె అవ్వ వద్దకు ఫైనాన్స్ చీటీల విషయంగా దామోదర్ ఇంటికి వచ్చేవాడన్నారు. ఈ నేపథ్యంలో దామోదర్ తాను జీవితను పెళ్లి చేసుకుంటానని జీవిత తల్లి, కుటుంబీకులతో చెప్పగా తమ పాపను ఇంకా చదివించాలని పేర్కొన్నారని అయితే పెళ్లి చేయాలని పట్టుబట్టడంతో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో దామోదర్ జీవితను కదిరిలోని శ్రీ నరసింహస్వామి ఆలయంలో పెళ్లి చేసుకున్నాడన్నారు. అప్పటినుంచి మూడు నెలల పాటు తమ ఇంట్లోనే ఉన్న దామోదర్ ఈ మూడు నెలల కాలంలోనే ఇంటిని కొనుగోలు చేయాలని తమ వద్ద నుంచి సుమారు 30లక్షలు తీసుకున్నట్లు జీవిత తల్లి తెలిపింది. ఈ సొమ్ముతో కుప్పంలోని ప్యాలస్ రోడ్డులో ఇల్లు కొన్న దామోదర్ తన కుటుంబీకులతో కలసి ఆఇంటికి చేరాడన్నారు. తమ కుమార్తెను పట్టించుకోలేదన్నారు. చివరకు ఆరా తీస్తే దామోదర్‌కు ఇదివరకే పెళ్లయి పిల్లలు సైతం ఉన్నారని తెలిపింది. ఈ విషయంగా తాము దామోదర్ ఇంటి ఎదుట ధర్నాకు దిగామన్నారు. అయితే దామోదర్ తమను ఇంట్లో ప్రవేశిస్తే చంపేస్తానని కత్తితో బెదిరించాడని జీవిత, ఆమె తల్లి పేర్కొన్నారు. ఈ విషయంగా తనకు న్యాయం చేయాలని జీవిత కుప్పం పోలీసులను ఆ శ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అర్బన్ ఎస్సై బాబు తెలిపారు.

# గ్రోత్ సెంటర్లో పరిశ్రమలు రావు

- వచ్చే పరిశ్రమలతో కార్మికుల ప్రాణాలు గాల్లోనే
- మూడు సంవత్సరాల్లో 14 మంది ప్రాణాలు గాలిలోకి

**విజయనగరం, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** నిరంతరం విషవాయువులు చుట్టుపక్కల గ్రామాలకు నిర్లక్ష్యంతో వదులుతున్నారు. స్థానిక గ్రోత్ సెంటర్‌లో మెటల్ పరిశ్రమలో వికాస్ కుమార్ అనే కార్మికుడు మృతి చెందాడు. మెటల్ వేసే ఇనుప గల్లా మీద పడడంతో చనిపోయాడు. ఈయన బీహార్‌కు చెందిన వ్యక్తి. గత నెల 21న బొబ్బిలి పారిశ్రామిక వార్డులో బెర్రీ ఫెర్రో అల్లా ఎస్ ఎస్ పరిశ్రమలో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. గ్యాస్ లీకేజీ ఘటనలో సరోజ పాలనే కార్మికుడు (65) కాలిపోయాడు. యాదయ్య అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సరోజ్ పాల్వాల్ ఇటీవల మరణించాడు. ఈ సంవత్సరం జూన్ 17న రాజాం సీతారామ ఆయిల్ ఇండస్ట్రీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నిప్పులు ఎగిసిపడి వ్యాపించడంతో మంటలు అల్లుకున్నాయి. దాదాపు రెండు లక్షల విలువ చేసే సామాగ్రి కాలిపోయింది. అక్కడ కార్మికులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిపోయింది. గతంలో బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో బాలాజీ రసాయన పరిశ్రమల్లో ట్యాంక్ పేలడంతో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. అధికారులు వచ్చి హడావుడి చేశారు. తరువాత చేతులు దులుపుకొని కార్మికుల కుటుంబాలలో బుగ్గి పోశారు. జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్న వివిధ కారణాలవల్ల మూతపడినవే ఎక్కువ. అయినా నిరుద్యోగ సమస్యతో మన రాష్ట్రమే కాదు అనేక రాష్ట్రాల నుంచి మన జిల్లాకు వచ్చి పొట్టకూటి కోసం పట్టెడు అన్నం కోసం ప్రాణాల సైతం లెక్క చేయకుండా సేఫ్టీ మేజర్స్ పాటించకపోయిన కార్మికుల వృత్తి ధర్మంగా పొట్టకూటి కోసం ప్రమాదమని తెలిసినా తను నమ్మిన సిద్ధాంతానికి పరిశ్రమకు హాని చేయకూడదని ఉద్దేశంతో తన ప్రాణాలను పణంగా పెట్టి పరిశ్రమలలో పనిచేస్తున్నారు. జిల్లాలో బొబ్బిలి, రాజాం ప్రాంతాల్లో పరిశ్రమలు ఉన్నాయి. వివిధ కారణాలతో మూత దశలో ఎక్కువ పరిశ్రమలు ఉన్నాయి. ఉన్న పరిశ్రమలకు ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్ లేక గుత్తేదారు పారిశ్రామికవేత్తలు సేఫ్టీ మెజర్స్ పాటించకుండా విచ్చలవిడిగా పొగను విరజల్లుతుంటే స్థానిక ఎమ్మెల్యే కూడా చేతులెత్తేసి నేనేం చేయాలి మహా ప్రభు అని అసెంబ్లీలో స్పీకర్ ముందు తన గోడు ఏకరుగా వినిపించారు. ఇటీవల ఒక కార్మికుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం రాయి బరేలి గరంపురి నేపాల్‌కు చెందిన సరోజిపాల్ అనే వ్యక్తి గ్యాస్ ట్యాంకర్ లీకై 12 రోజులు మృత్యువుతో పోరాడి ఆఖరికి శ్వాస విడిచాడు. పరిశ్రమ చట్టం ప్రకారంగా ఒక్కొక్క ప్రాణానికి 25 లక్షలు అపరాధృశం చెల్లించవలసి ఉన్న స్థానిక పోలీసులు జిల్లా సేఫ్టీ మెజర్స్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా పోయింది వాడి ప్రాణమే కదా అని మీరు చేతులు తడుపుకొని కంపెనీ వరకు వత్తాసు పలుకుతున్నారన్న ఆరోపణ కోకలుగా వినిపిస్తుంది. ఒక్కో పరిశ్రమ సేఫ్టీ పాటించి కార్మికులకు అండగా నిలిచినాడు ఈ పరిశ్రమలు మరింత అభివృద్ధి చెందుతాయన్నది జగమెరిగిన సత్యం. ఒరిస్సాల పుట్టెం ఒరిస్సాల పెరిగాం ఆంధ్రలో ఉద్యోగం చేశాం పరిశ్రమలు పెట్టాం మీకెందుకు మధ్య భాదని ఇతర రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఆగ్రహం వెలగక్కుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు కలెక్టర్ స్థాయి అధికారులు దీనిపై చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నది ఇక్కడ ఈ ప్రాంత ప్రజల ఆశాభావం. పరిశ్రమల కోసం 1100 ఎకరాలు భూమిని ఇచ్చాం అయినా మాకు వచ్చింది బూడిద తప్ప ఏమీ లేదని ఇటీవల ఒక పరిశ్రమ అప్గ్రేడ్ చేయడానికి పెట్టిన సమావేశంలో ప్రజాభిప్రాయన సేకరణ రసా బసగా మిగిలింది. ఇక్కడ ఉన్న పరిశ్రమలు పొగ వెదజల్లడమే తప్ప మాకు వచ్చిన లాభమేమి లేదని కూ ఎక్కడ ఉన్నత ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవని వారు జిల్లా అధికారుల ముందు యాకరు పెట్టారు. ఇటీవల అసెంబ్లీ సమావేశంలో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు పరిశ్రమలు వచ్చాయి నిరుద్యోగ సమస్య అలాగే ఉంది ఇక్కడ ఉన్న వారిని ఎవరు పట్టించుకునే దాఖలు కనిపించట్లేదు వ్యర్థ పదార్థాలు తీవ్రస్థాయిలో దిశలో పరిశ్రమలు ఉన్నాయి చుట్టూ ఉన్న ప్రాంతాలు రాను రాను అనారోగ్యానికి గురికావస్తున్నాయి దీనిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. బెర్రీలో 16 మంది కార్మికులు ప్రాణాలు గాలిలో కలిసిపోయిన నిమ్మక నీరెత్తినట్లు ఈ పరిశ్రమ సేఫ్టీ మెజర్స్ ఎక్కడ పాటించలేదన్న ఆరోపణ అన్ని వర్గాల నుంచి వినిపిస్తున్న జిల్లా ఉన్నతాధికారులు దీనిపై చర్యలు తీసుకునే దాఖలు ఎక్కడా లేవు. మామూలు కాలే చూసుకుంటున్నారు తప్ప కార్మికులు చుట్టూ ఉన్న గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణ ఏమాత్రము పట్టించుకోలేదని ఆరోపణ ఎమ్మెల్యే స్థాయి నాయకులే దీనికి ఆరోపణ చేస్తున్నారంటే ఇక్కడ పారిశ్రామిక వాడలో జరుగుతున్న పోకడ ఏమిటని ప్రాంత ప్రజలు విస్తుపోతున్నారు. 25 లక్షలు ప్రాణానికి ఇవ్వవలసి ఉన్న లక్ష రూపాయలు కూడా ఇవ్వకుండా బెర్రీ పరిశ్రమ చేతులు దులుపుకొని పోయింది వాడి ప్రాణం లే నాకెందుకని చూస్తున్నారు తప్ప. కార్మికుల సంరక్షణ ఏమాత్రము బాగోలేదని బొబ్బిలి ఆర్డిఓ స్థాయి అధికారులే ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ వేసి పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని పలు సంఘాలు పలు గ్రామాల ప్రజలు ఏకరు పెడుతున్న పట్టించుకునే నాథుడు లేకపోవడం విడ్డూరంగ ఉందని అంటున్నారు.

## గురుకుల పాఠశాల అభివృద్ధిపై వైసిపి నేతలు తప్పుడు ప్రచారం

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్

**విజయవాడ,సెప్టెంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థలను రాజకీయాలకు వేదికగా మార్చడం అత్యంత దుర దృష్టకరమని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ వ్యాఖ్యానించారు.. మారికవలస గురుకుల రెసిడెన్షియల్ స్కూల్‌పై వైసీపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మారికవలస గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలను మరింత ఉన్నత స్థాయికి అప్‌గ్రేడ్ చేయడంతో పాటు జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, సెంటర్ ఫర్ ఎక్స్ లెన్స్ (Centre for ExcellenceĐCoE) ద్వారా ఐఐటి జెఇఇ, .నీట్, ఎయిమ్స్ వంటి ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. గిరిజన విద్యార్థులు కేవలం పాఠశాల విద్యకే పరిమితం కాకుండా, ఉన్నత విద్యలో దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో ప్రవేశం పొందే స్థాయికి ఎదగాలన్నదే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు.సెంటర్ ఫర్ ఎక్స్ లెన్స్ ఏర్పాటు చేస్తే తప్పేంటి?.. సెంటర్ ఫర్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుతో గిరిజన విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచి, వారికి నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ అందించి ।।గిరినిని, వినినిగి, తి।।లీలీ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడం ద్వారా గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యలో మరిన్ని అవకాశాలు లభిస్తాయని అన్నారు. మారికవలస రెసిడెన్షియల్ స్కూల్‌లో సెంటర్ ఫర్ ఎక్స్ లెన్స్ ఏర్పాటు చేయడం కోసం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మారికవలసకు చెందిన 445 మంది విద్యార్థులను ఇతర ప్రాంతాల్లోని పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటుంటే తప్పేంటని నరహరి ప్రసార్ ప్రశ్నించారు.

# గొల్లగుప్ప ఘటనపై సిఎం చంద్రబాబు సీరియస్

- బాధితులకు తక్షణమే మెరుగైన వైద్యసేవలందించండి
- మన్యానికి హుటాహుటిన ప్రత్యేక వైద్య బృందాలు
- ఫోరెన్సిక్ ల్యాబ్‌కు క్లోరోక్విన్ మాత్రల బ్యాచ్



భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చిన్నారులను పరామర్శించిన కలెక్టర్ దేనేష్ కుమార్, చింతూరు పి ఓ శుభం నొక్వాల్. 3.గొల్లగూప్పలో వైద్య బృందాలు.


**చింతూరు, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో క్లోరోక్విన్ మాత్రలు వికటించి ఒక విద్యార్థిని మృతి చెందగా 53 మంది అస్వస్థతకు గురైన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. ఘటనపై పూర్తి వివరాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి జరిగిన ఘటనపై ఆరా తియ్యటంతో పాటు మేరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్‌ను అదేసించారు. హుటాహుటిన ప్రత్యేక వైద్య బృందాలను మన్యం ప్రాంతానికి పంపించి, బాధితుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన వైద్య సహాయం అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్లోరోక్విన్ మాత్రల క్యాసి రిపోర్టులు, ఎక్స్పైరీ డేట్ సర్వసాధారణంగా ఉన్న ఆ మాత్రల బ్యాచ్‌ను ఫారెన్సిక్ ల్యాబ్‌కు పంపించి పరీక్షలు నిర్వహించనున్నారు. ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు గొల్లగుప్ప చేరుకొని గ్రామస్తులందరి రక్త నమూనాలను సేకరించి స్క్రీనింగ్ రిపోర్ట్లు తయారు చేస్తున్నారు. సోమవారం రాత్రి విషయం తెలిసిన వెంటనే చింతూరు ఐటిడిఎ పిఒ శుభం నొక్వాల్ అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు ఎఎస్ పి.హేమంత్‌తో కలిసి అర్ధరాత్రి సమయంలో లక్ష్మీ ్మపురం పిహెచ్‌సికి చేరుకొని అక్కడ వైద్యం పొందుతున్న వారందరికీ భద్రాచలం ఏరియా ఆసుపత్రి తరలించారు. అక్కడ నుండి భద్రాచలం చేరుకొని అక్కడ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి భాధితులకు మెరుగైన వైద్య సేవలు అందెలా చర్యలు చెపట్టారు. ముఖ్యమంత్రి అదేశాలతో రాత్రికి రాత్రి చింతూరు చేరుకున్న జిల్లా కలెక్టర్ దేనేష్ కుమార్ తెల్లవరెకల్లా చింతూరు ఐటిడిఎ పిఓతో కలిసి భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించి బాధితుల పరామర్శించారు. 'ఎవరు భయపడవద్దు ప్రభుత్వం అండగా ఉంద్ని అని వారిలో భరోసా కలిగించారు. మొత్తం గొల్లగుప్ప గ్రామములో 54 కుటుంబాల్లో 273 మంది ఉన్నారు. వారిలో 48 మంది పాఠశాల విద్యార్థులతో పాటు ఐదుగురు గ్రామస్తులతో కలిపి మొత్తం 53 మందిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒక విద్యార్థిని జామున మృతి చెందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్న 53 మంది పరిస్థితి నిలకడగా ఉంది. గ్రామంలో కూడా మరో 17 మంది వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. గొల్లగుప్ప గ్రామాన్ని నాలుగు ప్రత్యేక వైద్య బృందాలు సందర్శించి పరిస్థితి సమీక్షి స్తున్నాయి. కాకినాడ, ఏలూరు, విజయవాడ, రాజమండ్రికి చెందిన వైద్య బృందలతో పాటు ఎన్‌విబిడిసిపి (వెక్టర్ బర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం) జోనల్ జాయింట్ డైరెక్టర్ కె.అర్జున రావు, జిల్లా వైద్యధికారి సరిత, డిప్యూటీ డియం అండ్ హెచ్ఓ డాక్టర్ విశ్వ చైతన్య, సుమారు 20 మంది డాక్టర్‌ల బృందం గొల్లగుప్పలో పర్యటించారు. వైద్య ఆరోగ్యం శాఖ సిబ్బంది మొత్తం అక్కడే ఉన్నారు. పరిస్థితిని చక్కదిద్దటానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

# పవన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షల వెల్లువ

- పవర్‌స్టార్‌గా అభిమానుల గుండెల్లో చెరగని స్థానం సంపాదించారన్న చంద్రబాబు
- రాష్ట్ర పునర్నిర్మాణానికి పవన్ నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడిన ముఖ్యమంత్రి
- పవన్ కల్యాణ్‌ను దేవుడిచ్చిన అన్నయ్యగా అభివర్ణించిన మంత్రి నారా లోకేశ్

**విజయవాడ, సెప్టెంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కల్యాణ్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం వారు 'ఎక్స్' వేదికగా ప్రత్యేక పోస్టులు చేశారు. పవన్ కల్యాణ్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని చంద్రబాబు ఆకాంక్షించారు. "ప్రియ మిత్రుడు, జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు. పవర్‌స్టార్‌గా అభిమానుల గుండెల్లో మీరు సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నార్లు" అని చంద్రబాబు తన పోస్టులో పేర్కొన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు పవన్ నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన ప్రశంసించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గిరిజన గ్రామాలకు రహదారుల అనుసంధానం, పచ్చదనం పెంపు వంటి కార్యక్రమాలతో ఆయన కీలక సంస్కరణలు తీసుకువస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ "దేవుడిచ్చిన అన్నయ్య పవన్ కల్యాణ్ నిండు నూరేళ్ల ఆనంద ఆరోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాన్న" అని ట్వీట్ చేశారు. పలు సేవా కార్యక్రమాలతో అభిమానులు ఆయన పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమని లోకేశ్ పేర్కొన్నారు. మంత్రి దుర్గేష్ సైతం...జనసేనాని, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి దుర్గేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ జన్మదినం పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు చేస్తున్న జనసైనికులు, వీర మహిళలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**ప్రధాని మోడీ, ఎపి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పుట్టినరోజు శుభాకాంక్షలు** ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోడీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కల్యాణ్ ఎంతో ప్రజాదరణ పొందిన నాయకుడని ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం అందిస్తోన్న సుపరిపాలనను ముందుండి నడిపిస్తున్నారని ప్రశంసించారు. ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటూ సమాజ సేవలో నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. భగవంతుడు పవన్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. అడుగడుగునా సామాన్యుడి పక్షాన నిలుస్తూ, ప్రజా సమస్యలపై స్పందించే పవన్ కల్యాణ్ ప్రజా ప్రస్థానం అభినందనీయమని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రధాని మోడీ శుభాకాంక్షలపై పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రధాని చూపిన అభిమానం, అందిస్తోన్న ప్రోత్సాహం మరువలేనిదని సంతోషం వ్యక్తం చేసారు. ప్రధాని ప్రోత్సాహం మరింత నిబద్ధతతో సేవ చేసేందుకు కొత్త ఉత్సాహం నింపుతోందన్నారు. వికసిత్ భారత్ నిర్మాణం కోసం ప్రధాని నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన నాయకత్వం దేశానికే స్ఫూర్తిదాయకమని చెప్పారు. ప్రధాని మోడీ మార్గదర్శకత్వంలో ఎపి అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని పవన్ కల్యాణ్ ప్రకటించారు. పవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్ నజీర్ గవర్నర్ నజీర్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు పుట్టినరోజు



శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవచేయాలన్నారు. ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో పవన్ చూపిస్తున్న నిష్ఠ, నాయకత్వం ఎంతో ప్రేరణకు నిలుస్తున్నాయని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. భగవంతుడు పవన్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. అడుగడుగునా సామాన్యుడి పక్షాన నిలుస్తూ, ప్రజా సమస్యలపై స్పందించే పవన్ కల్యాణ్ ప్రజా ప్రస్థానం అభినందనీయమని అన్నారు.

**పవన్‌కు ఆయన భార్య అన్నా కొణిదెల ప్రత్యేకంగా శుభాకాంక్షలు**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, నటుడు పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన భార్య అన్నా కొణిదెల ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. పవన్ ఎంతో మంది హృదయాల్లో, ఆలోచనల్లో, ప్రార్థనల్లో ఉన్నారని పేర్కొన్నారు. భర్తతో కలిసి దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "ఈ రోజు నిన్ను సెలబ్రేట్ చేసుకుంటున్నాం. నువ్వు ఎంతోమంది హృదయాల్లో, ఆలోచనల్లో, ప్రార్థనల్లో ఉన్నావు. ఎంతోమంది జీవితాలను నువ్వు ప్రభావితం చేశావనడానికి ఇది నిదర్శనం. ఇతరులకు ఎంతో ఇచ్చావు. పుట్టినరోజు **శుభాకాంక్షలు" అంటూ అన్నా పోస్టు చేశారు.** అన్నా పంచుకున్న ఫొటోలో దంపతులిద్దరూ కిటికీ పక్కన కూర్చున్నారు. పవన్ పక్కనే అన్నా కూర్చొని ఆయన వైపు ఆప్యాయంగా చూస్తూ కనిపించారు. ఈ పోస్టు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది.పవన్ కల్యాణ్ 1996లో 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' చిత్రంతో సినీరంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత 'తొలిప్రేమ', 'తమ్ముడు', 'బద్రి', 'ఖుషి' వంటి వరుస విజయాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. జల్సా, గబ్బర్‌సింగ్, అత్తారింటికి దారేది, 'గోపాల గోపాల, భీమ్లా నాయక్ చిత్రాలతోనూ విజయాలు అందుకున్నారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. నటుడిగా ఆయనకు ప్రత్యేకమైన శైలి, మేనరిజమ్స్ ఉన్నాయి. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన ఆయనకు పుస్తకాలు చదవడం కూడా ఇష్టం అన్నారు.

## పవన్ కల్యాణ్ పేరుతో ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ సారథ్యంలో ఘనంగా ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పట్టణంలోని సన్నిధివీధిలోని రాఘవేంద్రస్వామి మఠంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా తిరుపతి శాసనసభ్యుడు (జనసేన) ఆరణి శ్రీనివాసులు, పవన్ బాలాజి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ పేరు ఒక నినాదం కాదని జనసైనికులకు స్ఫూర్తి అన్నారు. ఆయన ఆశయం ప్రజాసంక్షేమమే అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా ఆయన రాజకీయాల్లో మనుగడ సాగిస్తున్నారని శ్రీనివాసులు వివరించారు. పవన్ నాయకత్వం ప్రజలకు పార్టీ కార్యకర్తలకు భరోసా అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ హోమాలు నిర్వహించామని శ్రీనివాసులు వివరించారు.

## ఫ్లెక్సీ కడుతూ విద్యుదాఘాతంతో జనసైనికుడి మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీ కడుతు విద్యుదాఘాతానికి గురై ఓ యువ ఇంజనీరింగ్ పట్టభద్రుడు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లాలో చోటు చేసుకుంది. తోటి జనసైనికుడు ప్రాణాలు కోల్పోయిన ఈ విషాద ఘటన తెలుసుకున్న సేనాని పుట్టినరోజు వేడుకలలో విషాదఛాయలు అలుముకున్నాయి. అల్లవరం మండలం ఓడలరేవులో పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రాత్రి పవన్ కల్యాణ్ ఫ్లెక్సీ కడుతు ప్రమాదవశాత్తు విద్యుత్ఘం కిగురై జరిగిన ప్రమాదంలో జనసేన కార్యకర్త ప్రేమ్ కుమార్ ప్రాణాలు కోల్పోయారు. ఆ కుటుంబాన్ని పరామర్శించినవారు సైతం ప్రేమ్ కుమార్ కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని ఆవేదన చెందుతున్నారు.

## అమలాపురంలో విద్యుత్ షాక్‌తో జనసైనికుడి మృతిపై పవన్ కల్యాణ్ విచారం

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఫ్లెక్సీలు కడుతూ విద్యుత్ షాక్‌కు గురై ప్రేమ్‌కుమార్ మృతిచెందిన ఘటనపై ఉపముఖ్యమంత్రి స్పందిస్తూ.. యువకుడి మృతిపై ఆవేదన వ్యక్తం చేశారు. అమలాపురంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై జనసైనికుడు ప్రాణాలు కోల్పోవడం కలచివేసిందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యువకుడి కుటుంబానికి అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. జీవితం ఎంతో అమూల్యమైనదని పవన్ అన్నారు. ఉత్సవాల సందర్భంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే సమయంలో మన కోసం కుటుంబం ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ఎత్తైన ప్రదేశాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసే సమయంలో, ర్యాలీల్లో స్వీయ భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్ సూర్యప్రకాష్‌కు శుభాకాంక్షలు

**గరుగుబిల్లి, సెప్టెంబర్ 2ప్రభాతవార్త:** కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో సినీ విజ్ఞాన విశారద ఎస్ వి రామారావు 87వ పుట్టినరోజు సందర్భంగా తన తల్లిదండ్రులు చంద్రమోళీశ్వరరావు, కామేశ్వరమ్మ జ్ఞాపకార్థం నెలకొల్పిన జీవిత సాఫల్య పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ గడిచిన 35 సంవత్సరాలకు పైగా ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రంగంలో అందించిన విశిష్ట సేవలకు, అపార నైపుణ్యానికి, రోగుల పట్ల చూపిన అపూర్వమైన కరుణకు, అలాగే గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేసిన నిరంతర కృషికి గాను జీవిత సాఫల్య పురస్కారముకు ఎంపిక చేశారు. ఈనేపథ్యంలో డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కు జీవిత సాఫల్య పురస్కారమును తన నిస్వార్థ సేవాభావంతో వేలాది మంది జీవితాల్లో ఆశను నింపి, ఆరోగ్యాన్ని అందించిన మహోన్నత వైద్యునిగా డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ నిలిచారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈ అరుదైన గౌరవం డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కు దక్కడం రావుపల్లి గ్రామానికి ఎంతో గర్వకారణం. ఈఅద్భుతమైన, చిరస్మరణీయ విజయాన్ని సాధించిన డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ కు హృదయ పూర్వక అభినందనలు. భగవంతుడు ఆయనకు ఆయుం "రోగ్యాలు ప్రసాదిం చి, మరెన్నో సంవత్సరాలు మానవాళికి సేవ చేసే శక్తిని ఇవ్వాలని పలువురు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ప్రముఖ సిలికాన్ ఇండియా మ్యాగజైన్ భారత దేశంలోని టాప్ 10 ఇంటర్వెన్షనల్ ప్రముఖ కార్డియాలజిస్ట్ లలో గుర్తి పొందిన డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ రావు స్వగ్రామము పార్వతీ పురం మన్యం జి గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామం. తన స్వగ్రామమైన రావుపల్లిలో సామా మరియు సేవా కార్యక్రమాలను నిర్వహి స్తుంటారు. గ్రామంలో పలుమార్లు ప్ర వైద్య శిబిరాలను నిర్వహించి రావుపల్లి గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజ నిష్ణాతులైన వైద్యు లచే వైద్యసేవలందించి ప్రజల మన్నన లనుపొందారు.గ్రా నుంచి దాదాపు రెండు కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బి రహదారి కి ఇరువైప పచ్చదనం ఫరిడవిల్లెలా భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అయి నాటిన మొక్కలు పాడవ్వకుండా ఉండేలా సంరక్షించే బాధ్యతను స్వీక రించా పలువురు గ్రామస్తులను డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ రావు కోరిన మీదట పలువా ముందుకు వచ్చి మొక్కలను సంరక్షించే బాధ్యతను స్వీకరించారు. ఈనేపథ్యం మొక్కలను సంరకించే బాధ్యతను చేపట్టిన పలువురికి గ్రామంలో ప్రత్యేకసమా ఏర్పాటు చేసి ఘనంగా సత్కరిం చారు. అదే విధంగా ప్రముఖ కార్డియాల జిస్ట్ డా గుల్ల సూర్యప్రకాష్ రావును ప్రముఖ సిలికాన్ ఇండియా మ్యాగజైన్ భారత దేశంగా టాప్ 10 ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులలో ఒకరిగా గుర్తింపు ఇవ్వడం పట్ల ఉమ విజయనగరం పార్వతీపురం మన్యం జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మడా బాపూజీ నాయుడు, రావుపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బొండా మహేశ్వరరావు (మహేష్), మాజీ సర్పంచ్ గుల్ల కాశినాయుడు, గుల్ల అన్నపూర్ణ గుల్ల శంకర్రావు మాస్టారు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆట

### లండన్ స్క్వాష్ క్లాసిక్: ప్రీక్వార్టర్స్‌లోకి

# అనాహత్, రామిత్

**లండన్:** భారత ఆటగాళ్లు అనాహత్ సింగ్, రమిత్ టాండన్‌లు తమ లండన్ స్క్వాష్ క్లాసిక్ ప్రచారాన్ని విజయవంతంగా ప్రారంభించారు. పీఎస్ఏ గోల్డ్ టోర్నమెంట్‌లో వరుస గేమ్‌లలో విజయం సాధించి ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా, వీర్ చోత్రాని బుధవారం జరిగిన తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. మహిళల ప్రపంచ ర్యాంకింగ్‌లో 20వ స్థానంలో ఉన్న, ప్రస్తుత జూనియర్ ప్రపంచ ఛాంపియన్ అనాహత్ ఆధిపత్య ప్రదర్శన కనబరిచింది. ప్రపంచ ర్యాంకింగ్‌లో 30వ స్థానంలో ఉన్న ఈజిప్ట్ క్రీడాకారిణి మెట్వాలీని 11-3, 11-2 తేడాతో ఓడించడానికి ఆమెకు కేవలం 11 నిమిషాలు మాత్రమే పట్టింది. అనాహత్ ప్రారంభం నుండే ఆటపై పట్టు సాధించి, మెట్వాలీకి ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు.

మొతటి గేమ్‌ను వేగంగా గెలుచుకున్న అనాహత్ రెండో గేమ్‌లో కూడా అంతే ఆధిపత్యం ప్రదర్శించి తదుపరి రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఇక పురుషుల విభాగంలో





ప్రపంచ 42వ ర్యామిత్ టాండన్ కూడా ఒక్క గేమ్ కూడా కోల్పోకుండా ముందంజ వేశాడు. 20 నిముషాల పాటు జరిగిన తొలి రౌండ్ పోరులో ఖతార్ కు చెందిన అబ్దుల్లా అల్-తమీమిని 11-6, 11-7 తేడాతో ఓడించాడు. రెండు గేమ్‌లలోనూ ఆధిపత్యం కొనసాగించిన టాండన్, ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. అయితే, ప్రపంచ 38వ ర్యాంకర్ వీర్ చోత్రానీకి నిరాశ ఎదురైంది. హోరా హోరీగా జరిగిన స్ట్రెయిట్‌గేమ్ పోరులో స్విట్జర్లాండ్‌కు చెందిన యానిక్ విల్హెల్మీ చేతిలో అతను స్వల్పతేడాతో ఓడిపోయాడు. ప్రపంచ ర్యాంకింగ్‌లో 34వస్థానంలో ఉన్న విల్హెల్మి, రెండు గేమ్‌లను కూడా 11-9 అనే ఒకే విధమైన తేడాతో గెలుచుకుని, చోత్రాని కెరీర్‌కు అకాల ముగింపు పలికాడు.

## చైనా మాస్టర్స్‌లో శ్రీకాంత్ ముందంజ

**షెన్‌జెన్ (చైనా):** చైనా మాస్టర్స్ 2026లో భారత్ క్రీడాకారులు కిదాంబి శ్రీకాంత్ రౌండ్ 16కి చేరుకోగా, ఓటమితో లక్ష్యసేన్ టోర్నీ నుండి నిష్క్రమించాడు. ప్రపంచ మాజీ నంబర్ 1 కిదాంబి శ్రీకాంత్, బుధవారం చైనాలోని షెన్‌జెన్‌లో జరుగుతున్న టోర్నమెంట్ మొదటి రౌండ్‌లో ప్రపంచ నంబర్ 21 చి యు జెన్‌ను 21-16, 21-15 తేడాతో వరుస గేమ్‌లలో ఓడించి, బిడబ్ల్యూఎఫ్



వరల్డ్ టూర్‌లో తన మొదటి విజయాన్ని నమోదు చేసుకున్నాడు. ఇక భారత షట్లర్ లక్ష్యసేన్‌పై 21-14, 21-17 తేడాతో సునాయాసంగా స్ట్రెయిట్ గేమ్స్‌లో విజయం సాధించి విక్టర్ రెండో రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. మరోవైపు, భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ సత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు మలేషియాకు చెందిన ఆరిఫ్‌కాంగ్‌పై 21-11, 21-16 తేడాతో విజయం సాధించి తదుపరి రౌండ్‌కు దూసుకెళ్లారు. మహిళల సింగిల్స్‌లో, తన్వి శర్మ కూడా డెన్మార్క్‌కు చెందిన అమలీ షుల్జ్‌ను 21-16, 21-17 తేడాతో ఓడించి ఘన విజయంతో ప్రారంభించింది. అయితే, దేవికా సిహాగ్ బల్గేరియాకు చెందిన కలోయానా నల్బంటోవా చేతిలో 18-21, 15-21 తేడాతో ఓటమి పాలైంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో, భారత జంట ధ్రువ్ కపిల, తనిషా క్రాస్టోలు యువ థాయ్ జంట టోన్‌రుగ్ సేహెంగ్, టోన్‌కిడ్ సేహెంగ్‌లపై 21-8, 21-9 తేడాతో ఆధిపత్యం చెలాయించి విజయం సాధించారు. మరో మిక్స్‌డ్ డబుల్స్ జంట రుత్విక గద్దె, రోహన్ కపూర్‌లు చైనీస్ తైపీ జంట గువాన్ జున్ వు, లీ చియా సిన్‌ల చేతిలో 16-21, 18-21 తేడాతో ఓడిపోయి మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించారు.



### టెస్టు ర్యాంకింగ్స్‌లో..

# గిల్, బుమ్రాకు షాక్

### అత్యుత్తమ ర్యాంక్‌లో రిషబ్ పంత్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) తాజాగా విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. టీమిండియా ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వరుసగా రెండో వారం కూడా ఒక స్థానాన్ని కోల్పోయాడు. గత మూడు టెస్టు మ్యాచ్‌లకు దూరంగా ఉండటంతో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా మూడో స్థానానికి పడిపోయాడు. న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ బుమ్రాను అధిగమించి రెండో స్థానానికి చేరుకున్నాడు. ఇక శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్‌లో రాణించలేకపోయిన టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ర్యాంకింగ్స్‌లో ప్రతికూల ఫలితాన్ని ఎదుర్కొన్నాడు. సిరీస్‌లోని మూడు ఇన్నింగ్స్‌ల్లో కలిపి కేవలం 74 పరుగులు మాత్రమే సాధించడంతో గిల్ రెండు స్థానాలు దిగజారి తొమ్మిదో ర్యాంక్‌కు పడిపోయాడు. ప్రస్తుతం టెస్టు బ్యాటింగ్ విభాగంలో ఏడో స్థానంలో ఉన్న వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మాత్రమే భారత్ నుంచి అత్యుత్తమ ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. అలాగే పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్టులో ఇంగ్లాండ్ పేసర్ ఆలీ రాబిన్సన్ సంచలన బౌలింగ్‌తో ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడంతో బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నేరుగా ఐదో స్థానానికి చేరుకున్నాడు. భారత్‌పై టెస్టు విజయంలో కీలక పాత్ర పోషించిన శ్రీలంక ఆటగాడు సోనాల్ దినుషా బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 29 స్థానాలు ఎగబాకి 25వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. బ్యాటింగ్ విభాగంలో హ్యారీ బ్రూక్ నంబర్1 స్థానంలో కొనసాగుతుండగా, జో రూట్ ఒక స్థానం కోల్పోయి మూడో స్థానానికి పడిపోయాడు.

# రోహిత్ శర్మ ఎంట్రీ, హార్దిక్ ఔట్

### ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా తిలక్









**న్యూఢిల్లీ:** వచ్చే ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ జట్టు సత్తా చాటేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో కెప్టెన్సీ బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించేలా చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తిలక్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ జట్టు వరుస వైఫల్యాలతో ఇప్పటికే తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. హార్దిక్ పాండ్య సారథ్యంలో ఆ జట్టు ఘోరంగా వైఫల్యం చెందింది. అయితే, వచ్చే ఐపీఎల్ టోర్నీ నాటికి ముంబై ఇండియన్స్ జట్టును బలోపేతం చేసే దిశగా ఫ్రాంచైజీ చర్యలు చేపట్టింది.

కెప్టెన్‌గా కొత్తవారిని ఎంపిక చేసేందుకు ముంబయి కసరత్తు చేస్తోందని సమాచారం. ఈ క్రమంలో కెప్టెన్సీ బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించేలా చర్చలు జరుగుతున్నాయి. ఇదే సమయంలో జట్టు నాయకుడి రేస్‌లో తిలక్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆ బాధ్యతలను రోహిత్ శర్మ తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్త కెప్టెన్ ఎంపికలో రోహిత్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ఈ క్రమంలో అతను రెండు పేర్లను జట్టు యాజమాన్యంకు సూచించినట్లు సమాచారం. అందులో సీనియర్ ప్లేయర్ జస్ప్రీత్ బుమ్రా, యువ ఆటగాడు తిలక్ వర్మ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, బుమ్రా కంటే తిలక్ వర్మవైపు జట్టు యాజమాన్యం మొగ్గు చూపుతున్నట్లు వెల్లడైంది. జట్టు దీర్ఘకాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తిలక్ వర్మకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తేనే బాగుంటుందని రోహిత్ శర్మతో పాటు, జట్టు యాజమాన్యం సైతం భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతుంది. దీంతో రాబోయే ఐపీఎల్ టోర్నీలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ గా తిలక్ వర్మ బాధ్యతలు చేపట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరోవైపు హార్దిక్ పాండ్యా ట్రేడ్ విషయంలో ముంబై ఇండియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ తో చర్చలు జరిపడం విశేషం. ఆ చర్చల్లో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ను డీల్‌లో భాగంగా తీసుకునే ప్రతిపాదన వచ్చినట్లు తెలుస్తోంది. అయితే గ్రీన్ వర్క్‌లోడ్‌పై ఆందోళనల కారణంగా ముంబై ఆ ప్రతిపాదనపై ఆసక్తి చూపలేదని నివేదికలు పేర్కొంటున్నాయి. దీంతో హార్దిక్‌ను ట్రేడ్ చేయకుండా ఆటగాడిగా జట్టులో కొనసాగించి, కెప్టెన్సీ మరొకరికి అప్పగించాలని ముంబయి ఫ్రాంచైజీ భావిస్తున్నట్లు చర్చ సాగుతోంది.

### యుఎస్ ఓపెన్: రెండో రౌండ్‌కు

# కోకో గౌఫ్, మిర్రా ఆండ్రీవా



**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్‌లో కోకో గౌఫ్, మిర్రా ఆండ్రీవా రెండో రౌండ్‌కు చేరుకున్నారు. నాలుగో సీడ్ కోకో గాఫ్, పట్టుదల గల టర్కీ క్రీడాకారిణి జెనెప్ సోన్మెజ్‌పై 6-3, 6-4 తేడాతో సునాయాసంగా విజయం సాధించి, రెండో రౌండ్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుని తన యూఎస్ ఓపెన్ ప్రయాణాన్ని ప్రారంభించింది. తన ఎనిమిదవ యూఎస్ ఓపెన్ మెయిన్ డ్రాలో పోటీ పడుతున్న 22 ఏళ్ల అమెరికన్ క్రీడాకారిణి, అద్భుతమైన ఫామ్‌తో ఈ టోర్నమెంట్‌లోకి అగ్రశ్రేణి పోటీదారులలో ఒకరిగా ప్రవేశించింది. ఈ టోర్నమెంట్‌లో సోన్మెజ్‌పై గౌఫ్ అద్భుతంగా ప్రారంభించింది, తన తొలి సర్వీస్ గేమ్‌లోనే రెండు ఏస్‌లు, ఒక సర్వీస్ విన్నర్‌ను సాధించింది. ఆమె తన సర్వ్‌పై పట్టు నిలుపుకొని, 4-2 ఆధిక్యం కోసం ఒక బ్రేక్‌ను దక్కించుకుని, 32 నిమిషాల్లోనే మొదటి సెట్‌ను ముగించింది. ప్రపంచ ర్యాంకింగ్‌లో 53వ స్థానంలో ఉన్న సోన్మెజ్, రెండవ సెట్‌లో తన ఆటతీరును పెంచి, గౌఫ్ లయను దెబ్బతీయడానికి దూసుకెళ్లింది. ఆరంభంలోనే బ్రేక్ ఎదుర్కొన్న ఆమె, ఆ తర్వాత కోలుకుని మూడు బ్రేక్‌పాయింట్ అవకాశాలను సృష్టించుకుంది. అయితే, గౌఫ్ ఆ మూడింటినీ కాపాడుకుని, 16వ పాయింట్ వద్ద తన సర్వ్‌ను నిలబెట్టుకుంది. తిరిగి గౌఫ్ పుంజుకుని 4-3 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది మరియు తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుని విజయాన్ని పూర్తి చేసింది. అంతకుముందు, ఐదవ సీడ్ మిర్రా ఆండ్రీవా, ప్రపంచ నంబర్ 36 జానిస్ టెన్‌ను 6-2, 6-2 తేడాతో ఓడించి అద్భుతమైన ఆరంభాన్ని సాధించింది. 19 ఏళ్ల ఈ రష్యన్ క్రీడాకారిణి న్యూయార్క్‌లో వరుసగా నాలుగో ఏడాది కూడా రెండో రౌండ్‌కు చేరుకుంది.

వాణిజ్యం



### కృత్రిమ మేధ ఉద్యోగాలకు

# భారీ డిమాండ్


**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** భారత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంబంధిత ఉద్యోగాలకు డిమాండ్ పెరుగుతోంది. దీంతో ఈ రంగంలో పనిచేసే ఉద్యోగుల జీతాలు 2024 నుంచి 2026 మధ్య ఏకంగా 23 శాతం పెరిగాయి. అదే సమయంలో కొన్ని సంప్రదాయ టెక్నాలజీ ఉద్యోగాల్లో వేతనాలు తగ్గినట్లు ఉద్యోగాల వేదిక ఫౌండిట్ వెల్లడించింది. 2025లో ఎఐ ఉద్యోగాల జీతాలు యేడాది ప్రాతిపదికన 12 శాతం పెరిగాయి. ట్రాక్ చేసిన విభాగాల్లో ఇదే అత్యధిక వృద్ధి. కంప్యూటర్ అండ్ నెట్‌వర్క్ సెక్యూరిటీ, సెమీకండక్టర్లలో 9 శాతం చొప్పున వేతనాలు పెరిగాయి. మరోవైపు కంప్యూటర్ హార్డ్‌వేర్, ఈకామర్స్ రంగాల్లో జీతాలు తగ్గాయి. ఐటీ సర్వీసెస్‌లో మాత్రం పెద్దగా మార్పు కనిపించలేదు. ఎఐ రంగంలో 3 యేళ్ల అనుభవం ఉన్న ఉద్యోగులకు యేడాదికి రూ.8.87 లక్షల నుంచి రూ.15.41 లక్షల వరకు వేతనం లభిస్తోంది. 15 యేళ్లకు పైగా అనుభవం ఉన్నవారికి ఇది రూ.70.99 లక్షల నుంచి రూ.89.24 లక్షల వరకు చేరుతోంది. ప్రత్యేక నైపుణ్యాలు అవసరమైన కంపెనీలు, ఎఐ స్టార్టప్‌లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు ఎక్కువగా ఉండటంతో దేశంలో అత్యధిక జీతాలు అందించే మార్కెట్‌గా బెంగళూరు నిలిచింది. అక్కడ సీనియర్ ఎఐ నిపుణులకు రూ.61.70 లక్షల నుంచి రూ.91.25 లక్షల వరకు వేతనం లభిస్తోంది. ఢిల్లీ, ముంబైతో పోలిస్తే ఇది దాదాపు 10-15 శాతం ఎక్కువ. హైదరాబాద్ కూడా వేగంగా ఎదుగుతున్న మార్కెట్‌గా నివేదిక పేర్కొంది. సైబర్ సెక్యూరిటీలో సీనియర్ ఉద్యోగులకు రూ.97.81 లక్షల వరకు వేతనం లభిస్తోంది. ట్రాక్ చేసిన విభాగాల్లో ఇదే అత్యధిక వేతన పరిమితి. ఇదే సమయంలో ఐటీ, ఐటీ సర్వీసెస్‌లో 3 యేళ్ల అనుభవం ఉన్నవారి జీతాలు రూ.2.68 లక్షల నుంచి రూ.5.08 లక్షల వరకు ఉన్నాయి. 15 యేళ్లకు పైగా అనుభవం ఉన్నవారికి రూ.57.55 లక్షల నుంచి రూ.72.13 లక్షల వరకు లభిస్తున్నాయి. ఈ రెండు విభాగాల్లో గతేడాది జీతాలు 1శాతం తగ్గాయి.

## 0.5శాతానికి పెరిగిన కరెంటుఖాతా లోటు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** భారత్ కరెంట్ అకౌంట్ లోటు ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 4.2 బిలియన్ డాలర్లకు, అంటే జిడిపిలో 0.5 శాతానికి పెరిగింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఈలోటు 3.4 బిలియన్ డాలర్లు లేదా జిడిపిలో 0.4శాతంగా నమోదైంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన ప్రాథమిక బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ గణాంకాల్లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. కమోడిటీ వాణిజ్యలోటు భారీగా పెరగడమే క్యాడ్ విస్తరణకు ప్రధాన కారణంగా నిలిచింది. సేవల రంగం నుంచి పెరిగిన నికర ఆదాయం, వ్యక్తిగత నగదు బదిలీలు పెరిగినప్పటికీ పెరిగిన వాణిజ్య లోటును పూర్తిగా భర్తీ చేయలేకపోయాయి. తొలి త్రైమాసికంలో భారత్ వస్తు వాణిజ్య లోటు 86.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. గత యేడాది ఇదే కాలంలో ఇది 68.9 బిలియన్ డాలర్లుగాఉంది. ఈ త్రైమాసికంలో వస్తు ఎగుమతులు 112.7 బిలియన్ డాలర్ల నుంచి 132 బిలియన్ డాలర్లకు పెరిగాయి. అదే సమయంలో దిగుమతులు 181.6 బిలియన్ డాలర్ల నుంచి 218 బిలియన్ డాలర్లకు చేరాయి. వాణిజ్య లోటులో ప్రధాన భాగమైన పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ లోటుకూడా 32.2 బిలియన్ డాలర్ల నుంచి 37.6 బిలియన్ డాలర్లకు పెరిగింది. వాణిజ్య లోటు పెరుగుదలకు సేవల రంగం నుంచి వచ్చిన నికర ఆదాయం కొంతవరకు అడ్డుకట్ట వేసింది. నికర సేవల ఆదాయం గత యేడాది తొలి త్రైమాసికంలోని 47.9 బిలియన్ డాలర్ల నుంచి 51.6 బిలియన్ డాలర్లకు పెరిగింది. సేవల ఎగుమతులు 97.4 బిలియన్ డాలర్ల నుంచి 106.2 బిలియన్ డాలర్లకు, దిగుమతులు 49.5 బిలియన్ డాలర్ల నుంచి 54.6 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

# స్టాక్ మార్కెట్లపై యుద్ధమేఘాలు



## సెన్సెక్స్, నిఫ్టీల్లో అమ్మకాల జోరు

**ముంబయి, సెప్టెంబరు 2:** పశ్చిమాసియాలో ముదిరిన యుద్ధ మేఘాలు భారత స్టాక్ మార్కెట్లను కుదిపేశాయి. అమెరికా, ఇరాన్ మధ్య రాజుకున్న దాడుల విలయం దెబ్బకు బుధవారం దేశీయ సూచీలు భారీ పతనాన్ని చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు భయపెట్టే స్థాయిలో పెరగడంతో ఇన్వెస్టర్లు భారీగా అమ్మకాలకు ఒడిగట్టారు. బిఎస్ఇ సెన్సెక్స్ 373.90 పాయింట్లు క్షీణించి 76,570.35 పాయింట్లవద్ద స్థిరపడితే నిఫ్టీ 50 సూచీ కూడా141.35 పాయింట్లు క్షీణించి 23,914,45 పాయింట్లవద్ద ట్రేడింగ్ ముగించింది. మూడు సెషన్లలో సెన్సెక్స్ 0.90శాతం, నిఫ్టీ 1.08శాతం క్షీణించాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.55శాం, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా 0.51శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో 1914 షేర్లు లాభపడితే 2428 షేర్లు క్షీణించగా 242 షేర్లు స్థిరంగా కొనసాగాయి. బ్రెంట్‌ముడిచమురు అక్టోబరు సెటిల్‌మెంట్‌ధర 22 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 94.87 డాలర్లుగా కొనసాగితే విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్ రూపాయి 95.97వద్ద స్థిరపడింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ధరలు 0.89శాతం పెరిగి రూ.1,50,378కి చేరాయి.

అమెరికా జరిపిన వైమానిక దాడులకు ప్రతిగా ఇరాన్ విరుచుకుపడటంతో అంతర్జాతీయ చమురు మార్కెట్ భగ్గుమంది. బ్రెంట్ క్రూడ్ ధర ఏకంగా 5 శాతం వరకు ఎగబాకి బ్యారెల్‌కు 95.4 నుండి 96 డాలర్ల స్థాయికి చేరింది. చమురు అవసరాల కోసం విదేశాలపైనే ఎక్కువగా ఆధారపడే మన భారతదేశానికి ఇది కోలుకోలేని దెబ్బ. చమురు ధరలు పెరిగితే దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతో పాటు, దిగుమతి బిల్లులు భారం కావడం ఖాయం. ఆసియా వ్యాప్తంగా ఉన్న ప్రధాన స్టాక్ మార్కెట్లు అన్నీ నష్టాల బాటపట్టాయి. సౌత్ కొరియా కోస్పి ఏకంగా 3 శాతానికి పైగా పడిపోగా, జపాన్ నిక్కీ కూడా అదే బాటలో పతనమైంది. అటు అమెరికాలోని వాల్ స్ట్రీట్ మార్కెట్లు, యూఎస్ 10 ఇయర్స్ బాండ్ రాబడులు 4.79 శాతానికి చేరుకోవడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. అమెరికాలో వడ్డీ రేట్లు మళ్లీ పెరిగే అవకాశం ఉందన్న సంకేతాలతో విదేశీ ఇన్వెస్టర్లు భారత మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వెనక్కి తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. చమురు ధరల ధాటికి పెట్రోలియం, పెయింట్స్, టైర్, విమానయాన రంగానికి చెందిన కంపెనీల షేర్లు విపరీతంగా నష్టపోయాయి.

హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఒసి వంటి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు సీయట్, జేకే టైర్, ఎంఆర్‌ఎఫ్ వంటి టైర్ తయారీదారులు, పెయింట్ రంగంలో ఏషియన్ పెయింట్స్, విమానయాన దిగ్గజం ఇండిగో షేర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ పతనంలోనూ ప్రభుత్వ రంగ దిగ్గజం కోల్ ఇండియా మెరుపులు మెరిపించింది. ఆగస్టు నెలలో బొగ్గు సరఫరా 5.5 శాతం పెరిగిందన్న వార్తలతో పాటు, తన అనుబంధ సంస్థ ఐపీఓ ప్రతిపాదనల కారణంగా కోల్ ఇండియా షేరు ఏకంగా 3.6 శాతం లాభంతో ముగిసింది.

### ఐసిఐసిఐ బ్యాంక్‌కు

# విదేశీ డిపాజిట్లలో ర్యాలీ


### బైరేటింగ్ ఇచ్చిన యుబిఎస్, సిటీ సంస్థలు



**ముంబయి,సెప్టెంబరు 2:** ప్రైవేట్ రంగ ప్రముఖ బ్యాంక్ ఐసిఐసిఐ బ్యాంక్ విదేశీ డిపాజిట్ల ద్వారా గతనెలాఖరునాటి మొత్తం 17.88 బిలియన్ డాలర్లు సమీకరించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ప్రకటించిన రాయితీ స్వాప్ సదుపాయం ముగిసిన తేదీ కూడా ఆగస్టు 31నే కావడం గమనార్హం. ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో దేశ బాహ్య రంగాన్ని బలోపేతం చేయడం, విదేశీ మారక ద్రవ్య లభ్యతను పెంచడం కోసం ఆర్‌బిఐ జూన్‌లో ఈ సదుపాయాన్ని ప్రకటించింది.ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం ఆగస్టు 21 నాటికి దేశంలోని బ్యాంకులు ఎఫ్‌సిఎన్‌ఆర్(బీ) డిపాజిట్ల రూపంలో 65.40 బిలియన్ డాలర్లు సమీకరించాయి.ఐసిఐసిఐ బ్యాంక్‌పై బ్రోకరేజీల విశ్వాసంఎఫ్‌సీఎన్‌ఆర్(బి) డిపాజిట్ల సమీకరణలో ఐసిఐసిఐ బ్యాంక్ అంచనాలను మించి రాణించడంతో అంతర్జాతీయ బ్రోకరేజీ సంస్థలు యుబిఎస్, సిటీ బ్యాంక్‌పై సానుకూలంగా ఉన్నాయి. ఇరు సంస్థలు ఐసిఐసిఐ బ్యాంక్‌కు బై రేటింగ్ కొనసాగించాయి. యుబిఎస్ షేర్‌కు రూ.1,800, సిటీ రూ.1,770 టార్గెట్ ధరను నిర్ణయించాయి.బ్యాంక్ 17.88 బిలియన్ డాలర్ల ఎఫ్‌సీఎన్‌ఆర్(బి) డిపాజిట్లను సమీకరించడం అంచనాలకు మించి ఉందని యుబిఎస్, సిటీ పేర్కొన్నాయి. ఈ భారీ సమీకరణతో ఐసిఐసిఐ బ్యాంక్ బ్యాలెన్స్‌షీట్‌ను గణనీయంగా విస్తరించుకునే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాయి. సిటీ అంచనా ప్రకారం ఈ డిపాజిట్ల ర్యాలీవల్ల 2027 ఆర్థిక సంవత్సరంలో నికర వడ్డీ ఆదాయం, ప్రీ ప్రొవిజన్ ఆపరేటింగ్ ప్రాఫిట్‌లు 2.53 శాతం వరకు పెరిగే అవకాశం ఉంది. రానున్న రెండు త్రైమాసికాల్లో బ్యాంక్ మొత్తం నికరవడ్డీమార్జిన్ 10-20 బేసిస్ పాయింట్లు తగ్గే అవకాశం ఉందని సిటీ పేర్కొంది. ఈమార్జిన్ తగ్గుదల బ్యాంక్ వేగవంతమైన వృద్ధికి సంబంధించిన వ్యూహాత్మక పరిణామమేనని యూబీఎస్, సిటీ అభిప్రాయపడ్డాయి. భవిష్యత్తులో సేకరించిన నిధులను ఎంత వేగంగా రుణాలుగా మళ్లిస్తారు, తక్కువ వ్యయంతో లభించిన డిపాజిట్లను ఎంత సమర్థవంతంగా వినియోగిస్తారు అన్నదానిపైనే మార్జిన్ల పునరుద్ధరణ ఆధారపడి ఉంటుందని పేర్కొన్నాయి.

### భారత్‌లో మూడురెట్లు పెరిగిన

# యుఎస్ పెట్టుబడులు



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 2:** భారతీయ సెక్యూరిటీల్లో అమెరికా పెట్టుబడులు గత పదేళ్లలో మూడురెట్లకు పైగా పెరిగింది.2015లో 130బిలియన్ డాలర్లుగా ఉన్న అమెరికా పెట్టుబడుల విలువ 2025 నాటికి 390 బిలియన్ డాలర్లకు చేరినట్లు అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ విడుదల చేసిన డేటా స్పష్టంచేస్తోంది. అమెరికా పెట్టుబడిదారులకు గణనీయమైన పోర్ట్‌ఫోలియో ఎక్స్‌పోజర్ ఉన్న 30 దేశాల జాబితాలో భారత్ 12వ స్థానంలో నిలిచింది. అమెరికా పెట్టుబడులు అత్యధికంగా కేమన్ దీవుల్లో ఉన్నాయి. అక్కడ అమెరికా పెట్టుబడుల విలువ 3.073 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. ఆ తర్వాత బ్రిటన్‌లో 2.007 ట్రిలియన్ డాలర్లు, కెనడాలో 1.886 ట్రిలియన్ డాలర్లు, జపాన్‌లో 1.483 ట్రిలియన్ డాలర్లు, ఐర్లాండ్‌లో 1.182 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు ఉన్నాయి.2025 చివరి నాటికి విదేశీ సెక్యూరిటీల్లో అమెరికా పోర్ట్‌ఫోలియో పెట్టుబడులపై నిర్వహించిన వార్షిక సర్వే ప్రాథమిక గణాంకాలను విడుదల చేశారు. ఈ సర్వేను అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్, ఫెడరల్ రిజర్వ్ సిస్టమ్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సంయుక్తంగా నిర్వహించాయి. 2025 చివరి నాటికి విదేశీ సెక్యూరిటీల్లో అమెరికా పెట్టుబడుల మొత్తం విలువ సుమారు 19.3 ట్రిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇందులో 15.3 ట్రిలియన్ డాలర్లు విదేశీ ఈక్విటీల్లో, 3.6 ట్రిలియన్ డాలర్లు దీర్ఘకాలిక రుణ సెక్యూరిటీల్లో, 0.4 ట్రిలియన్ డాలర్లు స్వల్పకాలిక రుణ సెక్యూరిటీల్లో ఉన్నాయి. భారతీయ ఈక్విటీల్లో అమెరికా పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల విలువ 2025 చివరి నాటికి 380 బిలియన్ డాలర్లుగా ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం.
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
రాజమహేంద్రవరం | గురువారం 03 సెప్టెంబర్ 2026 | I

# సత్యదేవుని దర్శించిన మంత్రి కొలుసు పార్థసారథి..



**అన్నవరం ఆగస్టు 2 (ప్రభాతవార్త)** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మరియు గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్ధసారథి. బుధవారం ఉదయం స్వామి వారి దర్శనార్థం ఆలయానికి చేరుకున్న మంత్రి వర్యులకు దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్,ఈవో ఎన్. చక్రధర రావు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని వేద పండితులచే ఆశీర్వచనం గావించి ప్రసాదాన్ని స్వీకరించారు. మంత్రి వెంట దేవస్థానం అధికారులు,ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



# యువత కదిలింది.. పిఠాపురందద్దరిల్లింది!

- **"జై కొట్టు" తో జనసేన యువజన జోష్.. వేలాది బైకులతో భారీ ర్యాలీ**
- **'జై జనసేన' నినాదాలతో మారుమోగిన పురవీధులు.. పవన్ జన్మదిన వేడుకల్లో రెట్టించిన ఉత్సాహం**

**పిఠాపురం, సెప్టెంబర్ 2 ( ప్రభాతవార్త )** యువత కదిలింది.. జనసేన జెండా రెపరెపలాడింది.. వేలాది బైకుల ర్యాలీతో పిఠాపురందద్దరిల్లింది. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంవేదికగా జనసేన యువజన విభాగం 'జై కొట్టు' ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఆర్ఆర్బీ హెచ్ ఆర్ కళాశాల



క్రీడా మైదానంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. యువజన విభాగం ఆవిష్కరణతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరిసింది. జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా 'జై కొట్టు' యువజన విభాగాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో యువత, జనసైనికులు, జనసేన నాయకులు తరలివచ్చారు. బైకులపై జనసేన జెండాలు పట్టుకుని యువత నిర్వహించిన భారీ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ర్యాలీ సాగినంతసేపూ 'జై జనసేన', 'జై పవన్‌కల్యాణ్' నినాదాలతో పిఠాపురం పురవీధులు మారుమోగాయి.

**ప్రత్యేక గీతంతో మరింత జోష్**

యువతను ఉర్రూతలూగించేలా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని కార్యక్రమంలో ఆవిష్కరించారు. గీతం వినిపించగానే యువత ఉత్సాహంతో కేరింతలు కొట్టింది. జైకోట్టు ఆవిష్కరణకు ఈ ప్రత్యేక గీతం మరింత జోష్‌ను తీసుకొచ్చింది. పార్టీ కార్యక్రమాల్లో యువతను చైతన్యపరచడంతో పాటు క్షేత్రస్థాయిలో జనసేన బలోపేతానికి యువజన విభాగం కీలకంగా పనిచేయాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

**పవన్ జన్మదిన వేడుకలు ఘనం**

ఇదే వేదికపై పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. నాదెండ్ల మనోహర్ కేక్ కట్ చేసి కార్యకర్తలు, యువతతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. దీంతో కార్యక్రమ ప్రాంగణంలో సందడి నెలకొంది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పిఠాపురంఅంతా జనసేన జెండాలతో కళకళలాడింది.

**యువతే బలం.. యువజన విభాగమే వేదిక**

పిఠాపురంకేంద్రంగా 'జైకొట్టు,' ఆవిష్కరణజరగడం జనసేన యువతలో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. పార్టీకి యువతే ప్రధాన బలమని,




ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేస్తూ జనసేన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం ఆద్యంతం నినాదాలు, బైక్ ర్యాలీ, ప్రత్యేక గీతాలతో పిఠాపురంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తలాటం సత్య, ఫైవ్ మాన్ కమిటీ సభ్యుడు ఒధూరి కిషోర్, పిఠాపురం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్తపల్లి పద్మ బుజ్జి , పిఠాపురం మండల పార్టీ అధ్యక్షుడు వెన్న జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



# క్లోరోక్విన్ బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి.

**మృతురాలికుటుంబానికి అండగా ఉంటాం. రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి.**



**ఎటపాక సెప్టెంబర్ 2 ప్రభాత వార్త.** రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి బుధవారం భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గొల్ల గుప్ప బాధితులను పరామర్శించారు గుల్లగుప్పలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. వైద్యసేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేసిన సహించేది లేదని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. ఎటపాక మండలం విస్సాపురం పంచాయతీలోని గుల్లగుప్ప గ్రామంలో ఆమె బుధవారం మండల పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్యతో కలిసి ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె ఇటీవల మలేరియాతో చనిపోయిన విద్యార్థిని మడవి జమున (7) మృతిపై ఆరా తీశారు. మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వెంటనే కలెక్టర్ తో మాట్లాడిన ఆమె మృతురాలి కుటుంబానికి సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. బాధితులకు భరోసాగా కూటమి అండగా ఉంటుందని ఆమే అన్నారు.వైద్య సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి ఆమే అన్నారు. గుల్లగుప్ప గ్రామంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. పారిశుద్యం మంచిగా ఉండేలా చూడాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని సేవించాలని గ్రామస్తులకు సూచించారు. ఎలాంటి చిన్నపాటి అనారోగ్య సమస్య ఉన్న వైద్య సిబ్బందితో వైద్య సేవలు పొందాలని అక్కడ మీకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తనతో చెప్పాలని సూచించారు. గ్రామంలో పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందిస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో బ్లీచింగ్ చల్లాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్, కూనవరం మండల పార్టీ అధ్యక్షులు ఎడవల్లి భాస్కర రావు, ఎటపాక మండల పరిషత్ ఉపాధ్యక్షులు దొంతు మంగేశ్వర రావు, క్లస్టర్ ఇంచార్జ్ వల్లభనేని చందు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి మధు బాబు, తెలుగు యువత అధ్యక్షులు పాటి సంపత్, ఐటీడీపి అధ్యక్షులు బాచినేని శ్రీకాంత్,నలజాల శ్రీకాంత్, ఎంపీటీసీ పాయం దేవి, మాజీ ఎంపీపీ శ్యామల, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పుట్టి రమేష్, గార్లపాటి శ్రీనివాస్ , తెలుగు యువత మహిళా అధ్యక్ష రాలు లక్ష్మీరూప, చేకూరి కృష్ణయ్య, చేకూరి సత్య నారాయణ, గుమ్మడి నరసింహ రావు, నలజాల మధు, బానోతు అశోక్, యూనిట్ ఇంచార్జి పాలడుగు నవీన్, గట్టి ప్రసాద్, గార్లపాటి శేఖర్ అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై బీఆర్‌సీ పాయింట్ పర్సన్స్‌కు శిక్షణ

**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త**మారేడుబాక పంచాయితీ ఉర్లాకులపాడు గ్రామంలో మణి ప్రకృతి వ్యవసాయ వనరుల నోడల్ బి. ఆర్. సి జిల్లా స్థాయి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో మండల స్థాయి బీఆర్‌సీ పాయింట్ పర్సన్స్‌కు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రైతుల్లో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచి,



గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించడమే లక్ష్యంగా శిక్షణ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయ ఉద్దేశాలు, ఎల్‌నినో ప్రభావం, పోలవరం జిల్లా పరిస్థితులు, తొమ్మిది సార్వత్రిక సూత్రాలు, పీఎండీఎస్ విత్తన రకాలు--వాటి ఉపయోగాలు, ప్రకృతి వ్యవసాయ ఇన్‌పుట్స్ తయారీ, వాటి ఉపయోగాలు, వివిధ నమూనాలు, రికార్డుల నిర్వహణ, విత్తన బ్యాంకుల ఏర్పాటు--నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీపీఎం రాబిన్ సుదర్శన్, శిక్షకులు రత్నరాజు, రామస్వామి, సీతయ్య, పద్మజ, అప్పలరాజు, జీవీకే అబ్బాయితో పాటు మండల స్థాయి బీఆర్‌సీ పాయింట్ పర్సన్స్ పాల్గొన్నారు.

## పిఠాపురానికి భారీ బైక్ ర్యాలీగా తరలివెళ్లిన జనసైనికులు

**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త):** జనసేన పార్టీ అధ్యక్షుడు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జన్మదినోత్సవ వేడుకలు పిఠాపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాకినాడ నుంచి జనసైనికులు భారీగా తరలివెళ్లారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ నివాసం వద్ద నుంచి జనసైనికులు భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ



గా బయలుదేరారు. కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, కుడా చైర్మన్ తలాటం సత్య నేతృత్వంలోనూ పలువురు కార్యకర్తలు ర్యాలీ గా పిఠాపురం చేరుకున్నారు. కాకినాడ--పిఠాపురం ప్రధాన రహదారి వెంట పవన్ కళ్యాణ్ చిత్రాలతో ఏర్పాటు చేసిన బ్యానర్లు, ఫ్లెక్సీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పిఠాపురంలోని ఆర్ఆర్బీహెచ్ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర యువజన సంఘం ఏర్పాటును ప్రకటించి, లోగోను ఆవిష్కరించారు. యువతకు అన్ని రంగాల్లో మరింత భాగస్వామ్యం కల్పించడమే లక్ష్యమని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వేడుకలకు హాజరైన జనసైనికులకు మంత్రి మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కుడా చైర్మన్ తలాటం సత్య అధిక సంఖ్యలో జనసేన పార్టీ వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్....

## వైసీపీ నేత కుంచే రమణారావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,సెప్టెంబరు2,ప్రభాతవార్త.** దివంగత నేత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, డా. వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా అమలాపురం హైస్కూల్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. అమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుంచే రమణారావు మాట్లాడుతూ.. "వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన అమలు చేసిన పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయి. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో కోట్లాది కుటుంబాలకు



వైఎస్సార్ అండగా నిలిచారు. ప్రజల కోసం నిరంతరం ఆలోచించిన మహానేతగా వైఎస్సార్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు" అని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేగిరాజు సాయిరాజు, సుదా గణపతి, మెండి రమేష్, ఉండ్రు రమేష్, పందిరి సుబ్బరాజు, పరమట రాజశేఖర్, నేరేడుమెల్లి శ్రీనివాసరావు, ఎం. గణేష్, మణికంఠ, వి. రమేష్ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు.

# పి. మల్లవరంలో ప్రసాద్ డాక్టర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**రక్తదానం- ప్రాణదానం. అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్, రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై. డి. రామారావు.**

**తాళ్లరేవు, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):** ప్రమాద సమయాలలో రక్తదానం ప్రాణదానంతో సమానమని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధూర్, రెడ్ క్రాస్ ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ స్టార్ పవన్ కళ్యాణ్, హీరో చిరంజీవి పుట్టినరోజులను పురస్కరించుకుని తాళ్లరేవు మండలం పి మల్లవరంలో జన సైనికుడు, గ్రామీణ వైద్యులు వి ఆర్ ఎన్ బి ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక డిజిపి కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన మెగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినాల సందర్భంగా ప్రసాద్ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలు ఎంతో స్ఫూర్తి నింపుతాయన్నారు. ముఖ్యంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తం ఇవ్వడానికి రెడ్ క్రాస్ సంస్థకు ఈ సేకరించిన రక్తాన్ని అందజేయడం అభినందనీయమన్నారు. ఈ రక్తదాన శిబిరంలో రక్తం అందజేసిన మెడికల్ రిప్రజెంటేటివ్స్, జనసైనికులు, మెగా అభిమానులను ఆయన ఈ సందర్భంగా






అభినందించారు. యువత స్వార్ధాన్ని వీడి సేవాభావంతో మెలగాలని సూచించారు. ఈ శిబిరం ఉదయం భాగాన్ని ముమ్మిడివరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఓగూరి భాగ్యశ్రీ ప్రారంభించారు. మధ్యాహ్నం బాగాన్ని రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు ప్రారంభించి మాట్లాడారు. తల సేమియా వ్యాధిగ్రస్తులకు రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ చేస్తున్న సేవకు డాక్టర్ ప్రసాద్ గత 17 ఏళ్లుగా చేయూతనందివ్వడం మరువలేమన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు దుర్గరాజు ఆధ్వర్యంలో దాతల నుండి 90 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. రక్తం అందజేసిన దాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గుద్దటి జమ్మి, ముమ్మిడివరం ఆసుపత్రి డైరెక్టర్ బద్రి రమ, వీర మహిళలు లంకలపల్లి రాణి, వెంటపల్లి సత్యవతి, వివిధ మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు అత్తిలి బాబురావు, మద్దింశెట్టి పురుషోత్తం, దూడల స్వామి, తాళ్ళరేవు సొసైటీ అధ్యక్షులు విళ్లవీర, నీటి సంఘం అధ్యక్షుడు ధూళిపూడి గోపి, చెల్లి అశోక్, జన సైనికులు సలాది రాజా, సూరంపూడి కుమార్, అబ్బిరెడ్డి భాగ్యవ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ ఉత్సవాల నిర్వహణపై జిల్లా ఎస్పీ సమీక్ష



**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 2( ప్రభాతవార్త):** కాకినాడ జిల్లాలో గణేశ్ ఉత్సవాల నిర్వహణపై జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీసు, వివిధ శాఖల అధికారులు, ఆంధ్రప్రదేశ్ గణేశ్ ఉత్సవ సమితి సభ్యులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ్ మండపాల వద్ద భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన ఘాట్ల వద్ద క్రేన్‌ల ఏర్పాటు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. మండపాల వద్ద డీజేలు, అధిక శబ్దం, అసభ్యకర పాటలు, నృత్యాలకు తావులేకుండా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని సమితి సభ్యులు తెలిపారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గణేశ్ ఉత్సవ సమితి రాష్ట్ర సభ్యుడు కె. అప్పాజీ, కాకినాడ జిల్లా అధ్యక్షుడు బి. సీతపతిరావు, జిల్లా కార్యదర్శి తుమ్మలపల్లి నారాయణరావు, వైస్ ప్రెసిడెంట్లు ఏ.ఎన్.ఎస్. మూర్తి, శ్రీధర్, జాయింట్ సెక్రటరీ జి.వి.ఎస్. ప్రసాద్ పాల్గొన్నారు.


# వైఎస్సార్‌కు ఘన నివాళి

**రామచంద్రపురం, సెప్టెంబర్ 02 (ప్రభాత వార్త):** దివంగత ముఖ్యమంత్రి, మహానేత డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని రామచంద్రపురంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా



నివాళులర్పించారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్, మాజీ రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ పాల్గొని వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రకటన**



[illegible]

రంకిరెడ్డి సత్యనారాయణ
వెంకన్న, డోర్‌నెం.2-17
[illegible]-533216 అమలాపురం మండలం
డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

# మన్యానికి హుటాహుటిన ప్రత్యేక వైద్య బృందాలు

**ఫోరెన్సిక్ ల్యాబ్‌కు క్లోరోక్విన్ మాత్రల బ్యాచ్.**

**చింతూరు సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో క్లోరోక్విన్ మాత్రలు వికటించి ఒక విద్యార్థిని మృతి చెందగా 53 మంది అస్వస్థతకు గురైన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. ఘటనపై పూర్తి వివరాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం రాత్రి జరిగిన ఘటనపై ఆరా తియ్యటంతో పాటు మేరుగైన వైద్య





సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ను అదేసించారు హుటాహుటిన ప్రత్యేక వైద్య బృందాలను మన్యం ప్రాంతానికి పంపించి, బాధితుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన వైద్య సహాయం అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్లోరోక్విన్ మాత్రల క్యాసి రిపోర్టులు, ఎక్స్పైరీ డేట్ సర్వసాధారణంగా ఉన్న ఆ మాత్రల యొక్క బ్యాచ్ ను ఫొరెన్సిక్ ల్యాబ్ కు పంపించి పరీక్షలు నిర్వహించనున్నారు. ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు గొల్లగుప్ప చేరుకొని గ్రామస్తులందరి రక్త నమూనాలను సేకరించి స్క్రీనింగ్ రిపోర్ట్స్ తయారు చేస్తున్నారు. సోమవారం రాత్రి విషయం తెలిసిన వెంటనే చింతూరు ఐ.టీ. డి.ఏ. పి.ఓ. శుభం నొక్వాల్ అధికారులను అప్రమత్తం చేయటంతో పాటు ఏ ఎస్ పి. హేమంత్ తో కలిసి అర్ధరాత్రి సమయంలో లక్ష్మీపురం పి. హెచ్. సి.కి చేరుకొని అక్కడ వైద్యం పొందుతున్న వారందరికీ భద్రాచలం ఏరియా ఆసుపత్రి తరలించారు. అక్కడనుండి భద్రాచలం చేరుకొని అక్కడ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి భాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చెపట్టారు. ముఖ్యమంత్రి అదేశాలతో రాత్రికి రాత్రి చింతూరు చేరుకున్న జిల్లా కలెక్టర్ దేవేష్ కుమార్ తెల్లవరెకల్లా చింతూరు ఐ. టీ. డి. ఏ. పి. ఓ తో కలిసి భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించి బాధితుల పరామర్శించారు. ఎవరు భయపడవద్దు ప్రభుత్వం అండగా ఉంది అని వారిలో భరోసా కలిగించారు.మొత్తం గొల్లగుప్ప గ్రామములో 54 కుటుంభాల్లో 273 మంది ఉన్నారు. వారిలో 48 మంది పాఠశాల విద్యార్థులతో పాటు 5 గ్రామస్తులతో కలిపి మొత్తం 54 మందిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.వారిలో ఒక విద్యార్థిని జామున మృతి చెందిన విషయం తెలిసిందే.ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్న 53 మంది పరిస్థితి నిలకడగా ఉంది.గ్రామంలో కూడా మరో 17 మంది వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. గొల్లగుప్ప గ్రామాన్ని నాలుగు ప్రత్యేక వైద్య బృందాలు సందర్శించి పరిస్థితి సమీక్షిస్తున్నాయి. కాకినాడ, ఏలూరు, విజయవాడ, రాజమండ్రి కి చెందిన వైద్య బృందలతో పాటు ఎన్. వి. బి. డి. సి. పి (వెక్టర్ బర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం ) జోనల్ జాయింట్ డైరెక్టర్ కె. అర్జున రావు, జిల్లా వైద్యధికారి సరిత, డిప్యూటీ డి యం అండ్ హెచ్ ఓ డాక్టర్ విశ్వ చైతన్య, సుమారు 20 మంది డాక్టర్ ల బృందం గొల్లగుప్పలో పర్యటించారు. వైద్య ఆరోగ్యం శాఖ సిబ్బంది మొత్తం అక్కడే ఉన్నారు. పరిస్థితిని చక్కదిద్దటానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడంతో బాధిత కుటుంబాల్లో కొంత భరోసా నెలకొంది.ఇది గొల్లగుప్ప ఘటనపై తాజా పరిస్థితి.







**KAKINADA MUNICIPAL CORPORATION**
**'e' PROCUREMENT TENDER NOTIFICATION**

Roc No. 6278/2026/E2 Dated: 01.09.2026

Tenders invited through ap e procurement platform for 29 works with an estimated cost value of Rs.1,55,02,500/- from the eligible contractors.

Last date and time for downloading for 07 Works: Dt. 10-09-2026 upto 10-00 AM. Last date and time for downloading for 22 Works: Dt.24-09-2026 upto 10-00 AM. Tender Inviting Authority: Commissioner, Municipal Corporation, Kakinada

Mail: kkd_mplcorp@yahoo.com, Call Centre Phone: 0884 2357722

Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

Yours faithfully,
Sd/-N.V.V.Satyanarayana,
Commissioner (F.A.C),
Municipal Corporation, Kakinada.

**పురపాలక సంఘం - పిఠాపురం**

ఆర్.ఓ.సి.నెం.139/2026 -ఇ1/ తేది: 02-09-2026

**ఇ - ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు**

పిఠాపురం పురపాలక సంఘ BPS-LRS నిధుల నుండి 1 పని మరియు సాధారణ నిధుల నుండి -3 పని వెరసి మొత్తం పనులు నెం.4 రూ.49.63 లక్షలతో ఇ-ప్రొక్యూర్ మెంటు ద్వారా కోరబడుచున్నవి. ఈ క్రింది తెలిపిన సైట్‌లలో టెండర్లు కోరబడుచున్నవి.

మిగిలినవివరములు https://www.tender.apeprocurement.gov.in నందు మరియు ఇతర వివరములు కొరకు సెల్ నెం.9849906523 ద్వారా తెలుసుకొనవచ్చును. బిడ్డు డాక్యుమెంటు డౌన్ లోడ్ ప్రారంభ తేది. 05-09-2026 సమయం సాయంత్రం గం.5.00. బిడ్డు డాక్యుమెంటు డౌన్ లోడ్ ఆఖరి తేది. 15-09-2026 సమయం సాయంత్రం గం.4.30

కమీషనరు, పిఠాపురం పురపాలక సంఘము

# సహృదయంతో అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

**-ఇంటర్ విద్యార్థినులకు యూనిఫామ్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిడ్డి..**



**అంబాజీపేట,సెప్టెంబర్ 2.(ప్రభాతవార్త):** సహృదయంతో దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు.జనసేనాని,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా అంబాజీపేట కొర్లపాటివారి పాలెంకు చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కొర్లపాటి రాజగోపాల్ (గోపి) సమకూర్చిన యూనిఫామ్ లను ఏపీ ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో మహిళా జూనియర్ కళాశాలలో 38 మంది విద్యార్థినులకు ఎమ్మెల్యే బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, మరింత అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఏటా ఇంటర్మీడియట్ విద్యార్థినులకు యూనిఫామ్ లను అందిస్తున్న కొర్లపాటి గోపీని ఎమ్మెల్యే అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడలి సాయిరామ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, నగరం ఏఎంసి వైస్ చైర్మన్ పినిమాల లక్ష్మి, సొసైటీ చైర్మన్ అరిగెల సూరిబాబు, ఎంపీటీసీ వాకపల్లి దొరబాబు,ఎస్ఎంసి వైస్ చైర్మన్ బందారు అమ్మాజీ, మైపాల తాతాజీ, సుంకర వీరయ్యనాయుడు, అప్పన శ్యామ్, వలవల బాలి, వీరా సతీష్,సూరాబత్తుల రమేష్,రవణం విజయ్,పెద్ద శేషు, అంబటి మణికంఠ, మేడిద శ్రీను, ఉపాధ్యాయులు విహారా మూర్తి, పిడి కుంపట్ల ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**సీతానగరం, సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త):** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 10.30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎం.భారతి తెలిపారు. ఎంపీపీ గుబ్బల జ్యోత్స్న అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి హాజరయ్యే అధికారులు తప్పనిసరిగా తమ శాఖల పూర్తి నివేదికలతో రావాలని ఎంపీడీఓ సూచించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సొసైటీ చైర్మన్లు హాజరుకావాలని ఎంపీడీఓ కోరారు.

# ప్రజలగుండెల్లో చిరస్మరణీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి



**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 2, ప్రభాతవార్త** రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలగుండెల్లో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్మరణీయుడని, వైసిపి మండల కన్వీనర్ మడివి సత్తిబాబు అన్నారు. బుధవారం మండల కేంద్రం రేఖపల్లి లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. రేఖపల్లి లోని వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి నాయకులు పూల మాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చినమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చింతరేవుపల్లి, రామవరం గ్రామ పంచాయతీ పరిధిలోని సోముల గూడెం గ్రామల్లో కార్యకర్తలు ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సత్తిబాబు ప్రారంభించారు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలు, ఆ పార్టీ సీనియర్ నాయకులు పిట్టా రామారావు, ఆర్.టి.ఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ లు మాట్లాడారు. వైఎస్ఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 2004, 2009 సంవత్సరాల్లో రెండు సార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికై జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ప్రజల కోసం పనిచేసిన ఆదర్శవంతమైన ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ అని వారు కొనియాడారు. ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీ - ఇంబర్స్మెంట్ లాంటి పథకాల ప్రస్తావన రాగానే ఠక్కున గుర్తుకు వచ్చేది మహానేత వైఎస్ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రేఖపల్లి ఎంపిటిసి సభ్యులు బంధం విజయలక్ష్మి, బంధం రాజు, కోటం జయరాజు, గూటాల ముత్యాలు, రేవు బాలయ్య, చిడమ కాంతారావు, ముత్యాల మురళి, వల్లాల చిన్న రాజారావు, మోడెం నరేష్ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వైఎస్సార్ కి ఘన నివాళి:

**-అడ్డతీగల మండలంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో 17వ వర్ధంతి వేడుకలు**



**అడ్డతీగల, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త** మండల కేంద్రమైన అడ్డతీగలలో మహనేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారుబుధవారం మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహానికి పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పేద ప్రజల గుండెల్లో వైయస్సార్ అమరుడని, ఆయన హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ తెలుగు ప్రజల మనస్సుల్లో సజీవంగా ఉన్నాయని కొనియాడారు. రైతాంగానికి ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి విప్లవాత్మక పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల స్థాయి ముఖ్య నాయకులు,పెద్ద సంఖ్యలో వైయస్సార్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్యారావుపేట ఎంపీపీ పాఠశాలలో అక్షరాస్యతపై అవగాహన



**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త):** 60వ అంతర్జాతీయ అక్షరాస్యత పక్షోత్సవాల్లో భాగంగా కాకినాడ సూర్యారావుపేట పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో అవగాహన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య అవశ్యకతను వివరించారు. 'అక్షరాంధ్ర' కార్యక్రమం ద్వారా వయోజన నిరక్షరాస్యులు విద్యావంతులని అక్షరాస్యులుగా మారాలని అధికారులు సూచించారు.అనంతరం అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబేద్కర్, డిడి వెంకటరెడ్డి, విద్యాశాఖ అధికారులు, ఏపీఎం మానిటరీ విష్ణువర్ధన్ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# అధిక మొత్తంలో పండు చేపలు లభ్యం...



**సఖినేటిపల్లి సెప్టెంబర్ 2, ప్రభాత వార్త:** అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్ లో చేపల రాశిగా పండు చేపలు అధిక మొత్తంలో లభించాయి. సుమారు 10 రోజులు వేట కొనసాగించి సోలా బోట్లు మత్స్య సంపదతో హార్బర్ కు చేరాయి. ఒక చేప సుమారు 15 కేజీల నుండి 20 కేజీల చేపలు లభించాయి. ధర ఒక కేజీ 650 రూ.ల వరకు పలికింది. మత్స్యకారుల ఆనందంతో నిండిపోయారు.



# పవన్ జన్మదిన వేడుకల్లో జనసేన జోష్

**- రామచంద్రపురంలో ఘనంగా సంబరాలు- రక్తదాన శిబిరం,భారీ బైక్ ర్యాలీ**

**రామచంద్రపురం, సెప్టెంబర్ 02 (ప్రభాత వార్త):**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రామచంద్రపురం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు.పట్టణంతో పాటు పలు ప్రాంతాల్లో అభిమానులు,జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొంది.రామచంద్రపురం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పరస్పరం కేక్ తినిపించుకుని పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రక్తదాన శిబిరం ఏర్పాటు జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడంలో భాగంగా స్థానిక ఏరియా ఆసుపత్రి ఎదురుగా ఉన్న బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జనసేన నాయకులు,ఆర్ఆర్ గ్రాండ్ అధినేత కొండ్రెడ్డి శ్రీనివాసరావు సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని పోలిశెట్టి చంద్రశేఖర్ ప్రారంభించారు. పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు.అనంతరం జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో బైక్‌లపై భారీ ర్యాలీగా ద్రాక్షారామం తరలివెళ్లారు. ర్యాలీతో పట్టణంలో సందడి నెలకొంది. యువతకు పవన్ కళ్యాణ్ ఆదర్శంఈ సందర్భంగా పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ... సమాజం పట్ల బాధ్యత, నిజాయితీతో పనిచేసే నాయకత్వానికి పవన్ కళ్యాణ్ నిదర్శనంగా నిలుస్తున్నారని అన్నారు. తనకు అప్పగించిన శాఖల నిర్వహణలో అభివృద్ధి, మెరుగైన పరిపాలన, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ తనదైన ముద్ర వేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజా సేవలో పవన్ కళ్యాణ్ చూపుతున్న నిబద్ధత యువతకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. పార్టీలకతీతంగా అభిమానులు, జనసైనికులు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని చంద్రశేఖర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్యం ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం,జనసేన నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాసరావు,గొల్లపల్లి కృష్ణ,శ్రీహరి పంతులు,కొండమూరి సత్యనారాయణ,బొండా వెంకట నరసింహనాయుడు, సలాది శ్రీనివాసరావు,ముప్పనపల్లి గణేష్ జనసేన యువ నాయకుడు,ఎన్ఆర్ఐ దేగల నాగేంద్ర, బొండా వెంకన్న, జనసేన యువత అధ్యక్షుడు కూనపురెడ్డి శివకృష్ణ,తదితరులతో పాటు మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు,జనసేన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,వీర మహిళలు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన రెవెన్యూ సిబ్బంది



**మామిడికుదురు.సెప్టెంబర్ 02(ప్రభాతవార్త)** ఏపీ జేఏసీ అమరావతి ఉద్యమ కార్యాచరణలో భాగంగా మామిడికుదురు మండలంలో రెవెన్యూ సిబ్బంది వినూత్న నిరసన చేపట్టారు. మండల తహాసీల్దార్ సి.ఎస్.రాజు ఆధ్వర్యంలో బుధవారం మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది అందరూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తమ విధులను యథావిధిగా నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దార్ కె. శరణ్య, రీసర్వే డిప్యూటీ తహాశీల్దార్,జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి. ఇబ్రహీం, సీనియర్ సహాయకులు ఈ.వి.వి. సత్యనారాయణ, జూనియర్ సహాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.అలాగే వీఆర్వోల అసోసియేషన్ అధ్యక్షుడు వర్దినీడి శ్రీనివాస్,నారాయణ, శ్రీనివాసరావు, రాయుడు, త్రిమూర్తులు, సత్యనారాయణ, బాలాజీ, శ్రీరాములు, ఓంకార్, కమలాకర్, ఝాన్సీ,లక్ష్మి,విలేజ్ సర్వేయర్ల సంఘం ప్రతినిధులు చాందని, రాకేష్, మహేంద్ర, శ్రీనివాస్‌లతో పాటు పలువురు గ్రామ సర్వేయర్లు ఈ నిరసనలో పాల్గొని జేఏసీ పిలుపునకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

# క్యాన్సర్ పై ప్రజారోగ్య సమరం !

**-పిఠాపురంలో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్-ప్రజలు స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీ ఉదయ శ్రీనివాస్- ప్రజలు, పెద్ద సంఖ్యలో హాజరు కావాలి: మాజీ ఎమ్మెల్యే దొరబాబు**



**పిఠాపురం, సెప్టెంబర్ 2( ప్రభాతవార్త )** క్యాన్సర్‌ను భయంతో కాకుండా ముందస్తు గుర్తింపుతో ఎదుర్కోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. క్యాన్సర్ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు అందిస్తే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంతో పాటు ముందస్తు గుర్తింపునకు అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా చేపట్టిన ప్రజారోగ్య కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పిఠాపురం నియోజకవర్గం పిఠాపురంమండలం కుమారపురం గ్రామంలోని గోకుల్ గ్రాండ్‌లో బుధవారం క్యాన్సర్ అవగాహన, ముందస్తు గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పిఠాపురం ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ద్వారా ప్రజలకు పరీక్షలు నిర్వహించారు. అనుమానిత కేసులను గుర్తించి అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలు అందించేలా కార్యక్రమాన్ని చేపట్టారు.అవగాహనతోనే అడ్డుకట్ట : పెండెంపిఠాపురంమాజీ ఎమ్మెల్యే పెండం దొరబాబు మాట్లాడుతూ క్యాన్సర్‌పై అవగాహన పెంచడం, వ్యాధిని ముందుగానే గుర్తించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజలు, పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.షీ ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ బు రా దివ్యరాజ్ మాట్లాడుతూ క్యాన్సర్ నియంత్రణలో ముందస్తు పరీక్షలు కీలకమని పేర్కొన్నారు. లక్షణాలు కనిపించిన తర్వాత మాత్రమే కాకుండా అవసరమైన వారు వైద్యుల సూచన మేరకు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల సమిష్టి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ .వి. శివరామ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఎస్ టి వి రాజేశ్వరరావు, జీఎస్-ఎల్ మెడికల్ కాలేజీ చైర్మన్ గన్ని భాస్కరరావు, గన్ని సందీప్, జి తరుణ్ చౌదరి, డాక్టర్ గోవిందరాజులు పాల్గొన్నారు.పిక్ ఫోర్ క్రాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పాడా, సంబంధిత ప్రభుత్వ విభాగాలతో పాటు షీ ఫౌండేషన్, నియో, జీఎస్ఎల్,తదితర సంస్థలు సహకారం అందించాయి.


# ఏజెన్సీలో వైద్య సేవలను మరింత మెరుగుపరుస్తాం.

**-గొల్లగుప్ప బాధితులందరికీ అండగా ఉంటాం.- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్.**



**చింతూరు సెప్టెంబర్ 2 ప్రభాత వార్త.** ఏజెన్సీలో వైద్య సేవలను మరింత మెరుగుపరుస్తామని, గొల్లగుప్ప బాధితులందరికీ ప్రభుత్వం అండగా ఉంటుందని పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏజెన్సీలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గొల్లగుప్ప గ్రామాన్ని ప్రత్యేక వైద్య బృందాలు సందర్శించి అక్కడ పరిస్థితిని చక్కదిద్దడానికి కృషి చేస్తున్నాయని,ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో కూడా వైద్య సేవను మరింత మెరుగుపరుస్తున్నామని, చింతూరు ఏరియా ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయడంతో పాటు ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి సుమారు 21 కోట్ల రూపాయలతో టెండర్లను సైతం పిలవడం జరిగినట్టు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గొల్ల గొప్ప గ్రామానికి చెందిన 53 మంది ఆరోగ్యం నిలకడగా ఉందని గ్రామంలో కూడా మరో 17 మందిని వైద్యుల పర్యవేక్షణలో ఉంచినట్టు ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.గొల్లగుప్ప గ్రామంలో మలేరియా కేసులు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో ఫీవర్ సర్వేలెన్స్‌లో భాగంగా హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. మలేరియా నివారణకు వైద్య ఆరోగ్య శాఖ ప్రోటోకాల్ ప్రకారం వయస్సుకు అనుగుణమైన మోతాదులో క్లోరోక్విన్ మాత్రలను పంపిణీ చేసినట్లు చెప్పారు.మాత్ర వేసుకున్న అనంతరం జమున (7) అనే బాలిక అపస్మారక స్థితికి చేరుకుని, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గడంతో అస్వస్థతకు గురైందన్నారు. వెంటనే బాలికను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించినప్పటికీ దురదృష్టవశాత్తూ మృతి చెందినట్లు తెలిపారు.ముందస్తు జాగ్రత్తగా గొల్లగుప్ప గ్రామానికి చెందిన 54 మందినీ భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు, ప్రస్తుతం 53 మంది (చిన్నారులు 48, పెద్దలు 5) చికిత్స పొందుతున్నారని తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న మరో 17 మందికి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని, వారంతా కూడా సురక్షితంగా ఉన్నారని తెలిపారు.మృతి చెందిన బాలిక జమున (7 ఏళ్ళు) కు సంబంధించి వైద్య పరీక్షలు, పోస్టుమార్టం తదితర ప్రక్రియలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక వైద్య పరిశీలనల్లో బాలికకు కుటుంబపరంగా లేదా జన్యుపరంగా గుండెకు సంబంధించిన సమస్య ఉండి ఉండవచ్చని వైద్యులు అంచనా వేసినట్లు చెప్పారు. అటువంటి పరిస్థితిలో క్లోరోక్విన్ వినియోగం వల్ల కార్డియాక్ అరిథ్మియా ఏర్పడి ఉండే అవకాశం ఉందని వైద్యులు భావిస్తున్నప్పటికీ, దీనిపై పూర్తి స్థాయి క్లినికల్ నిర్ధారణ రావాల్సి ఉందని స్పష్టం చేశారు.క్లోరోక్విన్ మాత్రలను వయస్సుకు అనుగుణమైన డోసేజ్ ప్రకారమే పంపిణీ చేసినట్లు తెలిపారు. మందుల నాణ్యతకు సంబంధించి ఇప్పటికే నిర్వహించిన క్వాలిటీ కంట్రోల్ పరీక్షల నివేదికలు సంతృప్తికరంగా ఉన్నాయని అన్నారు. గ్రామంలో ఉపయోగించిన క్లోరోక్విన్ మాత్రల బ్యాచ్ ను విశాఖపట్నంలో ఉన్న ఫారెన్సిక్ ల్యాబ్ పంపించినట్లు తెలిపారు.

# సూర్యప్రకాశ్ పరామర్శ



**కె. గంగవరం, సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త):** గుండె శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న కె గంగవరం మండలం కోటిపల్లి గ్రామానికి చెందిన పిల్లి శ్రీనివాసరావును రామచంద్రపురం వైసీపీ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాశ్ బుధవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పిల్లి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి గ్రామ వైసిపి కార్యకర్తల తో పాటు పెట్టా శ్రీనివాస్, పండు గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వైఎస్సార్

**- జమ్మలమడక నాగమణి ఘన నివాళి**



**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):** పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధికి విశేష ప్రాధాన్యతనిచ్చి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం కమిటీ ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు.వైఎస్సార్ పాలనలో ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువచ్చాయని తెలిపారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టడం ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు.ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ఆయన చేపట్టిన పాదయాత్ర ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు అద్దం పట్టిందన్నారు. వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, పేదల అభ్యున్నతికి చేసిన కృషి ప్రజల జ్ఞాపకాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని నాగమణి పేర్కొన్నారు.వైఎస్సార్ ఆశయాలు, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గాన్ని కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

# వైఎస్ఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**-కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు**



**రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబర్ 2, ప్రభాత వార్త,** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఏపీ పేపర్ మిల్లు ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ జీవీవీఎస్ కమలాకరరావు, రాజమండ్రి పార్లమెంట్ కోఆర్డినేటర్ టీకే విశ్వేశ్వరరెడ్డి, అర్బన్ జిల్లా అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, పీసీసీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్ తదితరులు పాల్గొన్నారు.క్రీడాకారులకు కాంగ్రెస్ అండగా ఉంటుందిరాష్ట్రంలో క్రీడాకారులకు ప్రభుత్వం తగిన సదుపాయాలు కల్పించడం లేదని ఏపీసీసీ స్పోర్ట్స్ సెల్ చైర్మన్ జీవీవీఎస్ కమలాకరరావు ఆరోపించారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు జిల్లాల వారీగా క్రీడాకారుల సమస్యలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాజమండ్రి పార్లమెంట్ కోఆర్డినేటర్ టీకే విశ్వేశ్వరరెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని ప్రశంసించారు. అనంతరం రాజు అనే యువకుడు కాంగ్రెస్‌లో చేరారు. రాహుల్‌గాంధీపై ఉత్తరప్రదేశ్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ప్లకార్డులతో నిరసన తెలిపారు.

# ఘనంగా ప్రపంచ కొబ్బరి దినోత్సవం




**రావులపాలెం, సెప్టెంబరు 02 (ప్రభాతవార్త) :** రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ కొబ్బరి దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల బోటనీ అధ్యాపకుడు ఎన్. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శ్రీ వరం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే. సునీత ముఖ్యఅతిథిగా పాల్గొని కొబ్బరి మనిషి జీవన విధానంలో ఒక భాగమని, కొబ్బరి ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కొబ్బరి సాగు, పంటల పోషణ, క్రయవిక్రయాలు, ఎగుమతులు, మార్కెటింగ్ విధానాలపై విద్యార్థులకు వివరించారు. ప్రపంచ, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో కొబ్బరి మార్కెటింగ్ విధానాల గురించి అవగాహన కల్పించారు. కోనసీమ కొబ్బరి పంటకు దేశవ్యాప్తంగా మంచి పేరు ఉందన్నారు. సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఆనకట్టతో గోదావరి ప్రాంతంలో వ్యవసాయం అభివృద్ధి చెందడంతో పాటు కొబ్బరి సాగు, ఉత్పత్తులు, ఎగుమతులు కూడా గణనీయంగా పెరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి ఎస్. అరుణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ చిన్నబాబు, అధ్యాపకులు పవన్, సౌజన్య, వెంకటలక్ష్మి, యువరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ తో చెరగని ముద్ర వేసిన వైయస్సార్

**-ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు-మాజీ ఎంపీ భరత్ రామ్**



**రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో రాష్ట్రం స్వర్ణయంగా నడిచిందని సంక్షేమ పథకాలు ద్వారా అన్ని కుటుంబాలకు మేలు చేకూర్చిన ఘనత ఆయనకే దక్కుతుందని మాజీ ఎంపీ వైసీపీ జాతీయ అధికార ప్రతి నిధి సిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ మార్గాని భరత్ రామ్ కొనియాడారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయం వద్ద వైయస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి భరత్ రామ్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాష్ రావు, బీసీ జేఏసీ ఉభయ రాష్ట్రాల చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, ఏపీ గ్రీనింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వరరావు, వైసిపి కార్యకర్తలు నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భరత్ రామ్ మాట్లాడుతూ ఉచిత విద్యుత్తు ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ పథకాల ద్వారా వైయస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. తండ్రి ఆశయాల కోసం ఆయన పేరుతోనే పార్టీ పెట్టి తండ్రికి మించిన తనయుడుగా సువర్ణపాలన అందించిన జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు తోడుగా ఉండాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ తాను వైయస్సార్ ఆధ్వర్యంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం రావడం గర్వకారణం అన్నారు. పేదలకు ఎటువంటి సమస్య ఉన్న ఆయన దృష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే పని జరిగిపోయింది అన్నారు అటువంటి మహనీయుని మళ్ళీ మనం చూడలేమన్నారు. అనంతరం రాజమహేంద్రవరం నగరంలో పలు ప్రాంతాల్లో జరిగిన రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాల్లో భరత్ రామ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు వార్డు ఇన్చార్జిలు ముఖ్య నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయనిక ఎరువులు లేని కూరగాయలే శ్రేయస్కరం



**గోపాలపురం, సెప్టెంబరు 2 (ప్రభాతవార్త):** రసాయనిక ఎరువులు వినియోగించకుండా ఇంటి పెరట్లో పండించుకునే కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని మండల మానవతా సంస్థ కోశాధికారి, వాదాలకుంట గ్రామ పెద్ద గడ జోగేంద్ర ప్రసాద్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాదాలకుంట గ్రామంలో గ్రామ పెద్దలు గడ జోగేంద్ర ప్రసాద్, జొన్నలగడ్డ రాంబాబు, వడ్లమూడి రమేష్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వివిధ రకాల కూరగాయల విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి ఆవరణలో, పెరట్లో ఎలాంటి రసాయనిక ఎరువులు వినియోగించకుండా కూరగాయలు పండించుకోవడం ద్వారా కుటుంబ సభ్యులు, ముఖ్యంగా పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. మహిళలు ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని ఇంటి ఆవరణలోనే స్వయంగా కూరగాయలను పండించుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది ఎం.టి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాదాలకుంట యూనిట్ సభ్యులు గ్రామ పెద్దల చేతుల మీదుగా మహిళలకు విత్తనాల ప్యాకెట్లను అందజేశారు.

# మడివి జమున మృతికి వైద్య సిబ్బంది వైఫల్యమే కారణం..

**-ముంపు మండలాల్లో సూపర్ స్పెషాలిటీల ఆసుపత్రులు నిర్మించాలి.**

**ఎటపాక సెప్టెంబర్ 2 ( ప్రభాత వార్త):** మండల పరిధిలోని గొల్లగుప్ప గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంప్ నందు విద్యార్థులకు హెల్త్ రిపోర్ట్స్ చూడకుండా ఇచ్చినటువంటి క్లోరోక్విన్ టాబ్లెట్స్ వలన మడివి జమున మృతికి వైద్య సిబ్బంది ప్రధాన కారణమని ఆదివాసీ ఉద్యోగ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి నుప అనిల్ తీవ్రంగా ఆరోపించారు. మడివి జమున కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ.కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయాలు లేక ఆదివాసీలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ముంపు మండలాలైన చింతూరు, కూనవరం, వీఆర్‌పురం, ఎటపాక మండలాలకు అత్యవసరంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇటీవల కోతులగుట్ట పాఠశాలలో జాహ్నవి కి సరైన వైద్యం అందక మృతి చెందిన ఘటనను మరవకముందే, ఏజెన్సీ ప్రాంతంలో ఇటువంటి ఘటనలు తరచూ చోటుచేసుకోవడం ప్రభుత్వ వైద్య అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని నుప అనిల్ అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యవసర వైద్యం అందుబాటులో లేకపోవడం వల్ల చిన్నచిన్న అనారోగ్యాలు కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయని పేర్కొన్నారు.ఇకనైనా ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి, ప్రత్యేక ఆరోగ్య బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన వైద్యులు, నర్సింగ్ వై సిబ్బంది, ఇతర వైద్య సిబ్బందిని నియమించడంతో పాటు, అత్యవసర మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరారు.అలాగే మారుమూల గ్రామాల నుంచి ఆసుపత్రులకు అత్యవసరంగా చేరుకునేందుకు 108 అంబులెన్స్ సేవలను బలోపేతం చేయాలని, ప్రతి ఆసుపత్రిలో 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో పూసం శ్రీను ,సోడి శ్రీను , కురసం వీరయ్య, మడకం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఈజీఎస్ పనుల్లో పురోగతి సాధించాలి: డ్వామా పీడీ బి.రాంప్రసాద్



**అడ్డతీగల, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడుతున్న ప్రాధాన్యతా పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.రాంప్రసాద్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం అడ్డతీగల మండలంలో ఉపాధి హామీ సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పీడీ రాంప్రసాద్ మాట్లాడుతూ.. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా కూలీల హాజరు శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రాధాన్యతా అంశాలైన భువన జలధార పథకాల కింద చేపడుతున్న పనుల పురోగతిపై శాఖాపరమైన సమీక్ష జరిపారు. జలధార కింద చేపడుతున్న నీటి సంరక్షణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేసి రైతులకు, ప్రజలకు ఉపయోగకరంగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పీడీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల సహాయ ప్రాజెక్టు అధికారి (ఏపీవో) చిరంజీవి, ఈసీలు, సాంకేతిక సహాయకులు (టీఏలు), క్షేత్ర సహాయకులు (ఎఫ్ఏలు) మరియు ఇతర శాఖాపరమైన సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపల్లి లో పునరావాసం మాకొద్దు.

**- చింతూరు ఐ. టీ. డి. ఏ ముందు వడ్డుగూడెం గ్రామస్తుల ఆందోళన.**



**చింతూరు సెప్టెంబర్ 2 ప్రభాత వార్త.** కొత్తపల్లి గ్రామంలో తమకు కేటాయించిన పునరావాస కాలనీ తమకు వద్దంటూ విఆర్ పురం మండలం ఓడ్డుగూడెం గ్రామానికి చెందిన పోలవరం బాధితులు బుధవారం చింతూరు ఐటీడీఏ ముందు ఆందోళన నిర్వహించారు. గోకవరం సమీపంలోని కొత్తపల్లి వద్ద తమకు పునరావాస కాలనీ ఏర్పాటు చేస్తే తమకు బతుకుదెరువు లేకుండా పోతుందని, అక్కడ భూములు వ్యవసాయ యోగ్యంగా లేవని, తాగునీరు కూడా ఉప్పునీరుగా ఉందని, తమకు తాడ్వాయి ప్రాంతంలో పునరావాసము ఏర్పాటు చేయాలని బాధితులు ఆందోళన నిర్వహించారు. ఆందోళనకారులతో మాట్లాడిన చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నొక్వాల్ గత ఎనిమిది నెలల క్రితం కొత్తపల్లి గ్రామంలో తమకు పునరావాస కాలనీ కావాలని అక్కడికి వెళ్లి చూసి వచ్చిన తర్వాతే ఒడ్డుగూడెం గ్రామస్తులు సంతకాలు పెట్టారని ఎనిమిది నెలల తర్వాత కొత్తపల్లిలో తమకు పునరావాసం వద్దు అని ఆందోళన చేయడం మంచి పద్ధతి కాదని ఇప్పటికే పునరావాస కాలనీ కోసం సుమారు 30 కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసింది అని, జరిగిన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లిసమస్య పరిష్కరించటానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి ఆందోళనకారులకు హామీ ఇచ్చారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి అర్ అండ్ అర్ ఇవ్వాలని ఆందోళన కారులు నినాదలు చేశారు. పోలవరం కోసం తమ జీవితాలను త్యాగం చేస్తున్నామని తమకు న్యాయం చేయాలనీ గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు... ఎమ్మెల్యే దేవ..



**సఖినేటిపల్లి/ మలికిపురం ఆగస్టు 2, ప్రభాత వార్త:** జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినంను నియోజకవర్గంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పాలుపంచుకొన్నారు. విశ్వేశ్వరాయపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే దేవ పాల్గొన్నారు. ఎల్ ఎస్ ల్యాండ్‌మార్క్ వద్ద నిర్వహించిన సమావేశంలో పాల్గొని జనసేన యువజన విభాగం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. మలికిపురం పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కేక్ కటింగ్ లో పాల్గొని, సెంటర్‌లో ఏర్పాటు చేసిన భోజనంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో జనసైనికులు, వీర మహిళలు, యువత, నాయకులు, ఘనంగా నిర్వహించారు.

# ఎంపీపీ రాయుడు సునీత కుటుంబానికి ఎంపీ హరీష్ పరామర్శ.



**తాళ్లరేవు సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):** పతీ వినియోగంతో బాధపడుతున్న తాళ్ళరేవు ఎంపీపీ రాయుడు సునీత కుటుంబాన్ని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ పరామర్శించారు. ఎంపీపీ కుమారుడు, కుమార్తె విద్యాభ్యాసానికి సహకరిస్తానని భరోసా ఇచ్చారు. మంచి పరిపాలనా దక్షుడిగా ఎంపీపీ సునీత భర్త రాయుడు గంగాధర్ చేసిన సేవలు కొనియాడదగినవని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జక్కల ప్రసాద్ బాబు, దంగేటి అన్వేష్, భజన సత్తిబాబు, అత్తిలి బాబురావు, చెల్లి అశోక్, టేకుమూడి లక్ష్మణరావు, విళ్లవీర, మేకల గోపాలకృష్ణ, బోనం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య విశ్వ విద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ లో ముగిసిన ఆన్లైన్ సర్టిఫికేషన్ కోర్స్.




**గండేపల్లి. సెప్టెంబర్ 2. ప్రభాతవార్త** గండేపల్లి మండలం, సూరంపాలెం లోని స్థానిక ఆదిత్య విశ్వ విద్యాలయం, స్కూల్ ఆఫ్ బిజినెస్ నందు ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ ఽ ఎంప్లోయబిలిటీ స్కిల్స్" అనే అంశం పై 5 రోజుల పాటు ఆన్లైన్ శిక్షణ విజయ వంతంగా విజ్ఞానదాయకంగా ముగిసినట్లు విశ్వ విద్యాలయం ప్రో. వైస్ ఛాన్సలర్ (స్ట్రాటజీ ఽ పార్టనర్ షిప్) డా. రవి తంగజం తెలిపారు. ప్రొఫెషనల్ కమ్యూనికేషన్ ఽ ఎంప్లోయబిలిటీ స్కిల్స్" అనేవి కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాకుండా విద్య, పరిశోధన, బోధనా, మరియు వ్యక్తిగత అభివృద్ధిలో కూడా చాలా ముఖ్యమైనవి అని రిసోర్స్ పర్సన్స్ డా. టి. నీలిమ, డా. మారియా అస్లాం, డా. ఫైజాన్ షబ్బీర్ , డా. ఫైజా అబ్బాసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ బిజినెస్ అసోసియేట్ డీన్ డా. బి. సౌజన్య, ఆదిత్య లెర్నింగ్ అకాడమీ కో-ఆర్డినేటర్ డా. ఐ. వీరాంజనేయులు, డా. ఫైజాన్ షబ్బీర్ (ఏరియా చైర్ - జనరల్ మానెజ్మెంట్, స్కూల్ అఫ్ బిజినెస్) డిపార్ట్మెంట్ కో-ఆర్డినేటర్ డా. వి. వెంకటేశ్వర రావు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

మరిన్ని వార్తలు 6లో

## పేదల గుండె చప్పుడు మహానేత వైఎస్సార్

**-ఎంపీపీ కేతా తులసి**



**పెదపూడి: సెప్టెంబర్ 2 ప్రభాతవార్త** పేదల గుండె చప్పుడు మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎంపీపీ కేతా తులసి కొనియాడారు. జి.మామిడాడ గ్రామంలో పార్టీ యువనేత దింతా దొరబాబు ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేత తులసి, పార్టీ శ్రేణులు వైఎస్సార్ కాంశ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమానికి వైఎస్సార్ అనేక పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ఆయన బాటలో తనయుడు వైఎస్సార్సీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దేశంలోనే చారిత్రాత్మకంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప వ్యక్తిగా నిలిచారన్నారు. ప్రతి ఏడాది నిర్వహించే విధంగా భారీ ఎత్తున ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని తులసి ప్రారంభించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లంక మున్ని, పార్టీ జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు నందికి ప్రమీల, రాష్ట్ర ప్రధానకార్యదర్శి మండ రాజారెడ్డి, మండల కన్వీనర్ గుత్తుల రమణ, పార్లమెంటు నియోజకవర్గం బీసీ సెల్ కన్వీనర్ బూరా శ్రీను, గ్రామ కన్వీనర్, కో కన్వీనర్ మేడపాటి తాతారెడ్డి, ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి, అనపర్తి నియోజకవర్గం గ్రామ పంచాయతీ విభాగం అధ్యక్షుడు సత్తి మోహన రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సత్తి అమ్మిరెడ్డి, కర్రి బుజ్జి, మాజీ ఎంపీపీ కర్రి శ్రీవెంకటరెడ్డి, తాడి కేదారీ (బ్రదర్), పలివెల నాగేశ్వరరావు, ముదునూరి గోవిందు. సత్తిరాజు సంజీవరెడ్డి, సత్తి సుధాకర్‌రెడ్డి, అనపూరి సుబ్రహ్మణ్యం, నందిక అబ్బులు, పలివె శ్రీను, కొట్టు శ్రీను, మేడపాటి శ్రీను, మేడపాటి రామారెడ్డి, మేడపాటి సుధాకర్ రెడ్డి, బాబీ గారి వెంకటరెడ్డి, మేడపాటి పెద్దిరెడ్డి, మేడపాటి బుల్లి సుబ్బయ్య, రామయ్య తండ్రి రమేష్, కర్రి విజయ్ రెడ్డి, సత్తిరాజు భీమేశ్వర్ రెడ్డి (భీమ), దింతా దొరబాబు యూత్, నాయకులు, పార్టీకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొని డ్రైవర్లకు గాయాలు.





**తాళ్లరేవు సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం చొల్లంగి ఎన్ ఎస్ ఎన్ రెడ్డి గోడౌన్ సమీపంలో జాతీయ రహదారి 216 పై బుధ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొని ఆయా బస్సు డ్రైవర్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. కోరంగి పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాకినాడ నుంచి అమలాపురం వైపు వెళ్తున్న నాన్ స్టాప్ బస్సు, అమలాపురం నుంచి కాకినాడ వైపు వెళ్తున్న సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో డ్రైవర్లు ఎండి ప్రసాద్, నాగేంద్ర లకు కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో కాకినాడ జీజీహెచ్ కు తరలించారు. అయితే ఈ ప్రమాదంలో రెండు బస్సుల్లోని ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదని కోరంగి ఎసిఐ సత్యనారాయణ తెలిపారు. హైవే పోలీసులు లోవ ప్రసాద్, కోరంగి పోలీసులు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా హుటాహుటిన బస్సులను రోడ్డు పక్కకు చేర్చారు.

## ప్రజా సంక్షేమం కోరే డా. రాజశేఖరరెడ్డి చిరస్మరణీయులు.

**-మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి**



**రాజవొమ్మంగి, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త** ప్రజలకు సంక్షేమ పాలన అందించి ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నతులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా వాతంగి గ్రామంలో మండల వైస్సార్సీపీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. వాతంగి ప్రజలు సహకారంతో నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఆద్య రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డా. వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆవిష్కరణ చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ జల్లా రాజేశ్వరి, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా పనిచేసిన సమయంలో రెండేళ్ళ కరోనా ఉన్నా ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా జగన్మోహన్ రెడ్డి పై బురదజల్లుతూ కూటమి నింద మోపడం సరికాదన్నారు. స్థానిక ఎన్నికల్లో వైస్సార్సీపీ అభ్యర్థి గెలుపు పేదవాడి గెలుపు అని అన్నారు. ఈకార్యక్రమంలో సింగిరెడ్డి రామకృష్ణ, గోము వెంకటలక్ష్మి, జల్లా రాజేశ్వరి, దాట్ల వెంకటేష్ రాజు, కొంగర మురళీకృష్ణ, అడపా కామేశ్వరరావు, జల్లా జాన్ బాబు, రాఘవ్ ఆర్ఎన్, మఠం నాగభూషణం, పీఏసీఎస్ సుబ్బలక్ష్మి, కించు వెంకటలక్ష్మి, మిరియాల గడిలక్ష్మి, సవరాల చంద్రుడు, దాసరి నాగేశ్వరరావు, ఈశా లక్ష్మిపార్వతి, కనిగిరి దుర్గాప్రసాద్, కనిగిరి వీరబాబు, ఈకా శ్రీనుబాబు, జల్లా లక్ష్మయ్య, కొట్టిపల్లి హనుమంతరావు, సెట్టిపల్లి సత్యనారాయణ, మట్టేష్ మాకాడ లక్ష్మయ్య, కోపూరి ఈశ్వరరావు, ఎల్లం గోవింద్, వాతంగి యువత మహిళలు, సింగిరెడ్డి రవి, కొమ్మిరెడ్డి దుర్గబాబు, బాలేగా పార్టీ అభిమానులు పాల్గొన్నారు. జడ్డంగి ఎస్సీ కాలనీ వద్ద వైస్సార్ విగ్రహానికి ధనలక్ష్మి పూలమాలలు వేశారు. రాజవొమ్మంగి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, కనిగిరి దుర్గాప్రసాద్, నాగులపల్లి కుశరాజు పూలమాలలు వేశారు.

## మున్సిపల్ ఎన్నికల ముందస్తు కసరత్తు

**-పోలింగ్ కేంద్రాల పరిశీలించిన కమిషనర్ -మౌలిక వసతులు కల్పించాలని ఆదేశం**



**గొల్లప్రోలు, సెప్టెంబర్ 2,(ప్రభాతవార్త)**రాబోవు పురపాలక సంఘ ఎన్నికల నేపథ్యంలో గొల్లప్రోలు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందడి అప్పుడే మొదలైంది. ప్రస్తుతం 20 వార్డులుగా ఉన్న గొల్లప్రోలు పురపాలక సంఘాన్ని, ప్రస్తుతం 23 వార్డులుగా గుర్తిస్తూ ప్రభుత్వం గెజిట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో బుధవారం గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ దివిలి సంపత్ పట్టణంలోని అన్ని పోలింగ్ స్టేషన్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. వార్డుల సంఖ్య పెరిగినందున క్రొత్తగా ఏర్పాటు చేయనటువంటి పోలింగ్ స్టేషన్ల కోసం అనువైన స్థలాలను ఆమె పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్కడ ఉన్న సదుపాయాలను సమీక్షించారు. మౌలిక వసతులు సరిగా లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ వెంటనే అవసరమైన తాగునీరు, విద్యుత్, ర్యాంపులు వంటి అన్ని రకాల సదుపాయాలు కల్పించవలసినదిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ పర్యటన కార్యక్రమంలో గొల్లప్రోలు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) బి.వి శివప్రసాద్, మున్సిపల్ సచివాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నర్స్ శిరీష పై జరిగిన హత్యాచార ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం... ఆట.



**ఏటపాక : సెప్టెంబర్ 2 ( ప్రభాత వార్త):** మండల పరిధిలోని ఏటపాక గ్రామం లో బుధవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్(ఆటా-ఆవాగా) మరియు ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున పాల్గొని శిరీష ను హత్య చేసి అత్యాచారం చేసిన నిందితుడిని ఉరితీయాలని నినదించారు ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి అదే రకంగా కఠినమైన చట్టాలు రూపొందించి అమలు చేసే విధంగా ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## అసత్య ఆరోపణలు తగవు -పోరపేట గ్రామస్తులు



**కాట్రేనికోన సెప్టెంబర్ 02 (ప్రభాతవార్త)** కాట్రేనికోన మండలం గెద్దనపల్లి పంచాయతీ పరిధి పోరపేట రోడ్డుకు సంబంధించి కొంతమంది చేస్తున్న అసత్య ఆరోపణలు తగవని ఆ గ్రామస్తులు, స్థానిక తెదేపా నాయకులు పేర్కొన్నారు. ఇటీవల పోర పేట రోడ్డుకు సంబంధించి జరుగుతున్న పరిణామాలు , కొందరు చేస్తున్న ఆరోపణలపై స్థానికులు బుధవారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరపేట గ్రామానికి రెండు మార్గాల్లో రోడ్లు ఉన్నాయన్నారు. గెద్దనపల్లి పోర గురువు మీదుగా ఒక మార్గం ,కాట్రేనికోన నుంచి బక్కివారి పేట మీదుగా మరొక మార్గం ఉన్నాయన్నారు. ఎప్పుడో నిర్మించిన రోడ్లు కావడంతో ఐదేళ్ల క్రితమే ఈ రోడ్లు గుంతలు పడి పాడయ్యాయి అన్నారు. ఈ విషయాన్ని గత తెదేపా హయంలో అప్పటి ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి రూ 1.20 కోట్ల కోట్ల నిధులతో గెద్దనపల్లి నుంచి పోర పేటకు రోడ్డు వేసేందుకు 2018లో శంకుస్థాపన చేశారన్నారు. తర్వాత కాలంలో ఈ పనులు ప్రారంభించి దీని పరిధిలో ఉన్న ఆరు కల్వర్టను నిర్మించారన్నారు. సుమారు 40 శాతం మేర పనులు చేపట్టిన తర్వాత ప్రభుత్వం మారి వైకాపా అధికారంలోకి వచ్చిందన్నారు. రిటెండర్ పేరుతో ఈ పనులను నిలిపివేశారన్నారు. దీనిపై అప్పటి ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ దగ్గరకు తమ గ్రామస్తులంతా వెళ్లి కలిసి విన్నవించుకున్నాం అన్నారు. ఆయన హామీ ఇచ్చినా ఐదేళ్ల కాలంలో ఎటువంటి పనులు చేపట్టలేదన్నారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తామంతా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజును కలిసి తమ గ్రామానికి రోడ్డుమీద నిర్మించాలని ఎన్నోసార్లు కోరామన్నారు. ఆయన కూడా స్పందించి మీ గ్రామానికి తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా ఉండేలా రోడ్డును నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు. తొందరపడవద్దని కొంతకాలం వేచి ఉండాలని నిధులు మంజూరైన వెంటనే రోడ్డు పనులను చేపడతామని తెలిపారన్నారు. కానీ కొంతమంది వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేస్తూ కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదని మాట్లాడుతున్నారన్నారు. ఇది తగదన్నారు. గత ఐదేళ్లలో కనీసం రోడ్డు ఊసే ఎత్తని కొంతమంది ఇప్పుడు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. తమ మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గతంలో రోడ్డుపని చేసి ఉంటే తమ గ్రామం అభివృద్ధి చెందేదన్నారు. రోడ్డు సమస్య కారణంగా తమ గ్రామంలోవిద్యార్థులు సహా ప్రతి ఒక్కరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.ప్రజాప్రతినిధులు స్పందించి తమ గ్రామానికి రోడ్డు వెయ్యాలని వేడుకుంటున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు చెల్లి సురేష్, గెద్దనపల్లి మాజీ సర్పంచ్ దంతులూరి సీతారామకృష్ణరాజు, గిడ్డి నాగరాజు, గోడి వెంకటరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి



**గండేపల్లి. సెప్టెంబర్ 2. ప్రభాతవార్త** పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసి తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన మహానేతగా మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిలిచిపోయారని వైసిపి నాయకులు ఎంపీపీ చలగళ్ల దొరబాబు,వైసిపి మండల పార్టీ అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు రామకుర్తి శ్రీరామచంద్ర మూర్తి అన్నారు. గండేపల్లి లో మండల పార్టీ అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఆ పార్టీ నాయకులు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

## కూనవరం మండలంలో జాహ్నవి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి

**- ఏపీ ఆర్ పాఠశాలలో ఆకస్మిక సందర్శన**



**కూనవరం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** కూనవరం మండలం కోతులగుట్ట గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతూ ఇటీవల మృతి చెందిన జాహ్నవి కుటుంబాన్ని రంపచోడవరం శాసన సభ్యురాలు, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, మిరియాల శిరీషా దేవి బుధవారం రోజున పరామర్శించారు. పల్లూరు గ్రామంలో జాహ్నవి తల్లిదండ్రులను పరామర్శించిన అనంతరం రూ. 10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎవరు అదే అధైర్య పడవద్దని ఓదార్చారు. ప్రభుత్వం ప్రకటించిన 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు ఒక రికార్డు సోషల్ ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు. ఏ పి ఆర్ పాఠశాలలో ఆకస్మిక సందర్శన..అనంతరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి కోతులగుట్ట వద్ద నున్న ఏపీ ఆర్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులతో కొంతసేపు ముచ్చటించారు.విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సిబ్బంది అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని, తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిబ్బందిని హెచ్చరించారు. జాహ్నవి మృతి పై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని కూడా అన్నారు. ఈ పర్యటనలో ఆమె వెంట తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యడవల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు, కో క్లస్టర్ షేక్ రసూల్, తెలుగుదేశం నాయకులు దాసరి నాగేశ్వరరావు, ముప్పన బోయిన నాగరాజు, శ్రీమంతుల సతీష్, గడ్డిపాటి ప్రసాద్, కొక్కిరేణి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**-గోకవరంలో ఘనంగా వైఎస్సార్ 17వ వర్ధంతి వేడుకలు**



**గోకవరం: ఆగష్టు 02 ప్రభాత వార్త** మండల కేంద్రమైన గోకవరం పాత బస్టాండ్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి ముసురిమిల్లి కాలువ నీటితో జలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, వైసీపీ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతోమంది పేదలకు ఉచితంగా వైద్య చికిత్సలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత విద్యకు అవకాశం కల్పించారని తెలిపారు. జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి రైతులకు మేలు చేసిన రైతు బాంధవుడిగా వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ముసురిమిల్లి, సూరంపాలెం, పోలవరం కాలువలకు పునాది వేసిన మహానేతగా ఆయన సేవలను గుర్తుచేశారు. అనంతరం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దాసరి చినబాబు, సుంకర వెంకటేశ్వరరావు, పాటి రాంబాబు, కర్రి సూరారెడ్డి, నారాలశెట్టి నరసయ్య, తోలేటి రాంప్రసాద్, మడికి మైనరబాబు, కొల్లపు అర్జున్‌రావు, షేక్ నాగర్‌వల్లీ బాబా, బాడితబోయిన చిన్న, నందూరి బుజ్జి, దివానం, బొర్రా శేఖర్, అరుణ్, దొరబాబు, నాని, ఆనంద్, శివాజీ, రాంబాబు, హనుమంత్‌రెడ్డి, అప్పలరాజు, కుమార్, రాజీవ్, జగన్నాధం, దానయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మహానేత వైఎస్సార్ 17వ వర్ధంతి...



**సఖినేటిపల్లి సెప్టెంబర్ 2, ప్రభాత వార్త:** దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. సఖినేటిపల్లి మార్కెట్ యార్డ్ నందు వైఎస్ఆర్ విగ్రహం వద్ద ముఖ్య నాయకులు నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుసుమ చంద్రశేఖర్, గ్రామ శాఖ రావి అజయ్ బాబు, మాజీ సర్పంచ్ గొల్లమందుల చిట్టిబాబు, ఎంపీటీసీ నల్లి రత్నకుమార్, రుద్రరాజు రంగరాజు, రామరాజు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## చింతూరులో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి.

**-వైసీపీ ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ.**



**చింతూరు సెప్టెంబర్ 2 ప్రభాతవార్త.** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని బుధవారం చింతూరు లో ఘనంగా నిర్వహించారు. చింతూరు ప్రధాన కూడలిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు,ప్రజలు ఘన నివాళి అర్పించారు. చింతూరు లో వైసీపీ పి ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిచ్చడి మురళి, ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, యడమ అర్జున్, కో ఆప్షన్ మెంబర్ ఎండీ జక్రియా, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఎగుమంటి రామలింగారెడ్డి, మాజీ సర్పంచ్లు ఆకేటి సీత, పాయం చంద్రయ్య, సవలం సత్తిబాబు, ముచ్చిక నాగార్జున, కారం కన్నారావు. ఖాదల్షరీఫ్, అమీర్ షహిన్షా, శ్యామల విజయెడ్డి, కాక సీతారామయ్య, భూక్యా బాబూరావు, కోటం జయరాజు, సవలం దారయ్య, మడకం లక్ష్మయ్య. పండా నాగరాజు, రవ్వా రాజయ్య. బొక్కిలి రామారావు, సవలం ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమలలో భక్తులు సందడి..

**-స్వామివారికి అష్టోత్తర పూజ, నిత్యకళ్యాణం..**



**ఆత్రేయపురం, సెప్టెంబర్ 02,(ప్రభాత వార్త)**ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన కోనసీమ వాడపల్లి తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం బుధవారం భక్తులతో సందడి నెలకొంది.భారీ వర్షాన్నిసైతం లెక్కచేయకుండా భక్తులు స్వామివారికి అష్టోత్తర పూజ నిత్యకళ్యాణం లలో పాల్గొన్నారు.వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా డిప్యూటీ కమిషనర్ ఈఓ, నల్లం సూర్య చక్రధర్రావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.స్వామివారి నిత్యకళ్యాణం అర్చకులు కంకణధారణ, పాదోప్రక్షాళన, కన్యాదానం, మధుపర్కప్రాశన, సూత్రధారణ, యజ్ఞోపవేతధారణ, తలంబ్రాలు క్రతువును ఘనంగా నిర్వ హించారు. స్వామివారికి వేకువజామున మేలుకొలుపు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఐశ్వర్య హోమం, గోపూజ, అష్టోత్తర శతనామావళి, కల్యాణం, బాలభోగం, నివేదన తదితర కార్యక్రమాలు కనుల పండువగా జరిగాయి. వేలాది మంది స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు శ్రీ స్వామివారి నిత్యాన్నదానం లో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన తోట నరసింహం :


**-తోట శ్రీ రాంజీ చేతుల మీదుగా జలాభి షేకం:**



**జగ్గంపేట సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త)** మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మాజీమంత్రివర్యులు పార్లమెంట్ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం ఘనంగా నివాళులర్పించారు అనంతరం రాష్ట్ర విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ పోలవరం, పుష్కర జలాలతో నిలువెత్తు విగ్రహానికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ వైఎస్సార్ పాదయాత్ర చేసి పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసుకొని వారి కోసం పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు,2 రూపాయలకే లకే కిలో బియ్యం ప్రజలకు అందించారని కొనియాడారు. ఎవరూ కూడా అనారోగ్యంతో బాధపడకూడదని ఆరోగ్యశ్రీ, 108, 104 సేవలని తెచ్చారని; రైతుల సంక్షేమం కోసం జలయజ్ఞం కార్యక్రమం ప్రారంభించి అనేక ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు, త్రాగునీరు అందించిన ఘనత ఆయనదేనన్నారు.ఫీజు రీఎంబర్స్మెంట్ ప్రవేశపెట్టి కొన్ని లక్షల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేసారన్నారు. అలాంటి మహనీయుడు మన మధ్య నుంచి భౌతికంగా దూరమై 17 సంవత్సరాలు అయినప్పటికీ మన అందరి మనసులలో ఎప్పటికి మరపురాని మహానేతగా, చెరగని ముద్రగా మిగిలిపోయారని తెలిపారు. దివంగత రాజశేఖర్ రెడ్డి ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సుమారుగా 84 సాగునీటి ప్రాజెక్టులను తీసుకొచ్చినటువంటి ఏకైక నాయకుడిగా పేరు తెచ్చుకోవడం రైతుల పాలిట భగీరథుడుగా, ఆపద్బాంధవుడిగా అనేక సంస్కరణలు చేసినటువంటి వ్యక్తిగ ఎప్పటికీ ప్రజల మనసులలో స్థిరస్థాయిగా ఉండే ఏకైక నాయకుడిగా గుర్తింపు పొందినటువంటి రాజశేఖర్ రెడ్డి కి ఈ రోజున ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, వివిధ అనుబంధ కమిటీల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే బండారు చే శంకుస్థాపనలు పట్టాల పంపిణీ

**-ఎ ఎం సి ఉపాధ్యక్షుడు కంఠం శెట్టి**




**కొత్తపేట, సెప్టెంబర్ 02, (ప్రభాతవార్త)** నేడు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పలు శంకుస్థాపనలు పట్టాల పంపిణీ నిర్వహిస్తారని ఎ ఎంసి ఉపాధ్యక్షుడు కంఠం శెట్టి శ్రీనివాసరావు తెలిపారు తాళ్లమ్మరావి నుంచి కొత్తపేట పనసల దొడ్డి రోడ్డు ఉదయం 9 గంటలకు గ్రా రోడ్డు నుంచి పెద్దపేట పలివెల రోడ్డు శంకుస్థాపన పలివెల ఆర్ అండ్ బి రోడ్డు నుంచి మార్కెట్ మీదుగా పంచాయతీ ఆఫీస్ వరకు పలివెల దీ రోడ్డు శంకుస్థాపన దేగలవారిపాలెంలో శ్రీరామ్ నగర్ వద్ద రోడ్డు శంకుస్థాపన నక్కవారిపేట నుంచి మసలపేట డ్యామ్ బిల్లకుర్రు బి టి రోడ్డు శంకుస్థాపన నిర్వహిస్తారని తెలిపారు అలాగే పలివెలలో ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేస్తారని తెలిపారు కార్యక్రమాలకు టిడిపి శ్రేణులు నాయకులు వచ్చి కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరారు

## ఇర్రిపాక శివకేశవుల క్షేత్ర అభివృద్ధికి మహా ప్రణాళిక

**- సంచలన నిర్ణయాలు ప్రకటించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ:**



**జగ్గంపేట, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త )**జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన కొలువుదీరిన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్ల శివకేశవుల క్షేత్ర అభివృద్ధి కమిటీ తొలి సమావేశం ఘనంగా జరిగింది.అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల మణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా నూతన కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమం నిర్వహించి, అనంతరం స్వామివార్ల దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా చైర్మన్ జ్యోతుల మణమ్మ మాట్లాడుతూ శివకేశవుల క్షేత్రానికి చైర్మన్ గా నియమించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, కమిటీ సభ్యులందరి సహకారంతో ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.అనంతరం జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇర్రిపాక శివకేశవుల క్షేత్రాన్ని దక్షిణ భారతదేశంలోనే ప్రధాన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో 45 మంది సభ్యులతో అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కమిటీ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.అందులో భాగంగా ఈ నెల 4వ తేదీన ఎమ్మెల్యే నెహ్రూ , చైర్మన్ జ్యోతుల మణమ్మ ఆధ్వర్యంలో అష్టలక్ష్మీ సమేత లక్ష్మీ నారాయణుడు ఆలయ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని, 5వ తేదీన విశ్వహిందూ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా అయోధ్య రామమందిరాన్ని పోలిన నూతన రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని ప్రకటించారు. అదేవిధంగా కోటి రాతి శివలింగాలతో కోటిలింగేశ్వర క్షేత్రాన్ని ఇక్కడే ప్రతిష్ఠించేందుకు మహత్తర ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ఇది కార్యరూపం దాల్చితే ఈ కమిటీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ సమగ్ర అభివృద్ధి, ఏలేరు నది తీర సుందరీకరణ, ధూప దీప నైవేద్యాలకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ, పోలవరం. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో పేద మహిళలకు చీరలు అందజేసిన ఎమ్మెల్యే తనయుడు కరణ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు2, ప్రభాతవార్త.**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం పట్టణంలోని 28వ వార్డులో విశేష సేవా కార్యక్రమం నిర్వహించారు.దాసరి పవన్, దాసరి లక్ష్మీదేవి-రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తనయుడు,యువ నాయకులు అయితాబత్తుల కరణ్ ముఖ్య అతిథిగా హాజరై,పేద మహిళల కు స్వయంగా చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కరణ్ మాట్లాడుతూ ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజున ఇలాంటి పేదలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం నిర్వాహకులను, జనసేన నాయకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నెంబర్లు లేని వాహనాలు పట్టించుకోని అధికారులు



**యు.కొత్తపల్లి, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త) :** రోడ్డు రవాణా శాఖ నిభంధనలను కొందరు వాహనదారులు తుంగలో తొక్కుతున్నా అధికారులు పట్టుకోవడంలేదని ఇతర ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. మండలంలో నిబంధనలు పాటించని వాహనదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న ఎందుకు పట్టించుకోవడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కొందరు వాహనదారులు రవాణా శాఖ నిబంధనలు గాలికొదిలేసినా పట్టించుకునేవారే కరువయ్యారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వేగంగా నడిపే ఆటోలు, ద్విచక్ర వాహనాలు నడిపే ఆకతాయి యువకులు తమ వాహనాలకు నెంబర్లు లేకుండా నడుపుతున్నారు. ఆకతాయిలు ఎక్కువగా ఉన్నత పాఠశాలలు, కళాశాలలు విడిచిపెట్టే సమయంలో నంబర్లు లేని, పరిమితికి మించి వేగంగా నడుపుతున్న వారిపై సంబంధిత అధికారులు చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**యు.కొత్తపల్లి, సెప్టెంబర్ 2(ప్రభాతవార్త) :** గేదెలను చెరువులో నుండి పైకి తోలే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన ఘటన బుధవారం మండలంలోని వాకతిప్పలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వాసంశెట్టి వెంకటరమణ (55) విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఉన్న చెరువులో దిగిన గేదెలను బయటకు కొట్టేందుకు గట్టు వద్దకు వెళ్ళగా ప్రమాదవశాత్తు గట్టు జారిపోవడంతో చెరువులోకి పడిపోయాడు. స్థానికులు బయటకు తీసి ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం బంధువులు 108 వాహనంలో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, కుమార్తె కుమారుడు ఉన్నారు. దీనిపై ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు.



**మామిడికుదురు.⁷ సెప్టెంబర్02 (ప్రభాతవార్త)** మాజీ సీఎం, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ సారథి అని వైఎస్సార్ సీపీ రాజోలు నియోజకవర్గం కో-ఆర్డినేటర్ పాముల రాజేశ్వరిదేవి కొనియాడారు. రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం మామిడికుదురు బోయి భీమన్న మానవ వనరుల కేంద్రం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఆమె పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ఆదిత్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజేశ్వరిదేవి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం అంటే ఏంటో వైఎస్సార్ తన పాలనలో అమలు చేసి చూపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు పాముల దేవీప్రకాష్, కుసుమ వనజకుమారి, కంచి శ్రీరామ్, కొల్లాబత్తుల మున్నా, అల్లు బుజ్జి, ఎండీవై షరీఫ్,మజహర్ అలీ,మొహమ్మద్ రఫీ, ఉచ్చుల విష్ణు,కుసుమ పెరుమాళ్లకుమార్, ముసుడి స్వామి, యెరుబండి సత్యనారాయణ, కుసుమ శ్రీధర్,తోట త్రిమూర్తులు, యన్నాబత్తుల చిన్న, మద్దుల కాసుబాబు, గూటం వెంకటేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ రిషి



**కె గంగవరం, సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త):** గంగవరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పంప నాగమణి సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ (రిషి) పాల్గొన్నారు. జడ్పీటీసీ ఎంపీపీ ఎంపీటీసీల సర్వసభ్య సమావేశం వీడ్కోలు సమావేశం కావడంతో వీరికి మండల అధికారులు నాయకులు ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎమ్మార్వో జగదీష్, డిప్యూటీ ఎంపీడీవో భవాని శంకరుడు,ఎంఈఓ లు నాగరాజు, ఆంజనేయులు, గంగవరం పంచాయతీ ప్రత్యేక అధికారి సురేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి ఏ సద్గురు మూర్తి సూపర్వైజర్ మాణిక్యాంబ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పవన్ పుట్టినరోజు వేడుకల్లో జనసేన జోష్!

**-భో గాపురంలో మర్రిసెట్టు యూత్ ఆధ్వర్యంలో సంబరాలు**



**పిఠాపురం, సెప్టెంబర్ 2 ( ప్రభాతవార్త )**పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పిఠాపురం మండలం భో గాపురం గ్రామంలో బుధవారం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. మర్రిసెట్టు యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పిఠాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షుడు వెన్నా జగదీష్ ఆధ్వర్యంలోమొయిళ్ల విజయ్‌కుమార్, అడపా శివరామకృష్ణ, పోతుల నూకరాజు, అడపా సింహాద్రి నిర్వహణలో పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం గ్రామ ప్రజల సమక్షంలో పెద్దఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. యువత కేరింతలు, కార్యకర్తల నినాదాలతో వేడుకల ప్రాంగణం హోరెత్తింది.'జై జనసేన.. జైజై జనసేన.. జైకొట్టు' అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో భో గాపురం మార్మోగింది. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగాలని, ప్రజా సంక్షేమం మరింత ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షించారు.బాణాసంచా వెలుగులు, యువత సందడి, జనసేన జెండాల రెపరెపలతో భో గాపురం వీధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో జనసేన శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో అడపా సత్తిబాబు, పోతుల గణేష్, పోతుల చిన్న, పోతుల లో వ బాబు, పాలింకి గణేష్, కుర్రా శివ, పోతుల శివ,పాలింకి సురేష్ ,అల్లు స్వామి, అడపా శ్రీనివాసరావు, తోట అర్జున్, మానం నాగు,అడపా మణికంఠ,సాంబత్తుల క్రాంతి, చనుబోయిన నూకరాజు, నాగరాజు, గుర్రం దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps